# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక 12, | పేజీలు -12 | సోమవారం - 10 - నవంబర్ - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## ట్రంప్ వల్లే యుద్ధం ఆగింది..
## మరోసారి ప్రశంసించిన పాక్ ప్రధాని




ట్రంప్‌పై మరోసారి ప్రశంసలు కురిపించిన పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మే నెలలో భారత్-పాక్ యుద్ధాన్ని ఆపింది ట్రంపేనని వ్యాఖ్య




## కోటి దీపోత్సవానికి రాష్ట్ర పండుగ హోదా: రేవంత్‌రెడ్డి

- వచ్చే ఏడాది నుంచి అధికారికంగా ఉత్సవాల నిర్వహణ
- జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని వెల్లడి
- ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కార్యక్రమంలో సతీసమేతంగా పాల్గొన్న సీఎం
- పుట్టినరోజు వేడుకలను భక్తుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్న రేవంత్

# ఇచ్చిన మాట కోసం ఎన్నో త్యాగాలు చేశాం

### ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డిదే

### జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే..
### వృద్ధిరేటులో దేశంలోనే రంగారెడ్డి టాప్..
### తెలంగాణలో అభివృద్ధి జరగవద్దా?
### ప్రతీ పథకాన్ని పక్కాగా అమలు చేస్తున్నాం
### 'కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగింది



హైదరాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి కాంగ్రెస్ ఎన్నో త్యాగాలు చేసిందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రతీ పథకాన్ని పక్కాగా అమలు చేసినట్టు తెలిపారు. ఇదే సమయంలో రేండేళ్ల కాంగ్రెస్ పాలనను, పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చవద్దన్నారు. బీఆర్ఎస్ కారణంగా తెలంగాణ పూర్తిగా దివాలా తీసిందని ఘాటు విమర్శలు చేశారు. తాజాగా మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగింది. ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డిదే. రూ.1300 కోట్ల బకాయిలు రద్దు చేసిన ఘటన వైఎస్సార్‌దే. వ్యవసాయాన్ని పండుగ చేసిన గొప్ప నేత వైఎస్సార్. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రైతులకు అండగా నిలిచింది. రైతుల సంక్షేమం కోసం అనేక ప్రాజెక్టులు నిర్మించింది. కాంగ్రెస్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు ఇచ్చాం. ప్రతీ పథకాన్ని పక్కాగా అమలు చేశాం.

**వృద్ధిరేటులో దేశంలోనే రంగారెడ్డి టాప్..**

ప్రపంచాన్ని శాసించే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయి.

## బీజేపీ ప్రోద్బలంతో ఈసీ ఓట్ల దొంగతనానికి
# పాల్పడుతోంది
## మోదీ, అమిత్ షా, సీఈసీ కలిసి ప్రజాస్వామ్యంపై దాడి చేస్తున్నారు

- ➤జంగిల్ సఫారీలో రాహుల్.. 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అంటూ బీజేపీ ఫైర్
- ➤బీహార్ ఎన్నికల వేళ మధ్యప్రదేశ్‌లో రాహుల్ గాంధీ జంగిల్ సఫారీ
- ➤కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల శిక్షణా శిబిరానికి హాజరైన రాహుల్



ఢిల్లీ: బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లో జంగిల్ సఫారీకి వెళ్లడం రాజకీయంగా దుమారం రేపింది. ఈ పరిణామంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తీవ్రంగా విమర్శలు గుప్పించింది. రాహుల్ గాంధీకి 'ఎల్‌వోపీ' అంటే 'లీడర్ ఆఫ్ పార్టీయింగ్' అని ఎద్దేవా చేసింది. బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "రాహుల్ గాంధీకి ఎల్‌వోపీ అంటే పర్యటనలు, పార్టీల నాయకుడు. మిగతా.. 2లో




## జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ

### జపాన్ ఈశాన్య తీరంలో 6.7 తీవ్రతతో భారీ భూకంపం
### ఇవాతె రాష్ట్రానికి సునామీ హెచ్చరికలు జారీ
### కొన్ని ప్రాంతాల్లో ఎగిసిన సునామీ అలలు
### తాత్కాలికంగా నిలిచిపోయిన బుల్లెట్ రైలు సర్వీసులు

## ఒక్కఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది..
# బీహార్ లో అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దు

### ఎన్డీయే కూటమి తరపున బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఏపీ మంత్రి

- ఎన్డీయేను గెలిపిస్తే బీహార్ సర్వతోముఖాభివృద్ధి.. బీహార్ ఓటర్లకు నారా లోకేశ్ విజ్ఞప్తి
- నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చాకే బీహార్ లో పెద్దఎత్తున అభివృద్ధి
- వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర కీలకమైందని వ్యాఖ్య
- పాట్నాలో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి నారా లోకేశ్



అమరావతి/బీహార్ : ""ఒక్క ఛాన్స్" పేరుతో 2019లో ఆంధ్రప్రదేశ్ ఓటర్లు వైసీపీకి అవకాశం ఇచ్చి తీవ్రంగా నష్టపోయారు.. ఆ ఒక్క ఛాన్స్ వల్ల రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి. ఒక్క ఛాన్స్ వల్ల పరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. మొత్తంగా ఒక్క ఛాన్స్ ఇవ్వడం వల్ల ఆంధ్రప్రదేశ్ తీవ్రంగా నష్టపోయింది. ఇప్పుడు అదే పరిస్థితిని మీరు కొనితెచ్చుకోవద్దు. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో బీహార్ పాత్ర చాలా కీలకం. బీహార్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మరోమారు ఎన్డీయేను గెలిపించండి' అంటూ ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బీహార్ యువతకు విజ్ఞప్తి చేశారు. ఎన్డీయే కూటమి తరపున మంత్రి లోకేశ్ బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఆయన పాట్నాలో మీడియా సమావేశం నిర్వహించారు. "ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నేను ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుత మిగతా.. 2లో

## జూబ్లీహిల్స్‌లో ముగిసిన
# ఉప ఎన్నిక ప్రచారం

- మరో రెండు రోజుల్లో పోలింగ్
- నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 4,01,365 మంది ఓటర్లు
- 65 లొకేషన్స్ లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు




హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారం ఆదివారం సాయంత్రం ముగిసింది. మరో రెండు రోజుల్లో పోలింగ్ జరగనుంది. 6 గంటల తర్వాత స్థానికేతరులు నియోజకవర్గం వదిలి వెళ్లాలని ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. జూబ్లీహిల్స్ పరిధిలో వైన్స్, పబ్బులు మూసివేయాలని ఆదేశించింది. నవంబర్ 11న ఉదయం మిగతా.. 2లో




## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

- పాట్నాలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో లోకేశ్ భేటీ
- బీహార్ ఎన్నికల వ్యూహాలపై చర్చించిన నేతలు
- ఎన్డీఏ గెలుపునకు ప్రధాన్ కృషిని కొనియాడిన లోకేశ్
- ఒడిశా, హర్యానా ఎన్నికల్లో ఆయన పాత్ర అమోఘమన్న మంత్రి
- బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం ఖాయమని ధీమా

## పోలవరం లింక్ ప్రాజెక్ట్
# భారీ అవినీతికి స్కెచ్

### ప్రభుత్వంపై వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణలు

- ➤పోలవరం లింక్ ప్రాజెక్ట్ భారీ అవినీతికి వేసిన ఎత్తుగడ అన్న షర్మిల
- ➤పోలవరం పూర్తిపై కాకుండా అనుసంధానంపైనే ప్రభుత్వ శ్రద్ధ అని ఆరోపణ
- ➤పోలవరం ఎత్తు తగ్గించి రాష్ట్ర ప్రయోజనాలకు గండికొట్టారని వ్యాఖ్య



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు కేవలం భారీ అవినీతికి వేసిన పథకమని, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇదొక ఏటీఎంలా పనిచేస్తుందని ఆమె తీవ్రంగా విమర్శించారు. మిగతా.. 2లో

## మోదీ సామ్రాజ్యంపై
# మా పోరాటం...

### బ్రిటిషర్లపై గాంధీజీ చేసిన యుద్ధం లాంటిదే

- మోదీ సామ్రాజ్యంపై కాంగ్రెస్ పోరాటం
- బ్రిటిషర్లపై గాంధీజీ చేసిన యుద్ధం లాంటిదని వ్యాఖ్య
- ప్రధాని మోదీ భాషపై ప్రియాంక అభ్యంతరం
- బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారంటూ ఆరోపణ
- ఎన్నికల సంఘం అధికారులపైనా తీవ్ర విమర్శలు



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ సామ్రాజ్యంపై తమ పార్టీ చేస్తున్న పోరాటం ఒకప్పుడు మహాత్మా గాంధీ బ్రిటిషర్లపై చేసిన స్వాతంత్ర్య సంగ్రామం లాంటిదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మిగతా.. 2లో




## భారత వైద్య చరిత్రలో
# కొత్త అధ్యాయం..
## సహజ మరణం తర్వాత అవయవదానం!

- దేశంలోనే తొలిసారిగా సహజ మరణం పొందిన వ్యక్తి నుంచి అవయవాల సేకరణ
- ఢిల్లీ మణిపాల్ ఆసుపత్రి వైద్యులు సాధించిన ఘనత
- 'నార్మోథెర్మిక్ రీజనల్ పర్ఫ్యూజన్' అనే ప్రత్యేక ప్రక్రియ వినియోగం

# ఇచ్చిన మాట కోసం ఎన్నో త్యాగాలు చేశాం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లో ఉన్నాయి. ఇవన్నీ తెలంగాణ గ్రోత్ ఇంజిన్‌గా మారాయి. వృద్ధిరేటులో దేశంలోనే రంగారెడ్డి జిల్లాలో మొదటి స్థానంలో ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో అత్యధిక ఆదాయం హైదరాబాద్ నుంచే వచ్చింది. బీఆర్ఎస్ పాలనలో సచివాలయం, కమాండ్ కంట్రోల్, ప్రగతి భవన్‌తో ఒక్క ఉద్యోగమైనా వచ్చిందా?. కాళేశ్వరంలో ఒక్క ఎకరానికైనా నీరు ఇచ్చారా?. కాళేశ్వరం లేకున్నా దేశంలో అత్యధిక వరి దిగుబడి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో వరి ఉత్పత్తి లేదు. రూ.20లక్షల కోట్లతో నికరంగా ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ అయినా పూర్తి చేశారా?.

## సంక్షేమం ఇదే కదా..

రేండేళ్ల కాంగ్రెస్ పాలనను, పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చకండి. అన్ని రంగాల్లో బకాయిలు పెట్టి రూ.8 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని మాకు అప్పగించారు. వందేళ్లు పూర్తి అయిన ఉస్మానియా ఆసుపత్రిని కూడా కట్టలేదు. తెలంగాణను పూర్తిగా దివాలా తీశారు. తాడు తెగితే పాతాళంలో పడే పరిస్థితికి తెచ్చారు. వాళ్లు దొడ్డు బియ్యం ఇస్తే, మేము సన్న బియ్యం ఇస్తున్నాం. కొత్త రేషన్‌కార్డులు ఇచ్చాం. రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా పెంచాం. షాద్ ముబారక్ కొనసాగించాం. రూ.500లకే సిలిండర్ ఇచ్చాం. 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నాం. కేసీఆర్ ఇచ్చిన పథకాలు ఆపలేదు. వాటిని కొనసాగిస్తున్నాం. ఎర్రగడ్డ, అల్వాల్, ఎల్బీనగర్, వరంగల్ ఆసుపత్రులను ఏడాదిన్నరలోగా పూర్తి చేస్తాం.

## తెలంగాణలో అభివృద్ధి జరగవద్దా?

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మాత్రమే అభివృద్ధి జరగాలా?. తెలంగాణలో మాత్రం అభివృద్ధి జరగవద్దా?. ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చాం. మూసీ అభివృద్ధిని బీజేపీ అడ్డుకుంటోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పారదర్శకంగా జరుగుతోంది. ప్రతీ రూపాయిని పారదర్శకంగా ఖర్చు చేస్తున్నాం. తెలంగాణకు కేంద్రం తీరని అన్యాయం చేస్తోంది. ఐటీఐఆర్ కారిడార్ వస్తే హైదరాబాద్‌కు లక్షల ఉద్యోగాలు వచ్చేవి. ఐటీఐఆర్ కారిడార్‌ను కేసీఆర్, మోదీ కలిసి రద్దు చేశారు. కిషన్‌రెడ్డి.. గుజరాత్‌కు ఎన్నాళ్లు గులాంగా ఉంటావు. తెలంగాణ అభివృద్ధి నీకు అవసరం లేదా?. తెలంగాణ అభివృద్ధికి ఎందుకు సహకరించడం లేదు అని ప్రశ్నించారు. కేటీఆర్, కిషన్ రెడ్డి తోడు దొంగలు. మూసీ వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేపీ నేతలు ఎందుకు పర్యటించలేదు?. మూసీ ప్రక్షాళన చేస్తానంటే అడ్డుకున్న వారు, వరదలు వచ్చినప్పుడు ఎందుకు అడ్డుగా పడుకోలేదు? అని ప్రశ్నించారు.

## చరిత్ర ఇదే..

జైపాల్ రెడ్డి కృషి వల్లే హైదరాబాద్‌కు మెట్రో వచ్చింది. ఇది చరిత్ర.. ఇది కేసీఆర్ చెరిపేస్తే చెరిగేది కాదు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క కొత్త యూనివర్సిటీనైనా తీసుకొచ్చారా.. కనీసం వీసీలను నియమించలేదు. ఐదువేల పాఠశాలలు మూసేశారు. పేదలకు విద్య, రైతులకు వ్యవసాయాన్ని, మహిళలకు రాజ్యాధికారాన్ని దూరం చేశారు. దశ సరిగ్గా లేని వాడి కోసం వాస్తు పేరుతో దిశ మారిస్తే ప్రయోజనం ఉంటుందా?. మా ప్రభుత్వంలో 7100 కోట్లు ఉచిత బస్సు కోసం ఖర్చు చేశాం. ఆర్టీసీని నష్టాల నుంచి లాభాల వైపు నడిపించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంచాం. 3 వేల కోట్లతో ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తున్నాం. 100 ఎకరాల్లో హైకోర్టు నిర్మిస్తున్నాం. బీసీ కుల గణన చేసి కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేసేలా చేశాం. ఎస్సీ వర్గీకరణ చేసి చూపించాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, పోలీస్ స్కూల్ ఏర్పాటు చేశాం. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. హైదరాబాద్ నగరానికి పదేళ్లలో ఒక్క చుక్క అదనంగా తాగునీరు తీసుకొచ్చారా. మేం వచ్చాక 20 టీఎంసీల గోదావరి జలాలు తెచ్చేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చాక 20 వేలకు పైగా నోటిఫికేషన్లు వేశాం, 60 వేలకు పైగా ఉద్యోగాలకు భర్తీ చేశాం. ఎవరిది అగ్రికల్చర్.. ఎవరిది డ్రగ్స్ కల్చర్ మీరే ఆలోచించండి. ఎవరిది పబ్ కల్చర్.. ఎవరిది సామాన్యులతో కలిసే కల్చర్. ఎవరు సినీ తారలతో తిరిగే కల్చర్.. ఎవరిది సినీ కార్మికుల కోసం కృషి చేసే కల్చర్ మీరు ఆలోచించండి.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్‌దే..

పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది.. ప్రాధాన్యత వారీగా పరిష్కరిస్తాం. నగరాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉంది. జూబ్లీహిల్స్ గెలవాల్సిందే అభివృద్ధి జరగాల్సిందే. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుస్తోంది. బీఆర్ఎస్‌కు గతమే తప్ప.. భవిష్యత్ లేదు. పంతులు లేని బడిలాగా బీఆర్ఎస్ తయారైంది. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌కు బీజేపీ సాయం చేస్తోంది. నాది లీడర్ మైండ్ సెట్ కాదు. కేడర్ మైండ్ సెట్, అందుకే నేను ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నా. నేను గల్లీలోనే కాదు.. ఇంటింటికీ తిరుగుతాను. బీజేపీ డిపాజిట్ కూడా రాదు' అని జోస్యం చెప్పారు.

# జూబ్లీహిల్స్‌లో ముగిసిన ఉప ఎన్నిక ప్రచారం

మొదటి పేజి తరువాయి

నవంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

4,01,365 మంది ఓటర్లు...

జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్ మీడియా సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. నేడు రాత్రి ఈవీఎంలు కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ స్టేషన్లకు తరలిస్తామని ఆయన వెల్లడించారు. ఈసారి ఒక్కో పోలింగ్ స్టేషన్ లో 4 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయి. 139 పోలింగ్ లొకేషన్స్‌లో 407 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశాం. మూడంచెల భద్రత ఉంటుంది. 45 FST, 45 SST టీమ్స్ నియోజకవర్గం లో పని చేస్తున్నాయి. 2,060 మంది పోలింగ్ సిబ్బంది విధుల్లో ఉండనున్నారని ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు.

పారా మిలిటరీ బలగాలు..

"561 కంట్రోల్ యూనిట్లు, 595 వీవీ ప్యాట్స్, 2,394 బ్యాలెట్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. పోలింగ్ స్టేషన్ల నుంచి వెబ్ కాస్టింగ్ లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. అన్ని పోలింగ్ స్టేషన్స్ వద్ద హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఓటర్ల క్యూ మెయింటెన్ చేయడానికి %బీజ% వాలంటీర్లు పని చేయనున్నారు. పోలింగ్ స్టేషన్ల వద్ద మొబైల్ డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. అక్కడ పారామిలిటరీ బలగాలు బందోబస్తులో ఉంటాయి. డ్రోన్ల ద్వారా మానిటరింగ్ చేస్తాం. ఫోన్ పే, గూగుల్ పే ద్వారా ఓటర్లకు డబ్బులు పంపే అంశంపై ఆర్‌బీఐతో మీటింగ్ పెట్టాం. ఆర్‌బీఐ మానిటరింగ్ ఉంటుంది. ఇప్పటినుంచి 11 సాయంత్రం వరకు వైన్ షాప్‌లు క్లోజ్ ఉంటాయి. ఓటర్లందరూ ముందుకు వచ్చి ఓటు వినియోగించుకోవాలి" అని ఆర్వీ కర్ణన్ తెలిపారు.

226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు..

హైదరాబాద్ జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ మాట్లాడుతూ.. 65 లొకేషన్స్ లో 226 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద పారా మిలిటరీ బలగాలు ఉంటాయి. అన్ని పోలింగ్ స్టేషన్ల వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుంది. ఎన్నికల ఉల్లంఘన కేసులు 27 నమోదయ్యాయి. ఇప్పటివరకు 3 కోట్ల 60 లక్షల నగదు పట్టుకున్నాం. ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాం. ఇప్పటివరకు ఎలాంటి లా అండ్ ఆర్డర్ ఘటనలు జరగలేదు. 230 రౌడీ షీటర్లను బైండ్ ఓవర్ చేశాం. 1,761 లోకల్ పోలీసులు బందోబస్తులో ఉంటారు. 8 కంపెనీల సీఐఎస్ఎఫ్ బలగాలు బందోబస్తులో ఉంటాయి కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఈ ఉపఎన్నిక కోసం ప్రధాన పార్టీలు సర్వశక్తులూ ఒడ్డి ప్రచారం చేశాయి. ప్రత్యేకించి అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ ఉపఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారాన్ని హోరెత్తించాయి. మరోవైపు బీజేపీ సైతం గెలుపు కోసం తీవ్రంగా శ్రమించింది. అయితే విజయం ఎవరిని వరిస్తుందో, ప్రజానాడి ఏమిటో ఎవరికీ అంతుచిక్కడం లేదు. సుమారు 4 లక్షల ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో తమ మనోగతాన్ని వెల్లడించేందుకు ఓటర్లు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే ఆ పార్టీ ప్రజాపాలనకు లేదా బీఆర్ఎస్‌ను ప్రజలు మళ్లీ ఆదరిస్తే ఆ పార్టీ చెబుతున్న ప్రజావ్యతిరేకతకు ఈ ఉపఎన్నిక ఫలితం రెఫరెండం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా రంగంలోకి దిగి మూడు విడతల్లో ఏకంగా ఆరు రోజులపాటు నియోజకవర్గమంతా చుట్టేయడం ఈ ఉపఎన్నిక తీవ్రతకు అద్దంపడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మంత్రులకు సైతం డివిజన్లవారీగా ప్రచార బాధ్యతలు అప్పగించడం, ఎమ్మెల్యేలు, ఆ పార్టీ నేతలంతా ఇంటింటి ప్రచారంలో తలమునకలవడం చూస్తే ఈ గెలుపును కాంగ్రెస్ ఎంత ప్రతిష్టాత్మకంగా భావిస్తోందో తెలుస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు.

# బీహార్ లో ముగిసిన రెండో విడత ఎన్నికల ప్రచారం

బీహార్ : దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వానికి తెరపడింది. అధికార, విపక్షాల మధ్య మాటల తూటాలు పేలిన సుదీర్ఘ ప్రచారానికి శనివారంతో ముగింపు పలికారు. ఇప్పటికే నవంబర్ 6న జరిగిన తొలి దశ పోలింగ్‌లో రాష్ట్ర చరిత్రలోనే రికార్డు స్థాయిలో 65.08 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక నవంబర్ 11న 122 స్థానాలకు రెండో దశ పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నారు. బీహార్ అసెంబ్లీలో మొత్తం 243 స్థానాలు ఉన్నాయి. తొలి విడతలో 121 స్థానాలకు పోలింగ్ జరిగింది. రెండో విడత ప్రచారానికి చివరి రోజైన ఆదివారం రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్షాలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. విపక్షాల 'జంగిల్ రాజ్' పాలనను గుర్తుచేస్తూ, దేశంలోకి చొరబాటుదారులను ఏరివేస్తామని హామీ ఇచ్చారు. తొలి దశ పోలింగ్‌లోనే ప్రజలు విపక్ష 'ఇండియా' కూటమికి 65 వోల్టుల షాక్ ఇచ్చారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. బీహార్‌లో ఎన్డీఏ ప్రభుత్వ ప్రమాణ స్వీకారానికి తాను మళ్లీ వస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మరోవైపు, ఎన్డీఏ కూటమి విజయంపై చేస్తున్న ప్రచారాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొట్టిపారేశారు. వారి వాదనల్లో ఎలాంటి పస లేదని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ నేత పవన్ ఖేరా, ఓటర్ల జాబితాలో అవకతవకలకు ఎన్నికల కమిషన్ సహకరిస్తోందంటూ సంచలన ఆరోపణలు చేశారు. ఇది రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇక, బిహార్‌లో ప్రచారం ముగిసిన మరుసటి రోజే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బీజేపీ పాలిత రాష్ట్రమైన మధ్యప్రదేశ్‌లో పర్యటించడం విమర్శలకు దారితీసింది. బిహార్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈ విషయంపై స్పందిస్తూ, రాహుల్ గాంధీ 'పిక్నిక్'లో ఉన్నారంటూ ఎద్దేవా చేశారు. కీలకమైన సమయంలో బిహార్‌కు దూరంగా ఉండటమంటే విపక్షాలు ఓటమిని అంగీకరించినట్లేనని ఆయన విమర్శించారు.

# ఒక్కఛాన్స్ పేరుతో ఏపీ నష్టపోయింది.. బీహార్ లో అటువంటి పరిస్థితి తెచ్చుకోవద్దు

మొదటి పేజి తరువాయి

"ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నేను ఇక్కడకు రాలేదు. బాధ్యతాయుత భారతీయ పౌరుడిగా ఇక్కడకు వచ్చాను. బీహార్ లో జరగబోయే ఈ ఎన్నిక భారత రాజకీయాల్లో ఎంతో కీలకం. బీహార్ యువత మరోమారు ఎన్డీయేను ఎందుకు గెలిపించాలో చెప్పడానికే ఇక్కడకు వచ్చాను. మూడు కారణాలతో ఇక్కడి ప్రజలు ఎన్డీయేను గెలిపించాలి" అని మంత్రి పేర్కొన్నారు. ఆ మూడు కారణాలు ఇవే..

లీడర్ షిప్ ట్రాక్ రికార్డు

స్వచ్ఛమైన, అవినీతిరహిత పాలన కోసం ఎన్డీయేను గెలిపించాలి. ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ రూపురేఖలు మార్చేశారు. బీహార్ లో నాని (నరేంద్ర మోదీ, నితీశ్ కుమార్) నాయకత్వం ఉంది. ఏపీలో నరేంద్ర మోదీ, నాయుడు గారి నాయకత్వం ఉంది. విజన్, సమర్థతతో వారు పాలన చేస్తున్నారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో బీహార్ పాత్ర చాలా పెద్దది. బీహార్ ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే మోదీ లక్ష్యం.

డబుల్ ఇంజన్ సర్కారు

బీహార్, ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వాలు ఉండటం వల్ల కేంద్ర బడ్జెట్ లో భారీగా నిధులు లభిస్తున్నాయి. మౌలిక సదుపాయాలు, విద్యాసంస్థలకు కేంద్రం సహకరిస్తోంది. కేంద్రం తీసుకునే విధానపరమైన నిర్ణయాల్లో రాష్ట్రాల్లో ఎన్డీయే భాగస్వామ్య పక్షాల భాగస్వామ్యం ఉంటుంది. వివిధ పరిశ్రమలు రావడానికి కేంద్రం మద్దతు లభిస్తుంది. ఎన్డీయే ప్రభుత్వంలో శాంతిభద్రతలు ఉండటంతో పెద్దఎత్తున అభివృద్ధి సాధించడానికి ఆస్కారం కలుగుతుంది.

ప్రభుత్వాల కొనసాగింపు చాలా ముఖ్యం

గుజరాత్, ఒడిశా రాష్ట్రాలు ప్రభుత్వాల కొనసాగింపు వల్ల పెద్దఎత్తున అభివృద్ధి సాధించాయి. బీహార్ లో జంగిల్ రాజ్ పాలన పోయి నితీశ్ కుమార్ ప్రభుత్వం వచ్చాక శాంతిభద్రతలు బాగుండటంతో పాట్నా ఎంతో అభివృద్ధి సాధించిందని బీహార్ ఇండస్ట్రీ అసోసియేషన్ నాయకులు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ లో మా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త నినాదం ప్రకటించారు. అందుకు తగ్గట్టుగానే మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నారు.

ఆచరణ సాధ్యం కాని హామీలు నమ్మొద్దు

బీహార్ లో ఒక పార్టీ ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెబుతోందని, అలాంటి ఆచరణ సాధ్యంకాని హామీలను నమ్మొద్దంటూ బీహార్ యువతకు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాలు బలంగా ఉంటేనే భారత జాతి బలోపేతమవుతుందని అన్నారు. ఎన్డీయే భాగస్వామిగా డబుల్ ఇంజన్ సర్కారు వల్ల బీహార్, ఏపీలకు కేంద్రంనుంచి పెద్దఎత్తున నిధులు లభిస్తున్నాయని మంత్రి లోకేశ్ చెప్పారు. కాగా, ఈ సమావేశంలో బీహార్ స్టేట్ మీడియా విభాగం హెడ్, ఎమ్మెల్సీ సంజయ్ మయూక్, పార్లమెంటు సభ్యులు సానా సతీష్, గంటి హరీశ్, మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం లింక్ ప్రాజెక్ట్ భారీ అవినీతికి స్కెచ్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆదివారం ఆమె 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. "నిన్న బనకచర్ల, నేడు నల్లమల సాగర్.. పోలవరం లింక్ ప్రాజెక్టుకు అనుమతులు రాకున్నా చంద్రబాబు గారి ఆశ మాత్రం చావలేదు. ప్రాజెక్టుల అనుసంధానంపై ఉన్న శ్రద్ధ.. పోలవరం పూర్తి చేయడంపై లేదు," అని షర్మిల తన పోస్టులో పేర్కొన్నారు. నిపుణులు వద్దంటున్నా డీపీఆర్‌ల పేరుతో హడావుడి చేయడం వెనుక ఆంతర్యమేమిటని ఆమె ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలవరంతో పాటు 56 సాగునీటి ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉండగా, వాటిని గాలికొదిలేసి లింక్ ప్రాజెక్టును పట్టుకుని తిరుగుతున్నారని ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు తగ్గించి జీవనాడిలో జీవం తీశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రూ.25 వేల కోట్ల పునరావాస ప్యాకేజీని మిగుల్చుకోవడం కోసమే ఈ అన్యాయం చేసిందని, రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నా కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నోరు మెదపడం లేదని విమర్శించారు. పోలవరం, ఇతర జలయజ్ఞం ప్రాజెక్టులపై కూటమి ప్రభుత్వానికి సవతి తల్లి ప్రేమ ఉందని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 56 జలయజ్ఞం ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సుమారు రూ.60 వేల కోట్లు అవసరమని, వాటిని పూర్తి చేస్తే 54 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని షర్మిల వివరించారు. లింక్ ప్రాజెక్టుకు పెట్టే నిధులతో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చని, కానీ ప్రభుత్వం ఆ దిశగా ఆలోచించడం లేదని అన్నారు. దీన్ని బట్టే సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతోందని ఆమె ఎద్దేవా చేశారు.

# బీజేపీ ప్రోద్బలంతో ఈసీ ఓట్ల దొంగతనానికి పాల్పడుతోంది

బీహార్‌లో ఎన్నికలు జరుగుతుంటే ఆయన విహారయాత్రకు వెళ్లారు. ఎన్నికల్లో ఓడిపోయాక ఈవీఎంలు, ఎన్నికల సంఘాన్ని నిందిస్తారు" అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోకుండా, తన ముఖానికి ఉన్న దుమ్మును వదిలి అద్దాన్ని తుడుస్తోందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ శనివారం నర్మదాపురం జిల్లాలోని పచ్‌మర్హికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం 6:15 గంటలకు ఓపెన్ జీపులో జంగిల్ సఫారీకి బయలుదేరి, పనార్‌పాని గేట్ వరకు సుమారు 10 కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయన బీహార్‌లోని కిషన్‌గంజ్‌లో జరిగే ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు వెళ్లనున్నారు. మధ్యప్రదేశ్ పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ ప్రోద్బలంతో ఎన్నికల సంఘం 'ఓట్ల దొంగతనానికి' పాల్పడుతోందని విమర్శించారు. "కొన్ని రోజుల క్రితం హరియాణాపై నేను ప్రజెంటేషన్ ఇచ్చాను. అక్కడ 25 లక్షల ఓట్లు, అంటే ప్రతి 8 ఓట్లలో ఒకటి దొంగిలించబడింది. అదే తరహాలో మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లో కూడా జరిగిందని నేను నమ్ముతున్నాను" అని ఆయన అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ 'జాయింట్ పార్ట్‌నర్‌షిప్'గా ఏర్పడి ప్రజాస్వామ్యంపై, అంబేద్కర్ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. "మోదీజీ, అమిత్ షాజీ, జ్ఞానేష్ జీ కలిసి చేస్తున్న ఈ పని వల్ల దేశం తీవ్రంగా నష్టపోతోంది" అని ఆయన వ్యాఖ్యానించారు.

# మోదీ సామ్రాజ్యంపై మా పోరాటం...

మొదటి పేజి తరువాయి

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీమాంచల్ ప్రాంతంలోని కతిహార్, పూర్నియా, బరారీలలో నిర్వహించిన సభల్లో ఆమె ప్రసంగించారు. ప్రధాని మోదీ 'కట్టా' (నాటు తుపాకీ) వంటి పదాలు వాడటంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "ఒకవైపు అహింసకు ప్రతీక అయిన 'వందే మాతరం' అంటూనే, మరోవైపు తన పదవి గౌరవానికి భంగం కలిగించేలా ప్రధాని మాట్లాడుతున్నారు. ఇది ఆయన హోదాకు తగదు" అని ప్రియాంక విమర్శించారు. బీహార్‌లోని ప్రస్తుత దుస్థితికి ఎన్డీయే ప్రభుత్వమే కారణమని ప్రియాంక ఆరోపించారు. "రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్లే యువత ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తోంది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీని తప్పుగా అమలు చేయడం వల్ల చిన్న, మధ్య తరహా పరిశ్రమలు కుప్పకూలిపోయి ఉద్యోగాలు లేకుండా పోయాయి" అని ఆమె అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రధాని మోదీ తన ఇద్దరు కార్పొరేట్ మిత్రులకు కట్టబెడుతున్నారని ఆమె ఆరోపించారు. "70 ఏళ్ల కాంగ్రెస్ పాలన గురించి మాట్లాడే ఎన్డీయే నేతలు ఒకటి గుర్తుంచుకోవాలి. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వాలే" అని ప్రియాంక స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు మహిళలకు రూ.10,000 ఇచ్చి ఓట్లు కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని, ఇది వారికి లంచం ఇవ్వడమేనని ఆమె విమర్శించారు. "కార్పొరేట్ సంస్థల రుణాలను మాఫీ చేస్తున్నారు, కానీ పేదలు మాత్రం తమ పిల్లల చదువుల కోసం తీసుకున్న అప్పులకు జీవితాంతం వడ్డీలు కడుతూనే ఉన్నారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలు బీజేపీ, దాని మిత్రపక్షాలపై విసిగిపోయారని, అందుకే అధికారంలో నిలిచేందుకు ఆ పార్టీ ఎన్నికల అక్రమాలకు పాల్పడుతోందని ప్రియాంక ఆరోపించారు. బీహార్‌లో ఏకంగా 65 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి తొలగించారని ఆమె సంచలన ఆరోపణ చేశారు. ఈ 'ఓట్ల దొంగతనం'లో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు వివేక్ జోషి, ఎస్ఎస్ సంధులకు కూడా భాగస్వామ్యం ఉందని, ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నందుకు ప్రజలు వారిని కూడా జవాబుదారీ చేస్తారని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల తొలి దశలో ఎన్డీయే భారీగా నష్టపోయిందని, విపక్ష కూటమి 75 నుంచి 80 స్థానాలు గెలుచుకోబోతోందని ధీమా వ్యక్తం చేశారు. చాలా మంది బీజేపీ అభ్యర్థులు ఓటమి పాలవడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

# ఆరోగ్యం లేకుంటే ఎన్ని ఆస్తులున్నా నిరుపయోగమే

గుంటూరు: ప్రపంచంలో ఆరోగ్యానికి సంబంధించిన నాలెడ్జ్ ఎక్కడ ఉన్నా .. రోగి ఇంటి వద్దే వైద్యం అందించేలా 'సంజీవని ప్రాజెక్టు' పనిచేయబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా పెదకాకానిలో శంకర ఐ ఆసుపత్రి భవనాన్ని సీఎం ప్రారంభించారు. "రాష్ట్రంలో ఉన్న 5 కోట్ల మంది హెల్త్ రికార్డులన్నీ డిజిటలైజ్ చేసి.. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతాం. రాబోయే రోజుల్లో.. ఆరోగ్యం విషయంలో ప్రపంచానికి ఏపీ ఒక రోల్ మోడల్‌గా ఉంటుంది. సంపద, బంగ్లాలు, కార్లు, హోదా ఎన్ని ఉన్నా.. మంచి ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. అనారోగ్యమే నిజమైన పేదరికం. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు శంకర్ ఐ ఆసుపత్రి చేస్తున్న కృషిని అభినందిస్తున్నా. శంకర ఐ ఫౌండేషన్ సేవలు బాగున్నాయి. నేపాల్, కాంబోడియా, నైజీరియాలోనూ శంకర ఐ ఆసుపత్రులు ఉన్నాయి. కంచి పీఠం పిలుపునిస్తే అనేకమంది దాతలు స్పందిస్తారు. రెయిన్‌బో కార్యక్రమం ద్వారా పిల్లల కంటి ఆరోగ్యంపై దృష్టి పెట్టారు. ఇప్పటి వరకు 32వేల వైద్య శిబిరాలు నిర్వహించి.. దాదాపు 30లక్షల మందికి కంటి శస్త్రచికిత్సలు చేశారు. రోజుకు 750 మందికి కంటి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయి. శంకర ఐ ఆసుపత్రిని ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. హిందూ ధర్మ పరిరక్షణకు కంచి మఠం అనేక కార్యక్రమాలు చేస్తోంది. పూరి, శృంగేరిలో పీఠాలు స్థాపించి హిందూ ధర్మాన్ని రక్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

# ట్రంప్ వల్లే యుద్ధం ఆగింది.. మరోసారి ప్రశంసించిన పాక్ ప్రధాని

పాకిస్థాన్ : భారత్, పాకిస్థాన్ మధ్య గత మే నెలలో తలెత్తిన తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చి, యుద్ధాన్ని నివారించింది అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంపేనని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ప్రశంసించారు. ఆయన 'ధైర్యవంతమైన, నిర్ణయాత్మక నాయకత్వం' వల్లే కాల్పుల విరమణ సాధ్యమైందని కొనియాడారు. శనివారం అజర్‌బైజాన్ రాజధాని బాకులో జరిగిన 'విక్టరీ డే' పరేడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన ప్రసంగంలో షెహబాజ్ మాట్లాడుతూ "ట్రంప్ జోక్యంతో దక్షిణాసియాలో శాంతి పునరుద్ధరించబడింది. ఒక పెద్ద యుద్ధం నివారించబడింది, తద్వారా లక్షలాది మంది ప్రాణాలు నిలిచాయి" అని పేర్కొన్నారు. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంతో జరిగిన చర్చల అనంతరం మే 10న ఇరు దేశాలు 'పూర్తి, తక్షణ కాల్పుల విరమణ'కు అంగీకరించినట్లు ట్రంప్ అప్పట్లో ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పాకిస్థాన్ ఈ ఘనతను ట్రంప్‌కు ఆపాదిస్తుండగా, భారత్ మాత్రం ఈ వాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ విషయంలో ఏ మూడో వ్యక్తి ప్రమేయం లేదని, నాలుగు రోజుల పాటు సరిహద్దుల్లో డ్రోన్లు, క్షిపణులతో దాడులు జరిగిన అనంతరం ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చల ద్వారానే ఒక అవగాహనకు వచ్చాయని న్యూఢిల్లీ మొదటి నుంచి స్పష్టం చేస్తోంది. ఇదే కార్యక్రమంలో షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. కరబాఖ్‌లో అజర్‌బైజాన్ సాధించిన విజయం "కశ్మీర్ వంటి అణచివేతకు గురైన అన్ని దేశాలకు ఆశాకిరణం" అని ఆయన అభివర్ణించారు. పాకిస్థాన్ శాంతిని కోరుకుంటుందని, అయితే తమ సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోదని తేల్చిచెప్పారు. ఈ విక్టరీ డే పరేడ్‌లో అజర్‌బైజాన్ సైనిక దళాలతో పాటు పాకిస్థాన్, తుర్కియే సైనికులు కూడా కవాతు నిర్వహించారు. పాకిస్థాన్‌కు చెందిన జేఎఫ్-17 థండర్ జెట్ల వైమానిక ప్రదర్శనతో ఈ కార్యక్రమం ముగిసింది.

# కోటి దీపోత్సవానికి రాష్ట్ర పండుగ హోదా: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో భక్తి టీవీ ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది నుంచి 'రాష్ట్ర పండుగ'గా, అధికారిక ఉత్సవంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన తన అర్ధాంగితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కోటి దీపోత్సవాన్ని జాతీయ పండుగగా గుర్తించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇదే వేదికపై కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిస్తే జాతీయ గుర్తింపు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రకటనకు ప్రాధాన్యం సంతరించుకుంది. తన పుట్టిన రోజున, నాలుగు కోట్ల మంది ప్రజలకు వేదికగా నిలుస్తున్న ఇంతటి పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్జీపురం మఠం పీఠాధిపతి శ్రీవామనాశ్రమ స్వామి.. ముఖ్యమంత్రి దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో ఎన్టీవీ అధినేత నరేంద్ర చౌదరి దంపతులు, పలువురు స్వామీజీలు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ

జపాన్: జపాన్‌లో ఆదివారం భారీ భూకంపం సంభవించింది. దేశ ఈశాన్య ప్రాంతంలోని పసిఫిక్ మహాసముద్రంలో రిక్టర్ స్కేలుపై 6.7 తీవ్రతతో భూమి కంపించడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. ఈ భూకంపం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడగా, బుల్లెట్ రైలు సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోయాయి. జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం, స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 5:03 గంటలకు సంరికు తీరానికి సమీపంలో, సముద్ర గర్భంలో 10 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కారణంగా ఇవాతె రాష్ట్ర తీరాన్నిమీటరు ఎత్తు వరకు సునామీ అలలు తాకే ప్రమాదం ఉందని వాతావరణ సంస్థ హెచ్చరించింది. ఒఫునాటోలో 10 సెంటీమీటర్ల ఎత్తున, మియాకోలో ఓ మోస్తరు అలలు తీరాన్ని తాకినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా తాత్కాలికంగా నిలిపివేసిన తొహోకు షింకన్‌సెన్ బుల్లెట్ రైలు సర్వీసులను కొద్దిసేపటికే పునరుద్ధరించినట్లు ఆపరేటర్ జేఆర్ ఈస్ట్ ప్రకటించింది. ఈ ఘటనపై జపాన్ ప్రధాని సనాయె తకైచి 'ఎక్స్' వేదికగా స్పందించారు. "సునామీ హెచ్చరిక జారీ చేయబడింది, కాబట్టి దయచేసి వెంటనే తీరం నుంచి దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లండి. ఊహించిన దాని కంటే పెద్ద సునామీ రావచ్చు, కాబట్టి తదుపరి సమాచారం కోసం అప్రమత్తంగా ఉండండి. భూకంపం తర్వాత కూడా ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంది" అని ఆమె ప్రజలను హెచ్చరించారు. మియాగి రాష్ట్రంలోని ఒనగావా అణు విద్యుత్ కేంద్రంలో ఎలాంటి నష్టం నమోదు కాలేదని, ప్లాంట్‌కు ఎటువంటి ప్రమాదం లేదని తొహోకు ఎలక్ట్రిక్ పవర్ సంస్థ స్పష్టం చేసింది. అయితే, రానున్న కొద్ది రోజుల్లో ఇదే తీవ్రతతో లేదా అంతకంటే శక్తివంతమైన భూకంపాలు సంభవించే ప్రమాదం ఉందని, సునామీ హెచ్చరికలున్న ప్రాంతాల్లో ప్రజలు సముద్ర తీరానికి వెళ్లవద్దని వాతావరణ సంస్థ అధికారి ఒకరు మీడియా సమావేశంలో సూచించారు.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ

అమరావతి: ఎన్డీయే తరపున బీహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పాట్నాలో సమావేశమయ్యారు. బీహార్ ఎన్నికల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇది కేవలం మర్యాదపూర్వక సమావేశమేనని లోకేశ్ వెల్లడించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలను ఆయన స్వయంగా పంచుకున్నారు. బీహార్ బీజేపీ ఎన్నికల ప్రచార బాధ్యతలు చూస్తున్న ధర్మేంద్ర ప్రధాన్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయినట్లు లోకేశ్ తెలిపారు. బీహార్‌లో ఎన్డీఏ కూటమి విజయం కోసం ప్రధాన్ అహరహం శ్రమిస్తున్నారని ఆయన కొనియాడారు. "గతేడాది జరిగిన హర్యానా, ఒడిశా ఎన్నికల్లో బీజేపీ గెలుపులో ప్రధాన్ గారు కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు బీహార్‌లో మరోమారు ఎన్డీఏ సర్కారును గెలిపించేందుకు ఆయన చేస్తున్న నిర్మాణాత్మక కృషిని ఈ సందర్భంగా అభినందించాను" అని లోకేశ్ పేర్కొన్నారు. బీహార్‌లో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని నారా లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎన్డీఏ పాలన వైపే మొగ్గు చూపుతున్నారని, ఎన్నికల ఫలితాలు కూటమికి అనుకూలంగా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

# భారత వైద్య చరిత్రలో కొత్త అధ్యాయం.. సహజ మరణం తర్వాత అవయవదానం!

ఢిల్లీ: భారత వైద్య రంగంలో ఓ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా, సహజంగా మరణించిన వ్యక్తి నుంచి వైద్యులు విజయవంతంగా అవయవాలను సేకరించారు. ఢిల్లీలోని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు ఈ అరుదైన ఘనత సాధించారు. ఈ సంఘటనతో అవయవదానంపై ఉన్న పరిమితులు తొలగిపోయి, కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. సాధారణంగా మన దేశంలో బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి మాత్రమే అవయవాలను సేకరిస్తారు. అంటే, మెదడు పనిచేయడం ఆగిపోయినా గుండె కొట్టుకుంటున్న వారి నుంచే అవయవదానానికి చట్టపరమైన అనుమతి ఉంది. కానీ, ఢిల్లీ వైద్యులు 'నార్మోథెర్మిక్ రీజనల్ పర్ఫ్యూజన్' అనే ప్రత్యేక ప్రక్రియ ద్వారా సహజ మరణం తర్వాత కూడా అవయవాలను సేకరించి కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మోటార్ న్యూరాన్ వ్యాధితో బాధపడుతున్న 55 ఏళ్ల గీతాచావ్లా ఊపిరితిత్తుల సమస్యతో ఆసుపత్రిలో చేరారు. ఆమె ముందుగానే తన అవయవాలను దానం చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. నవంబర్ 6వ తేదీ రాత్రి 8.43 గంటలకు ఆమె గుండె ఆగిపోవడంతో సహజంగా మరణించారు. చట్టపరమైన నిబంధనల దృష్ట్యా, ఆమె మరణించిన ఐదు నిమిషాల తర్వాత వైద్యులు ఈ ప్రత్యేక ప్రక్రియను ప్రారంభించారు. ఈ విధానంలో పంప్ ద్వారా ఆమె పొత్తికడుపు భాగానికి రక్త ప్రసరణను కృత్రిమంగా పునరుద్ధరించారు. దీనివల్ల కాలేయం, మూత్రపిండాలు పాడవకుండా సజీవంగా ఉన్నాయి. అనంతరం వాటిని విజయవంతంగా సేకరించి, అవసరమైన వారికి అమర్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రక్రియ గత రెండు దశాబ్దాలుగా వాడుకలో ఉన్నప్పటికీ, మన దేశంలో దీనిని చేపట్టడం ఇదే ప్రథమం. ఈ విజయంతో దేశంలో అవయవాల కొరతను అధిగమించేందుకు ఒక కొత్త మార్గం తెరుచుకున్నట్లయింది. గీతాచావ్లా కుటుంబం తీసుకున్న గొప్ప నిర్ణయం, వైద్యుల నైపుణ్యం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోంది.

# కేటీఆర్ జీవితంలో అధికారం అనే రేఖ లేదు... శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోంది: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేటీఆర్ జాతకంలో అధికార యోగం అనే రేఖే లేదని, ఆయన దశ బాగోలేనప్పుడు తండ్రి కేసీఆర్ ఎన్ని దిశలు మార్చినా ప్రయోజనం ఉండదని ఎద్దేవా చేశారు. పుత్ర వాత్సల్యంతో కేసీఆర్ ధృతరాష్ట్రుడిలా మారారని ఆయన అభివర్ణించారు. రేవంత్ రెడ్డి ఇవాళ హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేటీఆర్ ఎన్నికల ప్రచారం చూస్తుంటే 'పుష్ప' సినిమాలోని శ్రీలీల ఐటమ్ సాంగ్ గుర్తుకొస్తోందని అన్నారు. ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అధోగతి పాలు చేశారని ఆరోపించారు. "వ్యవసాయం, విద్య, వైద్యం.. ఇలా ఏ రంగంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం సాధించలేదు. వేల కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా? కానీ మా ప్రభుత్వం కాళేశ్వరం లేకుండానే రికార్డు స్థాయిలో వరి ఉత్పత్తి చేసి చూపించింది" అని తెలిపారు. కల్వకుర్తి, ఎస్ఎల్‌బీసీ, భీమా, నెట్టెంపాడు వంటి కీలక ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, ప్రజలకు ఉపయోగపడని కమాండ్ కంట్రోల్ సెంటర్, ప్రగతిభవన్, సచివాలయం వంటి భవనాలు మాత్రమే నిర్మించారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశపెట్టిన ఏ పథకాన్నీ రద్దు చేయలేదని, వాటిని కొనసాగిస్తూనే కొత్త హామీలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఎస్సీ వర్గీకరణ, కులగణన, రాష్ట్ర గీతం వంటి హామీలను నెరవేర్చామని గుర్తుచేశారు. దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలిపామని, ఎవరూ సాహసించని కులగణనను ప్రారంభించామని గర్వంగా చెప్పారు. రాష్ట్రంలోని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై కూడా రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఈ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమని, రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలను గుజరాత్‌కు తరలించేందుకు బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సెమీ కండక్టర్ కంపెనీ తరలింపునకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఆదేశించినా, కేంద్రం ఎందుకు దర్యాప్తు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ తెచ్చుకుంటే దేశం మొత్తం గెలిచినట్లేనని సవాల్ విసిరారు. "రాసిపెట్టుకోండి.. తెలంగాణలో మరో 8 ఏళ్ల పాటు మా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు, 2029 జూన్‌లో దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు వస్తాయి. 2034 జూన్ వరకు మేమే పాలిస్తాం" అని రేవంత్ రెడ్డి పూర్తి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

# భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలిపించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు ఆదివారం నాడు



(లోకల్ గైడ్ ప్రతినిధి):బోరబండ శంకర్ లాల్ షంషేర్ ఫంక్షన్ హాల్ లో బీసీ బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ ఆధ్వర్యంలో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మంత్రి కృష్ణారావు మాట్లాడుతూ ఎల్లారెడ్డి గూడలో పద్మశాలిల ఓట్లు 10 వేలు ఉన్నాయని వారందరూ కూడా బీసీ అభ్యర్థి అయిన



నవీన్ యాదవ్ గెలిపించాలని ఆయన కోరారు పద్మశాలి వర్గానికి చెందిన కొండ లక్ష్మణ్ బాపూజీ ఎంతో కృషి చేశారని ఆయన సేవలో గుర్తుగా నవినియోగం గెలిపించాలని ఆయన కోరారు ఈ ప్రాంతంలో మార్కండేయ దేవాలయం ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు పద్మశాలి వర్గానికి చెందిన నేతలకు నామినేటర్ పదవుల్లో అధిక ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని మంత్రి అన్నారు మొగ్గల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరస్వామి మాట్లాడుతూ తమ వర్గానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు నిరుద్యోగులు ఎక్కువగా ఉన్నందున లోన్స్ ఇచ్చి వానాల్లో బిజిలి వాహనాల ద్వారా బట్టలు అమ్ముకునే వారికి వాహన సదుపాయాలు కల్పించాలని ఆయన మంత్రి కోరారు వారి సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తారని హామీ ఇచ్చారు బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ పద్మశాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు ప్రభుత్వ విప్పు, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాల సమస్యల సాధన కోసం కృషి చేయడం జరుగుతుందని చెప్పారు కొట్లాది రూపాయలతో పద్మశాలిల వర్తకులకు న్యాయం జరగడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన చెప్పారు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ మాట్లాడుతూ పద్మశాలి అంతా ఒకటే నవీన్ యాదవ్ గెలిపించుకోవాలని కోరారు బీసీ బిడ్డ అయిన నవీన్ యాదవ్ కు అధిక మెజార్టీ తీసుకువచ్చి గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు పద్మశాలిల సమస్యలు తనకు తెలుసునని వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా కృషి చేస్తున్నారని చెప్పారు పద్మశాలిల కుల సంఘాల నేతలు వీరస్వామి జగదీష్, లక్ష్మణ్, నగర కాంగ్రెస్ మహిళ మాజీ అధ్యక్షురాలు వరలక్ష్మి, బీసీ రాజ్యాధికార సమితి సీఈఓ సరస్వతి, వెంకటేశ్వర్లు శ్రీనివాస్ ఆదిత్య దాస్ తో పాటు పలువు నేతలు, తదితరులు పాల్గొని ప్రసంగించారు

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో బీఆర్ఎస్ శక్తి ప్రదర్శన

-ఎమ్మెల్యే మాధవరాం

కృష్ణారావుతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్న..రవి యాదవ్



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావుతో కలిసి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ఆధ్వర్యంలో ఎర్రగడ్డ డివిజన్‌లోని సుల్తాన్‌నగర్ ప్రాంతంలో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..పెద్దల జోలికి హైడ్రా వెళ్లదు కానీ పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. మాకు అవకాశం ఇస్తే, పథకాలు ఎందుకు ఇవ్వలేదని బజార్ లో గుంజి కొడతాం. కాంగ్రెస్‌కు ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకే రైతులు, ఆటో అన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రజల కోసం ఏం చేసిందో చెప్పి ఓటు అడగాలి. కేసీఆర్ వచ్చిన తర్వాతే కరెంటు సమస్యలు పోయాయి. పేదలు హాయిగా జీవించగలి గారు. మైనార్టీలకు ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ నిలబెట్టుకోలేకపోయింది. కానీ కేసీఆర్ ప్రభుత్వమే మైనార్టీల కోసం పాఠశాలలు,



రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు, క్రిస్మస్ గిఫ్ట్‌లు ఇచ్చింది. ఇప్పుడు అవన్నీ నిలిపేశారు. అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి మోసం చేశారు. విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు, తులం బంగారం ఇస్తామన్నారు. ఇలా అందరినీ మోసం చేశారు అని తీవ్రంగా విమర్శించారు. ఈ రోడ్‌షోకు ప్రజల నుండి విశేషమైన స్పందన లభించింది. జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయండి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కె.ఎన్. రాములు, మల్లేశ్ ముదిరాజ్, స్వామినాథ్, వెంకట్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్, కొండకల్ శ్రీనివాస్, గడ్డ మహేష్, ఆర్.జమ్మయ్య, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, శంకర్, రహీం, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, రమేష్, శ్రీకాంత్ రెడ్డి, ప్రవీణ్ యాదవ్, రాకేష్ యాదవ్, ఆర్.అనిత, నాగమణి, మహిళ నాయకురాలు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యకర్తలు, రోడ్‌షోను విజయవంతం చేశారు.

# పద్మశాలిలంతా ఏకమై నవీన్ యాదవ్ గెలిపించాలి

## -మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



హైదరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో బోరబండలో జరిగిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి గూడలో పది వేలకు పైగా పద్మశాలి ఓట్లు ఉన్నాయని, అందరూ కలిసి బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. పద్మశాలి మహానేత కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలను స్మరించిన మంత్రి, వారి స్ఫూర్తితో నవీన్ యాదవ్‌ను గెలిపించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే మార్కండేయ స్వామి దేవాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలిలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత ఇస్తామని, మగ్గల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరస్వామి, బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు. వీరస్వామి మాట్లాడుతూ..నిరుద్యోగు లకు రుణాలు, బిజిలీ వాహనాల సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాములు నాయక్ మాట్లాడుతూ..పద్మశాలి లంతా ఏకమై బీసీ బిడ్డ నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

# ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి.

ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు.

యానాం విజయ్ కుమారు, ఇటికాల రవీందర్.



నల్లగొండ . (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ).ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు యానం విజయకుమార్ ఇటుకాల రవీందర్ లు డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు



యానం విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ టీచర్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ చేయుటకు సంబంధించిన అడ్డంకి గా ఉన్న మెమో 26559రద్దు చేసి జీవో నెంబర్ 342 పూర్తిస్థాయిలో అమలు చేయాలని ,అలాగే జీవో నెంబర్ 2 లో ఉన్నటువంటి అడక్వసీ రద్దు చేసి ఎస్సీ ఎస్టీ టీచర్స్ కి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర అధ్యక్షులు యానాం విజయకుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్ లు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 5 డీ ఏ లను వెంటనే ప్రకటించాలని , సాధ్యమైనంత తొందరగా పీ ఆర్ సీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు . ఈ సందర్భంగా అంబేద్కర్ వాది, అంబేద్కర్ ఆశయసాధనకోసం కృషి చేస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షులు నత్తి మైసయ్య ని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడే రామకృష్ణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పాల్వాయి వెంకటయ్య, రాష్ట్ర కోశాధికారి ఉదావత్ లచ్చిరాంనాయక్ ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బోయ రాములు , జిల్లా ఉపాధ్యక్షులు దున్న నాగేష్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు సుధాం ఉపాధ్యక్షులు పోచన్న, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదెపాక జగదీష్, జిల్లా నాయకులు పందిరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన న్యాయ సేవల దినోత్సవము .



నల్లగొండ .(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ). జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ లోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి. పురుషోత్తం రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు సంస్థ ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు ప్రజలకు చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నట్లు అయన తెలిపారు. లోక్ అదాలత్ నిర్వహిచడం, కుటుంబ వివాదాలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. న్యాయ సహాయం అవసరం ఉన్న వాళ్ళు న్యాయ సేవ సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు. ఈ నెల 15వ తారీఖున జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మొదలగునవి పరిష్కరించుకోగలరని అయన కోరారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సహాయం అందిస్తూ న్యాయ సేవ అధికార సంస్థ కు ప్రజలకు మధ్యన వారధిగా పనిచేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కట్ట అనంత రెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్ .భీమార్జున్ రెడ్డి, న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ మెంబెర్ కట్ట వెంకట్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం . లెనిన్ బాబు న్యాయ వాదులు , పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్చంద సంసథల ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన 529 మంది

-సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల

వీకెండ్ స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడిన నిందితులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): వీకెండ్ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మద్యం డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం 529 మంది మద్యం సేవించి వాహనాలు నడిపి నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. వాహనాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి, రెండు చక్ర వాహనాలు 417, మూడు చక్ర వాహనాలు 24, నాలుగు చక్ర వాహనాలు 88, రక్తంలో ని ఆల్కహాల్ స్థాయిలు (బిఏసి) 35 నుండి 200 ఎంజీ మధ్య 460 మంది201నుండి 300 ఎంజీ మధ్య 40 మంది, 301నుండి 550 ఎంజీ మధ్య 29 మంది, అందరు నిందితులను కోర్టు ముందు హాజరుపరచ నున్నారు. గత వారం (నవంబర్ 3, 7)లో 357 కేసులు కోర్టులలో పరిష్కరించగా, వారిలో 307 మందికి జరిమానా, 27 మందికి జరిమానా, సామాజిక సేవ, 23 మందికి జరిమానా, జైలు శిక్ష విధించబడినట్లు పోలీసులు తెలిపారు. మద్యం తాగి డ్రైవ్ చేయడం తీవ్రమైన నేరమని, అలా వాహనం నడిపి ప్రాణనష్టం కలిగిస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసి పది సంవత్సరాల జైలుశిక్ష విధించబడుతుందని తెలిపారు.

# కార్తీక మాసాన్ని ఎంతో పవిత్ర మాసంగా భావిస్తాం.

పక్రృతి ఆరాధించే సంస్కృతి మన దేశంలో ఉంది .

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.



నల్లగొండ. (లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి).నాగార్జున సాగర్ , హిల్ కాలనీలో ఉన్న రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన “రెడ్డి జనసేవా సంఘం “ కార్తీకమాస వన భోజనాలు కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన రెడ్డి సంఘం సభ్యులందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ “ ప్రకృతిని ఆరాధించే సంస్కృతి మన దేశంలో ఉందన్నారు. కార్తీక మాసన్ని ఎంతో పవిత్ర మాసంగా బావిస్తామని అన్నారు. వన భోజనాల కార్యక్రమం ద్వారా ఎంతో ప్రయోజనం ఆయన ఉందని, రెడ్డి బంధువులు అందరినీ ఒకేచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

# మోడీ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం తిరగబడాలి .

4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

.29,30 తేదీల్లో జిల్లా మహాసభలు.29న కార్మిక ప్రదర్శన.



నల్లగొండ జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).ఈనెల 29 30 తేదీలలో సిఐటియు నల్గొండ జిల్లా 13వ మహాసభలు నల్గొండ పట్టణంలో జరుగుతున్న సందర్భంగా 29న కార్మిక ప్రదర్శన జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం పిలుపునిచ్చారు ఆదివారం నల్గొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గ హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 1970లో ఐక్యత పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటినుండి నేటి వరకు కార్మిక వర్గాన్ని ఒక వర్గంగా ఐక్యం చేయడం కోసం వారి హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించి విజయాలు సాధించిందని అన్నారు.బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందర కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఏ ఒక్క హామీ అమలు చేయకుండా కార్మికులను మోసం చేసిందని విమర్శించారు.కార్మిక వర్గ సమస్యల పై చర్చించడానికి నవంబర్ 29,30 తేదీలలో నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు సందర్భంగా 29న జరిగే కార్మిక ప్రదర్శనలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్అవుట రవీందర్, నల్లగొండ పట్టణ ఎగుమతి దిగుమతి అమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆవురేశు మారయ్య, కార్యదర్శి బొమ్మకంటి లక్ష్మీపతి, కోశాధికారి మేడబోయిన వీరబాబు, కృష్ణయ్య, వీరయ్య, చంద్రయ్య, అశోక్, నాగరాజు, శంకర్, వెంకన్న ,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మిత్రకళా నాట్య మండలి పౌరాణిక నాటక ప్రదర్శన

**-అధ్యక్షులు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత వి.నారాయణ చారి ఆధ్వర్యంలో**

**-మహబూబ్ నగర్ వారిచే త్యాగరాయ గాన సభలో**

**-శ్రీకృష్ణ రాయబారం నవంబర్ 10న నాటక ప్రదర్శనకు అందరు ఆహ్వానితులే**



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): శ్రీ మిత్ర కళ నాట్యమండలి మహబూబ్ నగర్ వారిచే 2025 నవంబర్ 10 న సోమవారం రాష్ట్ర స్థాయి శ్రీ మిత్ర కళానాట్య మండలి, చిక్కడపల్లి హైదరాబాద్ త్యాగరాయ గానసభలో ప్రతిష్టాత్మక పౌరాణిక నాటకం ప్రదర్శనను నిర్వహించనుంది. ఈ ప్రత్యేక కార్యక్రమం 2025 నవంబర్ 10న సోమవారం సాయంత్రం 5.00 గంటలకు శ్రీకృష్ణరాయ బారం నాటకం ప్రదర్శన జరుగనుంది. కళాభిమానులు, సాంస్కృతిక అభిరుచిని కలిగిన యువత, స్థానిక ప్రముఖులు, పౌరులు ఈ ప్రత్యేక సందర్భానికి ఆహ్వానితులు. నాటక ప్రదర్శనలో తెలుగు పురాణాలలోని కథానాయిక లు, వీరులు, దేవతల గాథలు ప్రత్యక్షంగా చూపించబడతాయి. శ్రీ మిత్ర కళానాట్య మండలి తెలిపినట్లుగా, ఈ కార్యక్రమం కేవలం నాటకం మాత్రమే కాక, యువతకు సాంస్కృతిక వారసత్వం, సాహిత్యంపై ప్రేమ, సంగీత, నృత్య కళలకు ప్రోత్సాహం అందించడానికి కూడా ఒక వేదికగా ఉంటుంది. కళానాట్య మండలి, ప్రేక్షకులను సమయానికి హాజరై, నాటక ప్రదర్శనను సుసంపన్నంగా చేయడానికి ఆహ్వానిస్తోంది. ఈ కార్యక్రమం స్థానిక మీడియా, కళారసికులు, ప్రముఖుల గమనానికి దారితీస్తుంది. ప్రత్యేక ఆహ్వానంకు ప్రతి ఒక్కరు ఈ సాంస్కృతిక వేడుకలో పాల్గొని, తెలుగు నాటక కళ, పౌరాణిక గాథలను ప్రత్యక్షంగా ఆస్వాదించవచ్చు. ఈ శ్రీకృష్ణ రాయబారం నాటకంలో పాత్రలు, పాత్రధారులు ప్రధాన కార్యదర్శి, నంది అవార్డు గ్రహీత, ఒకటో కృష్ణుడు వి.నారాయణ చారి, (విశ్రాంత ఎంపీడీవో) ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, రెండవ కృష్ణుడు పాండురంగా చారి, అర్జునుడుగా, ఏ.ప్రభాకర్ చారి బిఏ, దుర్యోధనుడుగా వివి రామ్ రెడ్డి రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీత, ధర్మరాజుగా బి కృష్ణయ్య, భీముడుగా కె.భక్తవత్సలం బిఏ, ధృతరాష్ట్రుడుగా ఎన్.నర్సింలు, ద్రోణుడుగా ఎస్.అశోక్ కుమార్ బిఏ, భీష్ముడుగా కె.ఆంజనేయులు గౌడ్, వికర్ణుడుగా పుండరీకం, అశ్వద్ధామ ఆచారి, ద్రౌపదిగా అంజలీదేవి, సాకేతుడుగా ఎస్.తిరుపతయ్య, కర్ణుడుగా గాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జగదీష్, మేనేజర్ లు, వివి రాంరెడ్డి, దుస్తులు, మేకప్ బి. వెంకటేశ్వరరావు హైదరాబాద్, సమన్వయకర్త ఏ ప్రభాకర చారి, తదితరులు పాల్గొంటారు.

ఘనంగా జరిగిన న్యాయ సేవల దినోత్సవము .



నల్లగొండ .(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి ). జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలతో న్యాయ సేవల దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ లోని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ లో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి. పురుషోత్తం రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు సంస్థ ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు ప్రజలకు చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నట్లు అయన తెలిపారు. లోక్ అదాలత్ నిర్వహిచడం, కుటుంబ వివాదాలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. న్యాయ సహాయం అవసరం ఉన్న వాళ్ళు న్యాయ సేవ సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు అన్నారు. ఈ నెల 15వ తారీఖున జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మొదలగునవి పరిష్కరించుకోగలరని అయన కోరారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సహాయం అందిస్తూ న్యాయ సేవ అధికార సంస్థ కు ప్రజలకు మధ్యన వారధిగా పనిచేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కట్ట అనంత రెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్ .భీమార్జున్ రెడ్డి, న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ మెంబెర్ కట్ట వెంకట్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం . లెనిన్ బాబు న్యాయ వాదులు , పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్చంద సంసథల ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 529 మంది

-సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల వీకెండ్ స్పెషల్ డ్రైవ్ లో పట్టుబడిన నిందితులు



సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): వీకెండ్ సందర్భంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక మద్యం డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం 529 మంది మద్యం సేవించి వాహనాలు నడిపి నట్లు గుర్తించి కేసులు నమోదు చేశారు. వాహనాల వారీగా వివరాలు ఇలా ఉన్నాయి, రెండు చక్ర వాహనాలు 417, మూడు చక్ర వాహనాలు 24, నాలుగు చక్ర వాహనాలు 88, రక్తంలో ని ఆల్కహాల్ స్థాయిలు (బిఏసి) 35 నుండి 200 ఎంజీ మధ్య 460 మంది201నుండి 300 ఎంజీ మధ్య 40 మంది, 301నుండి 550 ఎంజీ మధ్య 29 మంది, అందరు నిందితులను కోర్టు ముందు హాజరుపరచ నున్నారు. గత వారం (నవంబర్ 3, 7)లో 357 కేసులు కోర్టులలో పరిష్కరించగా, వారిలో 307 మందికి జరిమానా, 27 మందికి జరిమానా, సామాజిక సేవ, 23 మందికి జరిమానా, జైలు శిక్ష విధించబడినట్లు పోలీసులు తెలిపారు. మద్యం తాగి డ్రైవ్ చేయడం తీవ్రమైన నేరమని, అలా వాహనం నడిపి ప్రాణనష్టం కలిగిస్తే భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 కింద కేసు నమోదు చేసి పది సంవత్సరాల జైలుశిక్ష విధించబడుతుందని తెలిపారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com

సోమవారం -10-నవంబర్,- 2025

## నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ గా ఎన్నికైన మునాసు ప్రసన్నకుమార్ కు సన్మానం.



నల్లగొండ. (లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)నలగొండ జిల్లా టిఎన్జీవో భవనం నందు నల్గొండ జిల్లా బీసీ జేఏసీ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మునాస ప్రసన్న కుమార్ గారిని ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ప్రసన్న కుమార్ ని ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ కొంపెల్లి బిక్షపతి గారు మరియు జిల్లా అధ్యక్షులు ఎండి జాన్ మియా భాయ్ సంఘం గౌరవ సలహాదారులు కందుల విజయ్ కుమార్ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల లింగస్వామి జిల్లా కోఆర్డినేటర్ వినోద్ చారి డివిజన్ అధ్యక్షులు ఈగల సూర్య కట్టెల మహేష్ జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న మల్లేష్ యాదవ్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అనేది సామాన్యులకు ఒక వజ్రాయుధం లాంటిది

రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం వెంకట మధు




నల్లగొండ .(లోకల్ గైడ్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి)సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులైన డాక్టర్ చంటి ముదిరాజ్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్ కు, రాష్ట్ర అధ్యక్షులైన సూర స్రవంతి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా పక్షాన చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ లో కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంచడం జరిగినది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఇకముందు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో విజయాలు సాధించాలని, మరెన్నో వసంతాలు జరుపుకోవాలని సామాన్యునికి సమాచారం అందజేయడంలో ఎప్పుడు మనం ముందుంటావని, సామాన్య ప్రజలకు ఇది వజ్రయించడం లాంటిదనితెలియజేయడం జరిగింది. మన సంస్థ రాష్ట్రంలో ప్రధానంగా ఉచిత విద్య, వైద్యం ఎజెండానే ధ్యేయంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం వెంకట మధు, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బైరు రవి తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో రానున్నది..కాంగ్రెస్ ఘన విజయమే ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి రాష్ట్ర మంత్రులు పొంగులేటి, అజారుద్దీన్ తో కలిసి విస్తృత ప్రచారం



హైదరాబాద్: లోకల్ గైడ్:హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రానున్నది కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయమేనని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో భాగంగా.. గత 15 రోజులుగా ప్రచారం చేస్తున్న ఎంపి రఘురాం రెడ్డి.. ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ తో కలిసి కొల్లూరు కాలనీలో.. విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో.. ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో.. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి విశేష కృషి జరుగుతోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేసేందుకు రేషన్ షాపు లు ఏర్పాటు చేశామని, జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్సీ భూపతి రెడ్డి, నాయకులు భరత్, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటియూ రంగారెడ్డి జిల్లా 4వ మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ




రాజేంద్ర నగర్ , ( లోకల్ గైడ్ ): ఈ నెల 10'11 వ తేదీల్లో కాటేదాన్లో సిఐటియు రంగారెడ్డి జిల్లా 4వ మహాసభలు జరుగుతాయని భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి తెలిపారు. ఆదివారం కాటేదాన్ బుద్వేల్ లేబర్ అడ్డావద్ద మహా సభల గోడ పత్రిక ను ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కుల కోసం ఉన్న 44 చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మారుస్తున్న విధానాలను రద్దు చేయవలసిందిగా నాలుగు రెబల్ కోడ్ ల వల్ల కార్మికులకు తీరని అన్యాయం చేస్తుంది ఇలాగే కొనసాగితే కార్మికులకు ఉన్న హక్కులు పూర్తిగా పోతాయి ఈ విధానాన్ని వెనక్కి తీసుకోని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయం -టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు







హైదరాబాద్, నవంబర్ 09 (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన యూసఫ్‌గూడలో మీడియా తో మాట్లాడుతూ..నవీన్ యాదవ్ కనీసం 30 నుంచి 50 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని నమ్మకం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు కొన్ని ఛానళ్లతో ఫేక్ సర్వేలు చేయించి ప్రజలను తప్పుదారి పట్టించాలనుకున్నా, ఇక ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ అరాచక పాలనకు, రెండేళ్ల కాంగ్రెస్ అభివృద్ధి పాలనకు ప్రజలు బేరీజు వేస్తున్నారు. కిషన్‌రెడ్డి, కేటీఆర్ కలిసి దీపక్ రెడ్డిని బలి చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్, బీజేపీకి ఓటు వేయడం అంటే నోటాకు వేసినట్లే, నవీన్ యాదవ్ ప్రజల కష్టాలు పంచుకునే నాయకుడు అని తెలిపారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని, ఆ దిశగా ప్రజలు మరింత విశ్వాసం కనబరుస్తున్నారని అన్నారు. జూబ్లీహిల్స్‌లో 15 వేల రేషన్ కార్డులు జారీ చేసినట్లు గుర్తుచేసి, సినీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి మైత్రి ప్రజలకు బహిర్గతమైందని, కిషన్‌రెడ్డి, కేసీఆర్ స్నేహం ఎవరికీ తెలియని విషయం కాదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కింది, దాన్ని అడ్డుకున్నది బీజేపీ. బీఆర్ఎస్, బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా కాంగ్రెస్‌దే విజయం అని ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తల్లి ఆవేదనకు కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. నవీన్ యాదవ్‌పై ఒక్క కేసైనా హరీష్‌రావు చూపగలిగితే దేనికైనా సిద్ధం అని సవాల్ విసిరారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం పట్ల విశ్వాసం చూపి కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించ బోతున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నేటి నుండి బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమాలు:

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



నిర్మల్ : లోకల్ గైడ్ :జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనపై నేటి (10.11.2025) నుంచి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభించబోతున్నట్లు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిడిఎస్ అధికారులు బృందాలుగా ఏర్పడి, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో బాల్య వివాహాల అనర్థాలు, నిర్మూలన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈనెల 14వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో మొక్కలు నాటనున్నట్లు చెప్పారు. అదేవిధంగా 18 వ తేదీన గ్రామాలలో ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తారని వివరించారు. 20వ తేదీ నుంచి డివిజన్ల వారీగా, వివాహ ఆహ్వాన పత్రికల ప్రింటింగ్ ప్రెస్, డీజే యజమానులు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో సమావేశాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ ఒకటవ తేదీ వరకు వివిధ కార్యక్రమాల రూపేనా జిల్లా ప్రజల్లో బాల్యవివాహాల నిర్మూలలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సంపూర్ణంగా బాల్యవివాహాలను అరికట్టేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బీసీ రిజర్వేషన్లు సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు..ప్రొఫెసర్ కోదండరాం

**-బీసీ రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి**

**-పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్**

**-బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఐక్య ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయం**

**-రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి కేంద్రంతో చర్చించాలని తీర్మానం చేసారు**





నల్లగొండ, (లోకల్ గైడ్ ప్రతినిధి): సూర్యాపేట బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు సాధన సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు అవుతుందని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. సూర్యాపేటలో జరిగిన సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్ లు, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. సదస్సు ప్రారంభంలో మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలల తో నివాళులు అర్పించారు. ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ సాధించామని, సామాజిక సమానత్వం సాధించడమే అసలైన లక్ష్యమని కోదండరాం తెలిపారు. బీజేపీ కులగణనకు వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వం కులగణన ప్రారంభించడం హర్షణీయ మని అన్నారు. రిజర్వేషన్లు 50 శాతం దాటకూడదన్నది సుప్రీం కోర్టు తీర్పు కాదని, పరిస్థితుల ప్రకారం సవరించుకోవచ్చని మండల కమిషన్ రిపోర్టులోనే ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి న్యాయ సమీక్ష నుంచి రక్షణ కల్పించాలని సూచించారు. గవర్నర్లు రాష్ట్ర చట్టాలను ఆమోదించకపోవడం ఫెడరల్ వ్యవస్థకు విఘాతం కలిగిస్తోందని విమర్శించారు.పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఉన్న రిజర్వేషన్లు కూడా తగ్గించారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సదస్సులు, డిసెంబర్‌లో హైదరాబాద్‌లో భారీ ర్యాలీ, జనవరిలో ఢిల్లీలో దీక్షలు చేపడతామని ప్రకటించారు. సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్, జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్, బీసీ జేఏసీ కన్వీనర్ చనమల నరసింహ, విద్యార్థి, యువజన, రైతు, మైనార్టీ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఆసిఫాబాద్ మండలంలోని ఎప్పల్ నావేగావ్ బస్ స్టాప్ వద్ద అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న వ్యక్తిని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు.అదే గ్రామానికి చెందిన టేకం చిలుకయ్య అక్రమంగా గుడుంబా తరలిస్తున్నాడనే విశ్వసనీయ సమాచార మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ దాడిలో మొత్తం10లీటర్ల గుడుంబా,ఒక బైక్ స్వాధీనం చేసుకొని నిందితుడిని ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్లో అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతు ప్రజల ఆరోగ్యానికి హానికరమైన అక్రమ గుడుంబా తయారీ,రవాణా,విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ సిఐ రాణా ప్రతాప్,ఎస్ఐ రాజు కందూరి,సిబ్బంది మహ్మూద్,సంజీవ్,దేవేందర్ లు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం కోసం బీసీ ఐక్యవేదిక మద్దతు

-రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్







హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి, ప్రముఖ బీసీ నాయకుడు బి.సి.బిడ్డ నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది. వికారాబాద్ జిల్లా బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శంకర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ నాయకత్వంలో, పరిగి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలతో కలిసి జూబ్లీహిల్స్ పరిధిలో ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఓటు గెలిపించాలని కోరారు. బీసీ సమాజానికి న్యాయం జరిగే దిశగా నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించి బీసీ బలాన్ని చాటాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జింకల యాదయ్య యాదవ్, పాండు ముదిరాజ్, సాయన్న ముదిరాజ్, రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, కృష్ణ పద్మశాలి, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో బిజెపి నాయకుడి కుమారుడు మృతి..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మందమర్రి పట్టణానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు రాంటెంకి దుర్గారాజు కుమారుడు రమాకాంత్(26)శనివారం సాయంత్రం గుండెపోటుతో మరణించాడు.మృతునికి ఒక్కసారిగా గుండె పోటు రావడంతో బంధువులు స్నేహితులు హుటాహుటిన కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతు ఆయన మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.అతని మృతితో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.విషయం తెలిసిన వెంటనే పలువురు బిజెపి నాయకులు అతని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

## తిలక్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలు,కూలీలు,ఆటో డ్రైవర్ లు,బాటసారులు,చిరు వ్యాపారస్తులకు ఆదివారం ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు.సుమారు 345 మందికి ఉచితంగా అల్పాహారం పంపిణీ చేసినట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.దాతలు పుట్టినరోజులు,పెళ్లిరోజులు,పెద్దవాళ్ల జయంతి వర్ధంతుల సందర్భంగా నిరుపేదలకు అల్పాహారం పంపిణీ చేయవచ్చని వారి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రత్నం రాజం,కంటెవాడ నాగేష్ కుమార్,గెల్లి జయరాం యాదవ్,ముత్తె వెంకటరాజం,గరిగె రాజ్ కుమార్,కీర్తి మల్లేష్,కుంభ ఓదెలు,కొయ్యడ శంకర్ గౌడ్,భీమిని కనకయ్య గౌడ్,కందుల సత్తయ్య,నాగుల లింగయ్య,ఎలిగేటి నరసింహులు,కన్నెవేని రాజేశం,డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల చిత్ర కళా ప్రదర్శనను ప్రారంభించిన ప్రముఖ ఇంజనీర్ సూర్య, మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):కాకతీయ కళాపీఠం వరంగల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క కుమారుడు ప్రముఖ ఇంజనీర్ సూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎగ్జిబిషన్ను తిలకించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జి హై స్కూల్ కిషన్ పుర వైస్ ప్రిన్సిపాల్ రాధిక, కాకతీయ కళాపీఠం వ్యవస్థాపక



అధ్యక్షులు శ్రీధర్ రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కాకతీయ కళాపీఠం ఉపాధ్యక్షురాలు సుశీల స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత, నిర్వాహకులు సునీల్, కుమార్, పల్లవి, అచ్చ సుదర్శన్ స్టేట్ అవార్డు గ్రహీత, రమేష్ మ్యాస్ ఉపాధ్యాయులు, లయన్ పద్మజ దేవి, మంజుల, కిడ్స్ ఇంజనీరింగ్ కాలేజ్ మ్యాస్ ప్రొఫెసర్ డాక్టర్ వి. ఆనంద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన సామాజిక అంశాలపై విద్యార్థులు పెయింటింగ్ చేసిన 177 చిత్రాలను మాస్టర్ జి హైస్కూల్లో కిషన్ పుర లో ప్రదర్శించినారు. ఆదివారం రోజున నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టు, క్విజ్ పోటీలలో సుమారు 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నెపెల్లి,తాండూరు మండలాల్లో పర్యటించిన టి ఆర్ పి నాయకులు..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రజా చైతన్య యాత్రలో బాగంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలంలోని పలు గ్రామాల్లో టి ఆర్ పి నాయకులు పర్యటించారు.ఈ సందర్భంగానెన్నెల మండల కేంద్రంలోని కుశ్నపల్లి గ్రామంలోని అతి పురాతనమైన శంకరుని గుడిని దర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన నీరటి అంజన్న తండ్రి మోహన్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అదేవిధంగా కన్నెపెల్లి మండలంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బీసీ ఉద్యమానికి ఆకర్షతులైన తాండూర్ మండలానికి చెందిన విద్యావేత్త బుద్ధార్థి స్వామిని జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ లు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లతీఫ్,పడాల శివతేజ,సాయి కుమార్,పులుగం రాజేందర్,చాపిడి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కక్షిదారులు ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..

## రాజీయే రాజ మార్గం....

## జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఈ నెల10నుండి15వరకు జరగనున్న ప్రత్యేక లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ కోరారు.రాజీ పడదగిన కేసులు,క్రిమినల్ కంపౌండబుల్,సివిల్ తగాదాలు,ఆస్తి విభజన,కుటుంబపరమైన,డ్రంక్ అండ్ డ్రైవ్,మోటారు వాహన చట్టం ఉల్లంఘన,వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు,బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ వంటి కేసుల్లో కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకోవచ్చని ఆయన తెలిపారు.రాజీయే రాజ మార్గం అని,చిన్న చిన్న కేసులతో కోర్టుల చుట్టు తిరుగుతు సమయం,ధనం వృథా చేసుకోవద్దని న్యాయశాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులు,కోర్టు విధులు నిర్వహించే సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి,ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఎవరైనా తమ కేసుల్లో రాజీ కావాలని అనుకుంటే సంబంధిత పోలీస్ అధికారులను సంప్రదించాలని,లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.



### పేకాటరాయుళ్ల అరెస్ట్...

కాగజ్ నగర్ రూరల్ మండలంలో పేకాట ఆడుతున్న స్థావరంపై ఆదివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు.కాగజ్‌నగర్ రూరల్ మండలంలోని బోరిగావ్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై దాడి చేసి 2వేల890నగదు స్వాధీనం చేసుకొని,బోరిగావ్ గ్రామానికి చెందినమోర్లే అరవింద్,మద్,కమెరా కార్తిక్,అఫ్రోజ్,జునైదుల్లా ఖాన్,ఆత్మకూరి చరణ్ లను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించారు.ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజు కందూరి,సిబ్బంది మహమూద్,విజయ్,రమేష్,హోంగార్డ్ శేఖర్ లు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేయాలి

-బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మునాసు ప్రసన్న కుమార్





నల్లగొండ, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ మునాసు ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. టీఎన్జీవో భవన్‌లో నిర్వహించిన కుల సంఘాల సమావేశంలో 40 కులాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్‌ను జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఆమోదించి సన్మానించారు. రేపటి నుండి జిల్లా వ్యాప్తంగా బీసీలు ఉద్యమానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ 1 నుంచి జరిగే పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. బీసీ బిల్లుపై ప్రధానమంత్రి మౌనం విడియాలని, లేనిపక్షంలో తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరపకూడదని ఆయన స్పష్టం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి ప్రధాని మోదీని కలవాలని, అపాయింట్ మెంట్ ఇవ్వనట్లయితే ప్రధాని నివాసం ముందు ధర్నా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, రజక, మున్నూరుకాపు, గౌడ, పద్మశాలి, యాదవ, ముదిరాజ్, బెస్త, మేరు, తదితర కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఉర్దూ దినోత్సవం -ఉర్దూ అభివృద్ధి, ఐక్యత సాంకేతంగా ఇక్బాల్ జయంతి వేడుకలు నిలిచాయి



నల్లగొండ (లోకల్ గడ్ ప్రతినిధి): ప్రఖ్యాత కవి, తాత్వికుడు సర్ డాక్టర్ అల్లామా ఇక్బాల్ 148వ జయంతి సందర్భంగా ఫలాహ్-ఇ-మిల్లత్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నల్లగొండ మున్సిపాలిటీ సహకారంతో ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని నల్లగొండ ప్రకాశం బజార్‌లోని ఇక్బాల్ మీనార్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఉర్దూ భాష అభివృద్ధికి ఇక్బాల్ మినార్ గొప్ప పాత్ర పోషించిందని తెలిపారు. ఇక్బాల్ మీనార్ నిర్మాణానికి కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ మాజీ మంత్రి షబ్బీర్ అలీ కీలకంగా సహకరించార ని గుర్తుచేశారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఉర్దూ భాష ప్రాచుర్యానికి కృషి చేస్తున్న ఫలాహ్-ఇ-మిల్లత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఏఏఏ. ఖాన్, జనరల్ సెక్రటరీ కాజా గౌస్ మొహినుద్దీన్ హషం టీమ్ సభ్యులకు అభినందనలు తెలిపారు. డాక్టర్ ఏఏఏ.ఖాన్ మాట్లాడుతూ..ఉర్దూ నేర్చుకోవడం, రాయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయిలో రెండవ భాషగా ఉర్దూను ఎంచుకోవాలని, సంతకాలు కూడా ఉర్దూలో చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముహమ్మద్ అమీర్, న్యాయవాది ముహమ్మద్ మసీహుద్దీన్, బాబా జియావుద్దీన్, సయ్యద్ జాఫర్, ముజీబుద్దీన్ తాహెర్, సయ్యద్ ఎం.ఎ.జమీల్, ఎండి.నసీరుద్దీన్, ఎండి. ఇబ్రాహీం, ఎండి.అలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేటలో ప్రభాత సుమాలు పుస్తకావిష్కరణ



అశ్వారావుపేట : లోకల్ గైడ్ : ప్రముఖ రచయిత సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన ప్రభాత సుమాలు గ్రంథం ను సినీ గేయ రచయిత నంది అవార్డ్ గ్రహీత సాదనాల వెంకటస్వామి నాయుడు ఆవిష్కరించారు. ఖమ్మం లోని కాచిరాజుగూడెం జయవిలాసిని గార్డెన్ లో వికాసవేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సాహితీ వనభోజన కార్యక్రమం లో ప్రముఖ రచయిత్రి గాజుల భారతీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో విశిష్ట అతిథి గా విచేసిన సాధనాల మాట్లాడుతూ సమాజా న్నీ నిర్దేశం చేసేది సాహిత్యమేనని మంచి సాహిత్యం ఎన్నో తరాలు నిలిచి పోతుందని అన్నారు. కులమతాలకు అతీతంగా సాహితీ వనభోజన కార్యక్రమాలను వికాసవేదిక నిర్వహిస్తున్నదనీ అన్నారు. ప్రముఖ కవి నామవరం కాంతేశ్వరరావు పుస్తక సమీక్ష నిర్వహించారు. ప్రాచీన సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకు అనేక అంశాలపై పరిశోధక వ్యాసాలు ఈ పుస్తకం లో రచయిత అందించారని అన్నారు. వికాస వేదిక బాధ్యులు లెనిన్ శ్రీనివాస్, బుక్కా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభాకరాచార్యులు చక్కని భావ స%శీ%పద తో పదునైన రచనలు చేస్తున్నారని, పరిశోధక విద్యార్థులకు సాహితీవేత్తలకు ఈ పుస్తక%శీ% ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో లెనిన్, శ్రీనివాస్, కొంపల్లి రామయ్య, తిరునగరి శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం, యడవెల్లి శైలజ, జయవాసు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధే వనవాసుల సంకల్పం వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ ఆశాలత





భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :గ్రామ వికాసమే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని సంస్థ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. మండలంలోని గొంపల్లి మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు నిజాంపట్నం మనోహర్ - అనిత దంపతుల కుమారుడు షష్మక్ శ్రీజయ్ ద్వితీయ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయ విద్యార్ధులకు భోజన ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అద్యక్షతన జరిగిన సమావేశంలో ఆశాలత మాట్లాడారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు దేశ వ్యాపితంగా 254 వనవాసీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ విద్యార్దులకు వినయ, విదేయతతో పాటు క్రమశిక్షణ నేర్పుతామని పేర్కొన్నారు. తమ సంస్ద ద్వారా గ్రామాలలో వైద్యశిభిరాలతో పాటు కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్దులకు వినయ విదేయత నేర్పడంతో పాటు వారిని సంస్కరించడం కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వనవాసీ ద్వారా 3 వ తరగతి నుండి డిగ్రీ, పిజి చదువులతో పాటు ఇతర టెక్నికల్ కోర్సులను గిరిజన విద్యార్దులకు అందిస్తున్నామని వెల్లడించారు. ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని అనేకమంది డాక్టర్స్, ఇంజనీర్లు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా స్దిరపడ్డారని అన్నారు. ప్రతి విద్యార్ది ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్దిరపడాలని ఆకాంక్షించారు. ఉపాద్యాయుడు మనోహర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి వచ్చి ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చుకోవడం అబినందనీయమని అన్నారు. తాను ఒక ఉపాద్యాయుడికి ఇక్కడి విద్యార్దుల క్రమశిక్షణకు ఆకర్షితుడినయినట్లు పేర్కొన్నారు. విద్యార్దులంతా మంచిగా చదివి విద్యావంతులుగా ఎదిగి ఉద్యోగం సాదించడం ద్వారా జీవితంలో స్దిరపడాలని సూచించారు. వనవాసీ నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాగుణం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎదుటి వారి నుండి మనం లబ్దిపొందినపుడు మనం కూడా ఎంతో కొంత సహాయం అందించాలనే గుణం అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేసారు. ప్రతి విద్యార్ది చిన్ననాటి నుండే ఇతరులు చేస్తున్న సేవా కార్యక్రమాలను గమనించి ఉన్నత స్దితికి చేరుకున్న అనంతరం అదే విదంగా ఇతరులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొంపల్లి ప్రాదమికోన్నత పాఠశాల ఉపాద్యాయుడు శంకర్ రావు, రమణ పాల్గొన్నారు.

# 'క్రియ-ప్రతిక్రియ' సాహిత్య సంకలనం ఆవిష్కరణ

-విభిన్న సాహిత్య ప్రక్రియలను సమగ్రంగా ప్రతిబింబించిన గ్రంథం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): కేంద్రీయ విద్యాలయంలో వివిధ సాహిత్య ప్రక్రియలు, ధోరణులను ఒకే వేదికపై ప్రతిబింబిస్తూ బివివిఎస్. కామేశ్వరరావు సంపాద కత్వంలో సిద్ధమైన 'క్రియ- ప్రతిక్రియ' సాహిత్య వ్యాస సంకలనం అంతర్జాల వేదికపై ఆదివారం ప్రముఖ పద్యకవి తోపెల్ల బాల సుబ్రహ్మణ్య శర్మ ఆవిష్కరించారు. ఈ గ్రంథంలో 18 మంది రచయితలు రచించిన సుమారు 25 వ్యాసాలు చోటు చేసుకున్నాయి. ఆవిష్కరణ సమావేశానికి ప్రముఖ సాహితీవేత్త, మాజీ ఐఏఎస్ అధికారి నంది వెలుగు కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ గ్రంథం పుస్తక భూషణమే కాదు, మస్తకభూషణం కూడా. శతకం, కావ్యం, ద్విపద కావ్యం, చంపూకావ్యం, ఉదాహరణకావ్యం, స్మృతి కవిత్వం, ప్రభంధం వంటి విభిన్న సాహిత్య ప్రక్రియలను ఒకే చోట సమగ్రంగా తీసుకురావడం ప్రశంస నీయం అని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న హెచ్‌సీయూ తెలుగు శాఖ మాజీ అధ్యక్షుడు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..ఒకప్పుడు ఆరుద్ర 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం' ద్వారా తెలుగు సాహిత్యాన్ని పదమూడు సంపుటాలుగా అందించినట్లే, కామేశ్వరరావు తన 'తెలుగులోకం' దినపత్రిక ద్వారా ప్రతిరోజూ సాహిత్య వ్యాసాలను ప్రచురించి, వాటిని పుస్తకంగా తీసుకురావడం అభినందనీయం అని అన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ విమర్శకుడు డాక్టర్ బీరం సుందరరావు మాట్లాడుతూ.. రచయితల సృజన 'క్రియ' అయితే, వారు అనుసరించి న విధానాలు 'ప్రక్రియలు'. అందుకే 'క్రియ, ప్రతిక్రియ' అనే శీర్షిక ఈ సంకలనానికి సార్థకంగా ఉంది. కవితా రూపాలను ప్రక్రియలుగా పరిగణించడంలో స్పష్టత అవసరం అని సూచించారు.విశ్రాంత అధ్యాపకురాలు పి.శాంతమ్మ పుస్తక ప్రచురణకు ఆర్థిక సహకారం అందించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రాధాశ్రీ, అవధానం అమృతలత, డాక్టర్ నల్లా నరసింహమూర్తి, బాగి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. గ్రంథ సంపాదకుడు బివివిఎస్. కామేశ్వరరావు ఈ సంకలన రూపకల్పన, ప్రచురణ వెనుక ఉన్న సాధకబాధకాలను వివరించారు.

# ఘనంగా బూర్గుల సుమన స్ఫూర్తి సంస్కరణ సభ ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ అలోక్ అగర్వాల్

సుమన కుటుంబ సభ్యులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రముఖ సంఘ సేవకురాలు బూర్గుల సుమన మేడం స్ఫూర్తి సంస్మరణ సభ ఈరోజు బూర్గుల గ్రామంలోని ప్రగతి రూరల్ డెవలప్మెంట్ సెంటర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుమన మేడం విద్యార్థి ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ అలోక్ అగర్వాల్ వచ్చి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమానికి సుమన మేడం కుటుంబ సభ్యులు తమ్ముడు బూర్గుల ప్రదీప్ కుమార్, అంబిక, చిన్న చెల్లెలు అరుణమ్మ, డాక్టర్ అనుపమ, బూర్గుల రామకృష్ణారావు మనుమడు లక్ష్మీకాంతం, బూర్గుల వేణుగోపాల్ రావు దంపతులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ టీం ఏర్పాటు చేసిన గ్యాలరీలో సుమనమ్మ ప్రగతి వెల్ఫేర్ సొసైటీ తో కలిసి చేసిన కార్యక్రమాలను ఆధ్యాంతం ఉమ్మడి బూర్గుల గ్రామ ప్రజలు తిలకించారు ఈ కార్యక్రమానికి హాజరైన వారికి సుమన అమ్మకు అతి ఇష్టమైన నువ్వుల లడ్డు రాగి లడ్డు పల్లి పట్టి మునగాకు చెక్కలు మినుముల మురుకులు మరియు ఒక సేపు పండు వచ్చిన వారందరికీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ అలోక్ అగర్వాల్ నా గురువైన సుమన మేడం ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని అభివృద్ధి నా ప్రధాన ధ్యేయమని అందరూ సుఖ సంతోషాలతో జీవించడమే మా లక్ష్యం అని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ఎంఈఓ శంకర్ రాథోడ్ విశ్రాంత హెచ్ఎం సురేష్ కుమార్ , బురుగుల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రీతి బాల , ఉపాధ్యాయులు మరియు బూర్గుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంగన్వాడి టీచర్లు సామాజిక కార్యకర్తలు మరియు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



# భారీ విజయంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ గెలుస్తుంది

ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ నవీన్ రెడ్డి

ఎలారెడ్డి గుడలో 274 నుండి 282 భూత్ ల వరకు విస్తృతంగా ఎన్నికల ప్రచారం



(లోకల్ గైడ్ షాద్ నగర్ ) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ కేసీఆర్ ఆశీర్వాదంతో మరియు జూబ్లీహిల్స్ ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధిస్తారని,ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఉందని ప్రజా వ్యతిరేకత అంటే ఏమిటో ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రుచి చూస్తారని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఈరోజు ప్రచారానికి చివరి రోజు కావడంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు సోమాజిగూడ డివిజన్లోని 274 నుండి 282 బూతుల వరకు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు రామక్రిష్ణ, కానుగు అనంతయ్య,ఈశ్వర్ రాజు,తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి, శేఖర్ పంతులు, రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బాబురావు,భూత్ ఇన్చార్జిలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపించండి

నవీన్ యాదవ్ గెలుపుతో నే బీసీలకు రాజ్యాధికారం సాధ్యం

రాజకీయాలకు అతీతంగా

బీసీనే గెలిపించి జూబ్లీహిల్స్ లో బడుగుల ఐక్యత చాటాలి



హైదరాబాద్ నవంబర్ 9 (లోకల్ గైడ్ ప్రతినిధి)జూబ్లీహిల్స్ ఓటర్లకు బిసి, ఎస్సీ,ఎస్టీ ,మైనార్టీ సంఘాల బహిరంగ లేఖ రేపు 11వ తేదీన జరిగే జూబ్లీహిల్స్ ఎన్నికలలో రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లకు బిసి,ఎస్టి, ఎస్టి మైనార్టీ సంఘాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లకు బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంఘాలు వ్రాసిన లేఖ ను నేడు హైదరాబాదులో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బిసి, ఎస్సీ,ఎస్టి, మైనార్టీ సంఘాల నేతలతో కలిసి మీడియాకు విడుదల చేశారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికలలో ఏమి జరగబోతుందో దేశమంతా ఎదురుచూస్తుందని, తెలుగు రాష్ట్రాల్లో బీసీల రాజకీయ భవిష్యత్ జూబ్లీహిల్స్ ఎన్నికల పై ఆధారపడి ఉందని, ఇలాంటి కీలక సమయంలో టిఆర్ఎస్, బిజెపిలలో ఉన్న బీసీలు కూడా బీసీ అభ్యర్థికి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు రాష్ట్ర జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీలకు శాసనసభలో 19 మంది మాత్రమే బీసీ శాసనసభ్యులు ఉన్నారని జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్ ను గెలిపించడం ద్వారా అసెంబ్లీలో బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందని అలాగే రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రుల సంఖ్య కూడా పెరుగుతుందని, తద్వారా రానున్న 2028 ఎన్నికలలో బీసీలు రాజకీయాలను శాసిస్తారని ఆయన తెలిపారు బీసీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందని, బీసీల రాజకీయ చైతన్యానికి నాంది పలుకుతున్నధన్నారు,ఈ ఎన్నికలలో బీసీలకు టికెట్లు ఇవ్వకుండా నిరాకరించిన బీసీ వ్యతిరేక పార్టీలకు కూడా బీసీలు తమ ఓటు ద్వారా వారికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటు మనదే సీటు మనదే అనే నినాదాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలంతా తమ ఐక్యమత్యాన్ని ఓటు రూపంలో చూపించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇటిక రాజు మాదిగ, మాల మహానాడు అధ్యక్షులు జి చెన్నయ్య, ప్రవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గంధం రాములు, ఎస్టీ సంఘం నాయకులు తిరుమల కేశవ నాయుడు, బీసీ జాగృతి అధ్యక్షులు కేపీ మురళి, సంచార జాతుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్ పూసల, సర్పంచుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని భూమన్న యాదవ్, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్వలి, వివిధ సంఘాల నేతలు సురేందర్, భాస్కర్, శ్యామ్, మాదేశి రాజేందర్ గంగపుత్ర, వరికుప్పల మధు వడ్డెర, జాజుల లింగం బండిగారి రాజు, బొల్లెపల్లి స్వామి గౌడ్, భాస్కర్ మేరు, తదితరులు పాల్గొన్నారు (జాజుల శ్రీనివాస్ గౌడ్) జాతీయ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం





# ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన భాజపా గెలుపును ఆపలేరు

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు

బిజెపి కి బ్రహ్మరథం పడుతున్న జూబ్లీహిల్స్ ఓటర్లు

బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఎవరెన్ని కుట్రలు చేసిన జూబ్లీహిల్స్ లో బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఆయనతో పాటు షాద్ నగర్ నుండి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వెంగల్ రావు నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బిజెపి కి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది.రాంచందర్ రావు మాట్లాడుతూపది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ జూబ్లీహిల్స్ కి చెసేంది ఏమిలేదని అన్నారు.బిజెపి పై ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే బిజెపి గెలుపు కాయం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక ఏ మొఖం పెట్టుకొని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతారని అన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పక్కన పెట్టి జూబ్లీహిల్స్ ప్రజలను మల్లి ఓట్లు అడగడం అంటే మల్లి మోసం చేస్తున్నారని అన్నారు.ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలపై నిలదీయాలని అన్నారు.ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండే బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారికి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## విశ్వకర్మ ముద్దుబిడ్డ మదన్మోహన్ చారికి

## -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంజర్ల కృష్ణమూర్తి చారి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు, విశ్వకర్మ ముద్దుబిడ్డ వేములవాడ మదన్మోహన్ చారి 63వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొని మదన్మోహన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..విశ్వకర్మ సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించిన మదన్మోహన్ చారి ఆరోగ్యంగా,ఆనందంగా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, విశ్వకర్మ సమాజ ప్రముఖులు, యువత, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ లో ఉచిత దంత వైద్య శిబిరం

## ఇంటీగ్రేల్ పౌండేషన్ స్కూల్ ఛైర్మెన్ మన్ సూర్ కలీమ్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ కొత్తూర్ జెండా ఇంటీగ్రేల్ పౌండేషన్ స్కూల్లో ఛైర్మెన్ మన్ సూర్ కలీమ్ ఆదేశానుసారం ప్రిన్సిపాల్ సుమయ నాజ్రీయిన్ ఆధ్వర్యంలో ఉచిత దంత చెకప్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి. అఖిల్ గౌడ్ దంత వైద్యశాల హన్మకొండ లష్కర్ బజార్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ దంత వైద్య పరీక్షల అనంతరం డాక్టర్ అఖిల్ గౌడ్, ప్రిన్సిపాల్ సుమయ నాజ్రీయిన్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కారక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ప్రధాన సమస్యలపై

ఈనెల 28 న సూర్యాపేటలో తలపెట్టిన

భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి: పచ్చిమట్ల రవీందర్ గౌడ్



హుస్నాబాద్, నవంబర్ 9 లోకల్ గైడ్ :గీత కార్మికుల ప్రధాన సమస్యలపై ఈనెల 28వ తేదీన సూర్యాపేటలో తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో కల్లు గీత కార్మికుల సమస్యల విషయమై ఆదివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కల్లు గీత కార్మికులకు సంబంధించి తాటి చెట్టు మీద నుండి కింద పడి చనిపోయిన గీతా కార్మికులకు, వికలాంగులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఏటువంటి నష్ట పరిహారం ఇవ్వలేదన్నా రు. గీతా కార్మికులలో అర్హులైన వారికి కొత్తగా పెన్షన్ ఇవ్వ లేదని తెలిపారు. పాత పెన్షన్ల పెంపు లేదు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బెల్ట్ షాపులు తొలగిస్తామని హామీ ఇచ్చింది. ఆ మాట కూడా తప్పడం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ కల్లుగీత కార్మిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకూ నెరవేరలేదన్నారు. గీతా కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహించడం చాలా బాధాక రమని ఇకనైనా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించాలని కోరారు.గీత కార్మికులు ఎదుర్కొం టున్న ఆయా ప్రధాన సమస్యలపై ఈనెల 28వ తేదీ సూర్యాపేటలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. ఈ సమావేశంలో గీత కార్మికులు పూదరి రఘుపతి, బొమ్మ గాని శ్రీనివాస్, బొమ్మగాని కుమార స్వామి, గాధగోని కనకయ్య, చెర్లవరపు సంపత్ తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎన్నికలలో బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని

-జాజుల శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ ప్రజలకు విజ్ఞప్తి




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలలో రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లకు బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాకు లేఖను విడుదల చేస్తూ, జూబ్లీహిల్స్ ఫలితాలు తెలుగు రాష్ట్రాలలో బీసీల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఆయన చెప్పిన ప్రకారం, బీసీల అసెంబ్లీ ప్రతినిధులు ప్రస్తుతం తక్కువగా ఉన్నందున, నవీన్ గెలుపుతో రాజకీయ ప్రాతినిధ్యం, మంత్రివర్గాలలో స్థానాలు పెరుగుతాయని చెప్పారు. సీటు మనదే ఓటు మనదే అనే నిరాదంతో బీసీలు అన్ని రాజకీయాలపై పైకి వచ్చిన ఐక్యతను ఓటు రూపంలో ప్రదర్శించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు, జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, ఇటిక రాజు మాదిగ, జి చెన్నయ్య, గంధం రాములు, తిరుమల కేశవ నాయుడు, కేపీ మురళి, కోల్ శ్రీనివాస్ పూసల, సౌధాని భూమన్న యాదవ్, షేక్ మస్తాన్వలి, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలి

# రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):మొంథా తుఫాన్ నష్టం అంచనాల వ్యవసాయ అధికారులు, క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ప్రకటనలో తెలిపారు ఏ ఒక్క రైతు నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.నిర్నిత నమూనా లో తుఫాన్ నష్టం అంచనా నివేదిక లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు . పంచాయతీ రాజ్, ఆర్అండ్బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్ధం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకలలో మాగంటి సునీతను గెలిపించాలని

-బీఆర్ఎస్ నాయకులు గడపగడప ప్రచారం





షాద్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ జూబ్లీహిల్స్ లో ఇంటింటికీ బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలను వివరిస్తూ మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. షాద్‌నగర్ నుంచి భారీగా తరలించిన గులాబీ దండు, నాయకులు, కార్యకర్తల, ఇంటింటి ప్రచారం బీఆర్ఎస్ గెలుపుని లక్ష్యంగా నిర్వహించారు. పేదలపై హైడ్రా విధించిన కష్టాలకు బదులుగా కాంగ్రెస్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలను పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చర్చ జరుగుతూ బీఆర్ఎస్ విజయంపై ఓటర్లు ఆశాభావంతో ఉన్నారు. ఈ ఎన్నికలలో మాగంటి సునీతను అఖండ మెజార్టీతో గెలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ విజయానికి వేగవంతమైన ప్రచారం, ప్రజా సమర్థన, పార్టీ శ్రద్ధ, కారు గుర్తుపై ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థి సునితని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మతమార్పిడికి ప్రేరేపిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు...?

- ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు

కొమ్ము కాస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనం

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



వరంగల్ ( లోకల్ గైడ్ ) : విద్యార్థులను మతమార్పిడికి ప్రేరేపిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కుందూరు మహేందర్రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పుస్కోస్ పాఠశాల విద్యార్థులకు క్రిస్టియన్ మత బోధకుల చేత మత బోధనలు చేస్తూ దొరికిపోయిన తర్వాత మండల విద్యాశాఖ అధికారులు విచారణ చేసి అది నిజమని తేల్చి, అట్టి రిపోర్టును జిల్లా విద్యాధికారికి పంపించి 30 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు పుష్కోస్ పాఠశాల యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకుండా ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిపై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు, ప్రాంతీయ విద్యాశాఖ అధికారికి వివరాలు తెలిపిన తర్వాత కూడా ఇప్పటివరకు వారు ఆ పాఠశాలను సందర్శించి ఆ పాఠశాలపై చర్యలు తీసుకునే విధంగా ఏ ఒక్క పని చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడం ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోని సరియైన చర్యలు ఆ విద్యా సంస్థపై తీసుకోకుంటే మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జడ సతీష్ మాట్లాడుతూ మత బోధనలు చేస్తున్న పాఠశాలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే హిందూ సంస్థలు, భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల పై సత్వరమే చర్య తీసుకోవాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టదని అధికారులను హెచ్చరించారు.

## వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్): వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ వారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి వారి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలను కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికల్లా అన్ని పాఠశాలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1200 మంది నిరుద్యోగ యువత ఉద్యోగం కొరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసించిన యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం కొరకు 24 ప్రైవేట్ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా యువత తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధిని పొందవచ్చునని, అదేవిధంగా ప్రభుత్వం కూడా వృత్తి విద్యలను ప్రభుత్వ పాఠశాలలో ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఏం ఓ డాక్టర్ బి మన్మోహన్ , హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి.నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,ఎన్సిసి క్యాడెట్లు అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఉద్యోగాల పర్వదినంగా కోలాహలంగా కనిపించింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారందరు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ని వృత్తి విద్య ను అభ్యసించడమే ఈనాటి మా విజయానికి కారణమని పేర్కొన్నారు.వచ్చిన కంపెనీల సంఖ్య 24.రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళా లో పాల్గొన్న వారి సంఖ్య 682,ఉద్యోగాలకు ఎంపికైన వారి సంఖ్య 214, అని వారు తెలియజేశారు.

## : తెలంగాణలో పద్మశాలీలు సంఘటితం కావాలి

అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు,

కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం.... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):పద్మశాలీలు తమ హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.ఆదివారం హాసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట ప్రాంగణంలో పద్మశాలి కులస్థుల కార్తీక మాస వన భోజన మహోత్సవం వైభవం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు మరియు కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మార్కండేయునికి, శివ లింగానికి ఈగ మల్లేశం ప్రత్యేక పూజలు చేసి,జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితముగా ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన సంక్షేమ నిధులు, రుణమాఫీ మరియు జి.ఎస్.టి,పరపతి సంఘాలలో పేరుకపోయిన బకాయిలు వెంటనే మాఫీ చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా పలుమార్లు ప్రధాన మంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మన భారతదేశంలో టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ కేవలం ఒకే ఒక్క గుజరాత్ రాష్ట్రంలోనే నెలకొల్పబడినది. మన దక్షిణ భారత దేశంలో ఎక్కడా కూడా ఒక్క టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ లేనందున, మన తెలంగాణ రాష్ట్రం వరంగల్



జిల్లా లో నెలకొల్పబడిన టెక్స్టైల్ పార్క్ లో కూడా పద్మశాలి చేనేత, జౌళి కార్మికుల పిల్లల చదువులకు ప్రత్యామ్నాయంగా టెక్స్టైల్ మరియు డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ ను నెలకొల్పాలని, యారన్ మరియు ముడి సరుకులు మీద కేంద్ర రాష్ట్రాలూ జి.ఎస్.టి ని పూర్తిగా ఎత్తి వేసి పద్మశాలి కార్మికులకు తోడ్పాటు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, గడ్డం భాస్కర్, వైద్యం రాజగోపాల్, జిల్లా యూత్ అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు తదితర కార్యవర్గ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో పద్మశాలి కులస్థులకు ఎంతో మనో ధైర్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ఈగ మల్లేశం కు శాలువ మరియు మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్నాల నరేందర్, కుసుమ సతీష్, గోరంట్ల రాజు, డి. రామ్మూర్తి, బేతి అశోక్, కుసుమ శ్యామ్, చిలగాని మోహన్, దేవులపల్లి సదానందం, గుండు సదానందం, వెంకన్న, రవీందర్ మరియు మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ముధిరాజ్ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలి : వికే. మహేష్



మల్కాజిగిరి, నవంబర్ 9 లోకల్ గైడ్:-ముధిరాజ్ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలని మల్కాజిగిరి ముధిరాజ్ సంఘం ముఖ్య సలహాదారు లు వికే. మహేష్ అన్నారు. ఆదివారం యాదవ నగర్ లోని ముధిరాజ్ సంఘం భవనంలో మల్కాజిగిరి ధిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ముఖ్య సలహాదా రులుగా వికే. మహేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షు లుగా అర్.అశోక్,అధ్య క్షులుగా ఎం.యాదగిరి, ప్రధాన కార్యదర్శులుగా జే. నర్సింగ్ రావు, కే.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.గణేష్, ఏ.వెంకటేష్, శ్రీనివాస్,కోశాధికారులుగా వాసు, నాగరాజుతో పాటు మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురా లిగా లక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా రామాదేవి, ఆరతిలు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు రేంజ్ ఐజీ శ్రీ జివిజి అశోక్ కుమార్ ఐపీఎస్ వారు నూజివీడు రూరల్ సర్కిల్ ఆఫీస్ ను వార్షిక తనిఖీ లలో భాగము గా తనిఖీ నిర్వహించినారు.



)ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) శ్రీ జి.వి.జి. అశోక్ కుమార్ ఐపీఎస్ ఈ రోజు అనగా 8.11.2025 వ తేది నాడు ఏలూరు జిల్లా లోని నూజివీడు రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీ నిర్వహించినారు.ముందుగా ఏలూరు రేంజ్ ఐజీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ కి పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వారు సర్కిల్ పరిధి లోని సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఇప్పటి వరకు నూజివీడు రూరల్ సర్కిల్ పరిధిలో నమోదు చేసిన కేసులలో దర్యాప్తు లో ఉన్న కేసుల్లో దర్యాప్తు ను త్వరితగతిన పూర్తి చేయుట కొరకు తగిన సూచనలు మరియు ఆదేశాలు ఇచ్చినారు. నేరాల నియంత్రణలో టెక్నాలజీ వినియోగంపై మరియు కేసులు నమోదు, దర్యాప్తు లలో సిబ్బంది కి దశ దిశ మరియు ఆదేశాలు ఇచ్చినారు.నేరాల నియంత్రణ ఏలూరు జిల్లా వ్యాప్తంగా నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఐజీ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇది పోలీస్ సిబ్బంది సమష్టి కృషికి నిదర్శన మన్నారు. టెక్నాలజీ వినియోగం ఇటీవల నూజివీడు రూరల్, పట్టణ పరిసర ప్రాంతాల్లో నమోదైన చోరీ కేసుల ఛేదన లో సిబ్బంది చూపిన ప్రతిభను, ముఖ్యంగా టెక్నాలజీ సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించిన తీరును ఆయన ప్రశంసించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దీని ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని సూచించారు. కోర్టు మానిటరింగ్ విభాగాలు చేస్తున్న కృషిని మెచ్చుకుంటూ, కేసులలో శిక్షలు పడిన రేటు పెరగడం వ్యవస్థ యొక్క పటిష్టతకు నిదర్శనమని తెలిపారు. ఈ ప్రక్రియను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.ఏలూరు రేంజ్ ఐజి తో పాటుగా ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ ప్రతాప్ శివ కిషోర్ నూజివీడు డిఎస్పీ శ్రీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ శ్రీ సత్య శ్రీనివాస్ టౌన్ ఇన్స్పెక్టర్, శ్రీ కె రామకృష్ణ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు మరియు చాట్రాయి పోలీస్ స్టేషన్ల ఎస్సైలు. సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ దత్త ఎడ్యుకేషన్ సొసైటీ వారి సహకారంతో ఏలూరు ఆశ్రం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం..




)ఏలూరు నియోజకవర్గంలోని పడమర వీధి, వంగాయగూడెం సెంటర్ దగ్గర శ్రీ నారాయణ దత్త ఎడ్యుకేషనల్ వారి సహకారంతో ఏలూరు ఆశ్రం హాస్పిటల్ మరియు 17, 18 వ డివిజన్ జనసేన కమిటీ వారి ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు ఓపీ, బీపీ, షుగర్ పరీక్ష, ఈసీజీ, ఎక్స్ రే, కొన్ని రకముల రక్తపరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ (పొట్ట స్కాన్), మహిళలకు క్యాన్సర్ కు సంబంధించి పాప్ స్మీర్, స్క్రీనింగ్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించారు.. ఈ మెగా క్యాంప్ శిబిరానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు హాజరై ప్రారంభించారు. రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఈరోజు వంగూయగూడెం లో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులకు, మా జనసేన పార్టీ 17, 18 వ డివిజన్ కమిటీ కీ అభినందనలు తెలిపారు. ఏలూరు చుట్టూ ప్రక్కల ఉన్న ప్రజలందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక ప్రెసిడెంట్ వీరంకి త్రినాథరావు, సెక్రటరీ మరీదు వెంకటలక్ష్మి, డైరెక్టర్ వీరంకి అంజిత్ కుమార్ పండు, పల్లి విజయ్, జనసేన నాయకులు సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, బెజవాడ నాగభూషణం కుమార్, స్థానిక నాయకుల లక్కింశెట్టి కిరణ్ కుమార్, కర్ణికోటి విజయ్, ఏరికిపాటి విజయ్, నూతలపాటి నవీన్ రాజ్, పిట్టా రాహుల్, స్థానిక వంగాయగూడెం జనసైనికులు, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల నిరీక్షణ నేడు శరవేగంగా సాగుతున్న రోడ్డు పనులు

### ఎమ్మెల్యే అమిలినేని కి కృతజ్ఞతలు తెలుపుతున్న వాహన దారులు, ప్రజలు.



గోవిందు నవంబర్ 9:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో చాలా వరకు గ్రామాలు కర్ణాటక ప్రాంతానికి ఆనుకుని ఉన్నాయి ఇలాంటి గ్రామాలకు కనీస సౌకర్యంగా రోడ్డు వసతులు కూడా లేక ఆ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఎన్నికల సమయంలో ప్రతి గ్రామానికి వెళ్లిన అమిలినేని సురేంద్ర బాబు అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాలకు రహదారులు నిర్మిస్తానని మాట ఇచ్చారు అందులో భాగంగానే ఇప్పటికే జిల్లాలోనే అత్యధికంగా రోడ్ల నిర్మాణానికి అనుమతులతో పాటు నిధులు తీసుకువచ్చి పనులను శరవేగంగా చేపడుతున్నారు.అందులో భాగమే కొలిమిపాళ్యం, జంబగుంపుల వైపు నుంచి కుందుర్పి మండల కేంద్రానికి దాదాపు 2.60 కోట్లతో తారు రోడ్డు నిర్మిస్తున్నారు..మిగిలిన రోడ్లు కూడా త్వరలోనే మొదలు కానున్నాయి. దీంతో ఎన్నో ఏళ్లుగా గుంతలు రహదారిలో నానా ఇబ్బందులు పడిన వాహనదారులు, ప్రజలు నేడు కొత్తగా నిర్మిస్తున్న రహదారిని చూసి సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## కళ్యాణదుర్గం లో 'ప్రజా ఉద్యమం' నిరసన ర్యాలీ పోస్టర్లు విడుదల





కళ్యాణదుర్గంగోవిందు నవంబర్ 09 : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం.. ఈనెల 12వ తేదీన కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రం లో తలారి రంగయ్య ఆధ్వర్యంలో నిరసన ర్యాలీకళ్యాణదుర్గం లోని వైసీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి 'ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీ' పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్సీపీ మాజీ ఎంపీ కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయ కర్త, తలారి రంగయ్య, మరియు రాష్ట్ర కార్యదర్శి, అనంతపురం అర్బన్, గుంతకల్లు నియోజకవర్గ ల ఇంచార్జ్ (అబ్జార్వర్),బోయ. తిప్పేస్వామి,తలారి రంగయ్య కామెంట్స్రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోంది. ధనార్జనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారు.వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వైద్యరంగలో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. పేద, మధ్య తరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యంతో పాటు పేద విద్యార్థుల వైద్య విద్య కలను సాకారం చేసే దిశగా అడుగులు వేశారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణాలకు శ్రీకారం చుట్టి 7 కళాశాలలు పూర్తి చేశారు. ఐదింట్లో తరగతులు కూడా ప్రారంభం అయ్యాయి.10 మెడికల్ కళాశాలల నిర్మాణాలు 30 శాతం నుంచి 70 శాతం వరకు పూర్తి చేశారూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తే మిగిలిన అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నా చంద్రబాబుకు పట్టడం లేదు. తన అనుచరులకు కళాశాలలను అప్పగించాలని చూస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన 'ప్రజా ఉద్యమం' కోటి సంతకాల సేకరణ నియోజకవర్గం వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతోంది.పార్టీలు, రాజకీయాలకు అతీతంగా కోటి సంతకాల సేకరణలో కళ్యాణదుర్గం లోని నిరుద్యోగ యువకులు,మహిళలు,రైతులు, విద్యార్థులు, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛందగా భాగస్వాములు అవుతున్నారు. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేక వస్తున్నా ఈ కూటమి ప్రభుత్వంలో చలనం ఉండడం లేదు. దున్నపోతు మీద వాన పడ్డట్లు వ్యవహారిస్తోంది.ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అవసరమైతే సుప్రీంకోర్టు న్యాయ స్థానాన్ని, కూడా ఆశ్రయిస్తాం. కూటమి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవడానికి ఈనెల 12వ తేదీన కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రాం లో నిరసన ర్యాలీ చేపట్టి రెవిన్యూ డివిజన్ ఆర్డిఓ అధికారికి వినతిపత్రం అందజేస్తాంకళ్యాణదుర్గం లో పార్టీ కార్యాలయం నుంచి, టీ సర్కిల్, మీదగా, ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగించి ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తా.నియోజకవర్గం లోని ఐదు మండలాల వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ, సీనియర్ నాయకులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ, మున్సిపాలిటీలో కౌన్సలార్లు, వివిధ అనుబంధ మండల కన్వీనర్లు, వివిధ అనుబంధ విభాగల, అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,నిరసన ర్యాలీల్లో పార్టీ శ్రేణులతో పాటు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.

## తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని సత్యనారాయణ శైలజ దంపతుల సౌజన్యంతో మెగా హెూమియో శిబిరం

### శైలజ దంపతుల సౌజన్యంతో మెగా హెూమియో శిబిరం



ఏలూరు జిల్లా లింగపాలెం మండలం %ఖ%.గోకవరం గ్రామంలో ఈరోజు పాత పంచాయతీ ఆఫీస్ నందు శ్యామల హెూమియో హాస్పిటల్ ఏలూరు వారిచే అన్నపనేని వారి గూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొల్లినేని సత్యనారాయణ, శైలజ దంపతుల సౌజన్యంతో %ఖ%. గోకవరం గ్రామ పెద్దల సమన్వయంతో మెగా హెూమియో వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోగులను పరీక్షించి వారికి సంబంధించిన మందులను ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు వచ్చారు. ఈ కార్యక్రమంలో ముందలపు నరసింహారావు, మువ్వ బాబూరావు, సర్పంచ్ యలమంచి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మండా ప్రసాదు, మందలపు పెద్ద సంటియ, తమ్ముంద్రు మల్లయ్య ( మధు) తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగబద్ధమైన గిరిజన హక్కులను కాలరాస్తున్నారు. గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గిరిజన సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తామని చెప్పి, నేటికీ అమలు చేయలేదని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి శ్రీను నాయక్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆదివారం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రజలకు కేటాయించిన కొన్ని పథకాలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయి తప్పితే ఆచరణలో మాత్రం విఫలం అయ్యాయని పేర్కొన్నారు. గిరిజన ప్రజలకు కేటాయించిన బడ్జెట్ దారి మళ్ళించడం జరుగుతుందని అనుమాన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంత గిరిజనులు ఇంకా అడవుల్లోనే ఉంటూ పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. మరి కొంతమంది కూలీలుగానే ఉన్నారని సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయవలసి ఉందన్నారు. గిరిజన ప్రాంతాలలో సరైన మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరిజన డిమాండ్లను పరిష్కారం చేయాలి.1), 500 గిరిజనులు ఉన్న తాండాలను, పంచాయతీలు చేయాలి 2. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించి, ఐ టి డి ఏ ఉన్న ప్రతి జిల్లాలో రూ.500 కోట్లు కేటాయించాలన్నారు.3), యన్ యస్ ఎఫ్, టీడీసి లాంటి పథకాలు తిరిగి ప్రవేశపెట్టాలి.4), ఇతర కులాలను గిరిజన జాబితాలో చేర్చే ప్రయత్నం ఉపసంహరించుకోవాలి.5), ప్రతి జిల్లాలో ఎస్టీ అసెంబ్లీ రిజర్వ్ సీటు కేటాయించాలి,6), ప్రతిజిల్లాలో బోగస్ గిరిజనులకు ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలి.7), ఎస్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలి. ఈ డిమాండ్లపై విజయవాడ లోని ఎస్టీ కమిషనర్ కార్యాలయం వద్ద రేపు సోమవారం 11 గంటలకు మహాధర్నా కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని, గిరిజన నాయకులు, యువకులు, విద్యార్థులు ఉపాధ్యాయులు మేధావులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ఏఐవైఎఫ్ కన్వీనర్ బి.రాంబాబు నాయక్ పాల్గొన్నారు.

## 125 మంది అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, దేవీ దంపతులు..



పోలవరం మండలం నూతన గూడెం సొసైటీ ర్యాంప్ వద్ద ఉన్న రామాలయం లో అయ్యప్ప స్వామి వారి పీఠం ఏర్పాటు చేసుకున్న సుమారు 125 మంది అయ్యప్ప మాలధారణ స్వాములకు కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ , దేవీ దంపతులు ఆదివారం స్వాములకు భిక్ష ( మధ్యాహ్న భోజనం )ఏర్పాటు చేశారు. అయ్యప్ప మాలధారణ చేసిన స్వాములు 41 రోజులపాటు కఠిన నియమాలతో అయ్యప్ప స్వామిని పూజిస్తారు. అటువంటి స్వాములకు భిక్ష ఏర్పాటు చేయడం ఖర్చుతోపాటు ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన పని.. కఠోర నియమాలతో భక్తిశ్రద్ధలతో సూచి శుభ్రతలతో వంటలను తయారు చేయవలసి ఉంటుంది. మాల ధారణ చేసిన స్వాములకు బిక్ష పెట్టడం అంటే సాక్షాత్తు అయ్యప్ప స్వామికే భిక్ష(భోజనం) పెట్టిన ఫలితం దక్కుతుంది. అంతటి మహోన్నతమైన కార్యక్రమం ఆదివారం ఒక్కరోజు కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ నియమనిష్టలతో బిక్షను తయారు చేయించి భక్తిశ్రద్ధలతో 125 మంది అయ్యప్ప స్వాములకు వడ్డయించారు. అంతమంది భక్తులకు భిక్ష ఏర్పాటు చేసే అవకాశం రావడం అయ్యప్ప స్వామి వారికి సేవ చేసుకోవడమే అని ఇది తన అదృష్టంగా భావిస్తున్నానని పాదం ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాదం ప్రసాద్, దేవీ దంపతులు, కుమారులు పాదం హరి , పాదం బాలకృష్ణ, తమ్ముడు పాదం శ్రీను కుటుంబ సభ్యులు ,పొడి స్వాములు పాల్గొని స్వాములకు బిక్ష వడ్డించే పుణ్య కార్యక్రమంలో సహకరించారు.



## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు ఎస్సై కౌన్సిలింగ్

నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఆదివారం నాడు కోసిగి ఎస్సై పోలీసు స్టేషన్ పరిధిలలో ఉన్న రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## బాహుబలి ది ఎపిక్ ఎడిటింగ్ నా ఆలోచనే నవతరం యువ రచయిత బి ఆదియ్య ఆరోపణ




ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలంలోని పోతునూరు గ్రామానికి చెందిన నవతరం యువ రచయిత బి ఆదియ్య మీడియా దెందులూరు లోని ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రచయిత ఆదియ్య మాట్లాడుతూ అక్టోబర్ 31వ తేదీన రిలీజ్ అయిన బాహుబలి ది ఎపిక్ సినిమా రిలీజ్ అయిన తర్వాత షాక్ అయ్యానని, నా ఎడిటింగే సినిమాలో నే వచ్చినందుకు చాలా సంతోషం కూడా తెలిపారు. ఇందుకు సంబంధించి మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. గతంలో రిలీజ్ అయిన రెండు బాహుబలి సినిమాలు ఒకే ఒక సినిమాగా ఎలా చేయాలి అనేది తన ఆలోచనలతో ఎడిటింగ్ చేసుకున్నానని తెలిపారు. మూడు సంవత్సరాల క్రితమే తన ఆలోచనలను సినిమా ఫీల్డ్ కు చెందిన కొంతమంది వ్యక్తులతో పంచుకున్నానని దానిని మూడు సంవత్సరాల తర్వాత నేను ఏ విధంగా అయితే ఎడిట్ చేశాను అదే విధంగా అదే సమయంతో సినిమా వచ్చిందని మీడియాకు వాట్సాప్ చాటింగ్ లను చూపించారు. అయితే పరిస్థితుల ప్రభావం వల్ల బాహుబలి సినిమాకు సంబంధించి నిర్మాతను గాని దర్శకుని గానీ ఎవరిని కలవలేదని తెలిపారు. ఇటీవల రిలీజైన బాహుబలి ది ఎ పిక్ సినిమా చూసి తన ఆలోచనలు కనుగొనంగా ఉందని తెలిపారు. తన ఆలోచనలను సినిమా ఫీల్డ్ లో పంచుకున్న వారు, లేక కొంతమంది జర్నలిస్టులకు పంచుకున్నానని చివరికి ఏం జరిగిందో తెలియదు కానీ తన ఆలోచనలను అనుగుణంగా సినిమా ఉండటం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ఎప్పటికైనా సినిమా డైరెక్టర్ రాజమౌళి తో ముఖాముఖి ఏర్పాటు చేస్తే చాలు పంచుకున్న అనుభవాలను డైరెక్టర్ తో నా దగ్గర మూడు సంవత్సరాల క్రితం చేసిన వాట్సాప్ చాటింగ్ తో సహా నిజాలను తెలియజేస్తానని తెలిపారు. తనకు గుర్తింపు వస్తే చాలునని తన ఆలోచనలను ఎవరు ప్రభావితం చేశారు తనకు తెలియాలనే ఆయన సినిమా ఫీల్డ్ లోని పెద్దలను వేడుకుంటున్నారు. నాకు డబ్బులు అవసరం లేదని కానీ కాదని డబ్బులు కోసం లేక ప్రచారం కోసం చేయడం లేదని నా కష్టానికి గుర్తింపు మాత్రమే నేను కోరుకుంటున్నానని మీడియాతో తన మాటలను పంచుకున్నారు.

## మహానవావరణ, తంత్రికదుర్గల హెూమాలలో అగ్ని రూపాలలో దేవతల దర్శనానుగ్రహం



తిరుపతి జి ల్లా శ్రీశ్రీశ్రీ విజయ దుర్గ పీఠాధిప తి వారి దివ్య ఆశీస్సులతో గూ డూరు లోని మన విజయ దుర్గ అమ్మవారి ఉప పీఠం నందు శ్రీ విజయ దుర్గ అమ్మవారి ఏకశ తపంచాశత్ దిన "150 రోజు లు" దీక్షలో భాగంగా ఈ రోజు 19వ రోజు శ్రీ విజయ దుర్గ అ మ్మవారి 769 వ మహానవావ రణ హెూమం తాంత్రికదుర్గల హెూమాలలో భాగంగా అగ్ని రూపాలలో దేవతల యొక్క దర్శన అనుగ్రహం కలిగింది. అమ్మ అనుగ్రహం , గురువు అనుగ్రహం సదా సర్వదా మీ అందరికీ కలగాలని అమ్మవా రిని హృదయపూర్వకంగా వే డుకుంటున్నాను.

## మెట్ పల్లి మున్సిపాలిటీకి దక్కిన జాతీయ గౌరవం




క్రేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్వచ్ఛత హి సేవ లో మెట్ పల్లి మున్సిపాలిటి కి అరుదైన గౌరవం దక్కిందని తెలిపారు. సెప్టెంబర్ లో 16 రోజులు నిర్వహించాన కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లీ పట్టణం లోని పురాతన కోనేరు లో ఉన్న చెత్త ను మున్సిపల్ సిబ్బంది తొలగించి.. చెత్త ఉన్నపుడు ఏలా ఉంది.. చెత్త తొలగించిన తర్వాత ఎలా ఉంది. ఫోటోస్. సీడీఎం ఏ కార్యాలయం సైట్ కు పంపించారు. రాష్ట్ర నుంచి మెట్ పల్లి పురాతన కోనేరు విశేషాలు సంబంధిత రెండు పోటో లు చిత్రాలు లను స్వచ్ఛత హి సేవ సైట్ లో ఉంచారు.

## నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేయాలి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

### మంత్రి వివేక్, ఎంపీ వంశీ కృష్ణతో కలిసి ప్రచారం.



కుత్బుల్లాపూర్ మండల జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ను భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కోరారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని షేక్ పేట్ డివిజన్, మధురా నగర్లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కూన శ్రీశైలం గౌడ్, మంత్రి వివేక్, ఎంపీ వంశీ కృష్ణతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నవీన్ యాదవ్ గెలుపుతోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, డివిజన్ నాయకులు, కాలనీ వాసులు, కార్యకర్తలతో పాటు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ఆవుల వారి వివాహ రిసెప్షన్ మహెూత్సవానికి హాజరైన కొప్పునూరు గ్రామ బిజెపి బి ఆర్ఎస్ నాయకులు..



చిన్నంబావి -:నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది.. ఆదివారం మియాపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పద్మమ్మ సుధాకర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి పుత్రిక శివాని వెడ్స్ ఆదర్శ కుమార్ రెడ్డి వివాహా రిసెప్షన్ కు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగినది.ఈ యొక్క వివాహా రిసెప్షన్ కు హాజరైన వారిలో తగరం వకీల్ బాలకిష్టయ్య, తగరం నాగరాజు, తగరం హిట్లర్ నరసింహ, తగరం ఉగ్ర నరసింహ తగరం మద్దిలేటి మరియు టిఆర్ఎస్ నాయకులు వడ్డేమాన్ శాలయ్య పాల్గొన్నారు..

## వివాహా వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు మండల వనపర్తి జిల్లా ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో సాయితిరుమల ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు పట్టణానికి చెందిన కె.విద్యాసాగర్ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎం.రవికుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ రామకృష్ణ యాదవ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పుట్నాల రమేష్, పిన్నంచర్ల మాసన్న, మాజీ వార్డ్ మెంబర్ కొత్తబోయ శేఖర్, బిఆర్ఎస్ సోషల్ మీడియా ఆత్మకూరు మండల కన్వీనర్ ఎస్.కె కురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం చేసినందుకు ఆరుగురిపై కేసు నమోదు:ఎస్సై స్వాతి



ఆత్మకూరు మండలవనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలోని చంద్రఘడ్ గ్రామంలో మైనర్ బాలికకు బాల్య వివాహం చేసినందుకు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై స్వాతి తెలియజేశారు. ఈ విషయమై ఐసిడిఎస్ విచారణలో బాల్య వివాహం జరిగినట్లు తేలడంతో ఆరుగురు పై చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఇకపై కూడా బాల్యవివాహాలను చేసిన ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదివారం అమరచింత ఎస్సై స్వాతి హెచ్చరించారు.

## ఆత్మకూరులో అంతర్జాతీయన్యాయ సేవల దినోత్సవం




వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఆదివారం జాతీయ న్యాయ సేవల దినోత్సవ సందర్భంగా మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఆత్మకూరు న్యాయస్థానం నుండి గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీకే రాములు, డి.అశోక్ కుమార్, బార్ ప్రధాన కార్యదర్శి ముక్తేశ్వర్, సీనియర్ న్యాయవాది తిప్పారెడ్డి, నారాయణ గౌడ్, న్యాయవాదులు శంకర్ లింగం, పిన్నంచర్ల అశోక్ గౌడ్, రామచందర్.జి, అబ్రహం, కోర్టు సూపర్డెంట్ తిప్పన్న, లోక్ అదాలత్ సిబ్బంది స్వప్న, విద్యావతి, రాజ్యలక్ష్మి,కోర్ట్ కానిస్టేబుల్స్ జాకీర్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
www.localguidenews.com
సోమవారం -10- నవంబర్-2025

## వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభమైన, కొనుగోలు ప్రక్రియ శూన్యం: రైతులు



ఆత్మకూరు మండల ప్రతినిధి/నవంబర్ వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో ఈనెల 4వ తేదీన స్థానిక పిఏసిఎస్ మరియు మహిళా సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ప్రారంభించి ఐదు రోజులు కావస్తున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఏమాత్రం కూడా ప్రారంభం కాలేదు. కావున రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి 10 రోజులు కావస్తున్న ధాన్యం కొనుగోలు చేయకపోవడం రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభానికి మాత్రమే పరిమితం అవుతాయా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. కనుక ఇప్పటికైనా స్థానిక అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాల ద్వారా వరి దాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతులు కోరారు.

## మొదటి అస్మిత లీగ్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు...




మెట్ పల్లి మండలన్యూస్.:జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలంలో ఈనెల 24న మెట్ పల్లి మినీ స్టేడియంలో జరిగే అథ్లెటిక్స్ పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ చిన్నారి బాలికలు ర్యాలీ చేసారు. విజయ్ సాయి పాఠశాల విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ అస్మిత లీగ్ పోటీలను భారతదేశంలోని వివిధ జిల్లాలో దాదాపు 300 జిల్లాలో పోటీలో నిర్వహిస్తున్నారు. మారుమూల గ్రామీణ బాలికలను క్రీడాకారులుగా తయారు చేయడమే ముఖ్య ఉద్దేశం తో ఈ లీగ్ ప్రాథమిక లక్ష్యం మహిళలను భాగస్వామ్యాన్ని పెంపొందించడం ప్రోత్సహించడం క్రీడా పర్యావరణ బలోపేతం చేయడం జరుగుతుంది అని అన్నారు.జిల్లాలోని ప్రతిభను గుర్తించడానికి అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారు ప్రతి జిల్లాలో గుర్తింపు బృందం ఏర్పాటు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ ఆదేశాలు మేరకు మన ఈనెల 24న మెట్పల్లి మినీ స్టేడియంలో అస్మిత లీగ్ పోటీలను విజయవంతం చేయాలని కోరుతూ విద్యార్థులు మెట్టుపల్లి ప్రధాన రహదారుల వెంబడి ర్యాలీగా తిరుగుతూ మరియు ఇంటింటికి కరపత్రం పంపిణీ చేసారు.తల్లిదండ్రులు విద్యార్థులను తప్పనిసరిగా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరుతూ ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాఠశాల కరస్పాండెంట్ పుల్ల కపిల్, జిల్లా అథ్లెటిక్స్ ఉపాధ్యక్షులు గజల్ రాందాస్, మరి పెల్లి కార్తిక్ క్రీడ ఉపాధ్యాయులు మధు, భవాని, తదితరులు పాల్గొన్నారు.




## చిన్నంబావి మండల నూతన ఎస్సై నాగరాజు ను

### ఘనంగా సన్మానించిన చిన్నమారుర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు



చిన్నంబావి చిన్నంబావి మండల పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్ఐ నాగరాజుని, మర్యాద పూర్వకంగా కలిసిన చిన్నమరూర్ గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎస్సై నాగరాజు మాట్లాడుతూ గ్రామ గ్రామంలోన ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలపై గ్రామ పెద్దలు ప్రత్యేక శ్రద్ధ వహించి పోలీసు వారికి సహకరించాలని కోరారు. గ్రామంలోన గ్రామ పెద్దలు మొత్తం ఐకమత్యంతో గ్రామంలో ఉన్న యువత దురాలవాట్లకు బానిస కాకుండా మంచిగా చదువుకొని విద్యాభ్యాసంలో ముందుకు రావాలని గ్రామ పెద్దల సహకారంతోనే ఇది సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు యువత మార్గదర్శకంగా నిలుస్తూ విద్యార్థులకు యువతకు బైకు నడిపే ప్రతి ఒక్కరికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని దీనిపైన గ్రామ ప్రజలు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కోరారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్టు తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు తల్లి దండ్రులు బైకులు ఇవ్వకూడదని సూచించారు. బైకులు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ప్రతి ఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు. గ్రామ పెద్దలందరూ పోలీసు వారికి సహకరించాలని మరియు గ్రామంలోన సీసీ కెమెరాలు ఏర్పాటు కూడా సహకరించాలని గ్రామ ప్రజలందరికీ కృషితోనే గ్రామం సస్యశ్యామలం అవ్వడానికి సాధ్యమవుతుందని గ్రామంలోని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటాయని ఈ సందర్భంగా అన్నారు. గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎల్లప్పుడు పోలీస్ వారికి సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ మద్దిలేటి, మాజీ ఉపసర్పంచ్ బాలపీరు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, పింజారి హుస్సేన్ పీరు, గొల్ల బాలరాజు, తీగలపల్లి భాస్కర్ రెడ్డి, బోయ శంకర్ నాయుడు, బత్తుల బీచుపల్లి యాదవ్, మద్దూరి రాజు, ప్రజాసాక్షి రిపోర్టర్ చారకొండ బాబు, గ్రామ ప్రజలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన సమరాధన కార్యక్రమం...

### వన మహోత్సవంలో ఆట పాటలతో సందడి చేసిన జర్నలిస్టులు..

### మధిర ప్రెస్ క్లబ్ వన మహోత్సవం కార్యక్రమంలో సందడి చేసిన సామాజిక సేవాకర్త లంకా కొండయ్య...



మధిర,నవంబమండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు మామిడి తోటలో ఆదివారం కార్తీక మాసం సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన కార్యక్రమాన్ని ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు మామిడి తోటలోకి వెళ్లి అహ్లాదకరమైన వాతావరణం లో జర్నలిస్టు మిత్రులందరికీ కలిసి సందడి సందడి చేసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసుకున్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక సేవకులు సంఘసంస్కర్త లంకా కొండయ్య పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి, అరుణ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ఉప కోశాధికారి శ్రీధర్ ఉపాధ్యక్షులు లిక్కి రవీందర్ ప్రచార కార్యదర్శి అర్జున్ సహాయ కార్యదర్శులు వాసు, బాణాల రామకృష్ణ గౌతమ్ చారగుండ్ల నరసింహమూర్తి బాణాల శంకరాచారి మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ న్యాయ సేవల దినోత్సవం



:దేశంలో పాలన సుస్థిరంగా ఉండాలంటే న్యాయవ్యవస్థ పటిష్ఠంగా ఉండాలి. న్యాయ సేవలు పొందడం ప్రతి పౌరుడి హక్కు. రాజ్యాంగ మౌలిక లక్ష్యాల్లో ఒకటైన సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించాలనే ఉద్దేశంతో చట్టం అమలులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జాతీయ న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటామని ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త ఎం. శ్రీనివాస్ కుమార్ తెలిపారు.న్యాయ సేవలు కుల, మత, లింగ, రాజకీయ భేదాలకు అతీతంగా అందరికీ సమానంగా లభించాలి. న్యాయ వ్యవస్థ పారదర్శకంగా, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.సామాజిక న్యాయం కోసం న్యాయవ్యవస్థ కృషి చేయాలని, భారత రాజ్యాంగ లక్ష్యాలను కాపాడడం అందరి బాధ్యత అని శ్రీనివాస్ కుమార్ పేర్కొన్నారు.జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళా పాల ఉత్పత్తిదారుల సాధికారతకు డైరీ మరో ముందడుగు!



శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో కరీంనగర్ డైరీ మహిళా సొసైటీ సభ్యత్వం పొందినటువంటి మహిళా పాల ఉత్పత్తిదారులకు డైరీ చైర్మన్ రాజేశ్వరరావు చేతుల మీదుగా పాల క్యాన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ మహిళలు పాల ఉత్పత్తి రంగంలో ముందుకు సాగి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోర్డ్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, డైరీ మేనేజర్ అంజా రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్ రెడ్డవేని వెంకటేష్, మహిళా సంఘ అధ్యక్షురాలు జక్కుల పద్మ, కార్యదర్శి మౌనికతో పాటు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.డైరీ ఆధ్వర్యంలో రైతు మహిళల ప్రోత్సాహం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం విశేష స్పందన పొందింది.

## భీమ్ భరత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి



)మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్ నగర్ లో ఆదివారం రోజు చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసం లో ఘనంగా జరురుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బుర్రకయల రమేష్ పాల్గొని భీమ్ భరత్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాబాద్ ప్రవీణ్, శాబాద్ నాగరాజు, శాబాద్ సాయి వంశీ, కట్టమిది ప్రదీప్, అక్షయ్ రాజు, చైతన్, మరియు స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై నాయకుడి పట్ల తమ అభిమానం వ్యక్తం చేశారు.

## జాతీయ కరాటే పోటీల్లో మంథని విద్యార్థుల ప్రతిభ



నవంబర్ 7,8,9వ తేదీల్లో మూడు రోజులపాటు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియం లో జాతీయ కరాటే పోటీలు నిర్వహించిన ఈ పోటీల్లో కరాటే శిక్షకులు కావేటిసమ్మయ్య ఆధ్వర్యంలో జపాన్ షిటోరియు శికో కాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ కి చెందిన మంథని విద్యార్థినీ విద్యార్థులు బిలో 12 ఇయర్స్ మరియు ఎబోవ్ 12 ఇయర్స్ కథ మరియు కుమితే విభాగాలలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు మరియు వెండి పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిలో బంగారు పథకాలు సాధించిన వారు ఎండి తహసీన్ త్రైభ, మారేడుకొండ రిషి, మాచర్ల శివ, మారేడుకొండ నిహారిక, ఎలవేన నిషిత్. వెండి పథకాలు సాధించిన వారు బొగ్గుల మనోజ్ఞ, జడగాల సహస్ర, జడగాల మనస్వి లు పథకాలు సాధించారు. పథకాలు సాధించిన వారిని షిటోరియు సికోకాయి మరియు కియో ఇండియా అధ్యక్షులు పి. భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ షిటోరియు షికో కాయి కరాటే రిప్రజెంటివ్ పాలకుర్తి పాపయ్య, తెలంగాణ కార్యనిర్వహణ అధ్యక్షులు గుంటుపల్లి సమ్మయ్య, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఇప్ప శ్రీనివాస్, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి రాకేష్, జడగల శివాని, కావేటి శివగణేష్, కే. విష్ణు హర్షవర్ధన్, మెట్టు హాసిని, గేయ శ్రీరామ్, తేజ శ్రీ రాములు అభినందించారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు కి ఘన సన్మానం...

### మధిర ప్రెస్ క్లబ్ వన మహోత్సవం విజయవంతం..



:మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు కృష్ణాపురం మామిడి తోటలో వన మహోత్సవం కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన మధిర ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు ని మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జివి అరుణ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు కమిటీ సభ్యులు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్తీక వన సమారాధన....



అశ్వరావుపేట అశ్వరావుపేట పట్టణ కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఊట్లపల్లి రోడ్డు లోని మూడో కిలోమీటర్ వద్ద గల ఒక పామాయిల్ తోటలో నిర్వహించుకునే వేడుకల్లో మున్నూరు కాపు కుటుంబ సభ్యులు వందలాదిగా తరలివచ్చారు ఉదయం నుండి సాయంత్రం వరకు తోటలో గడిపి పిల్లలు పెద్దలు అందరూ కలిపి ఆటపాటలతో సంబరాలు నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా స్థాయి మున్నూరు కాపు పెద్దలు పాల్గొన్నారు.గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి బాపట్ల మురళి మణుగూరు, అశ్వాపురం మండలాల ఇన్చార్జీలు గాండ్ల సురేష్, కోమటం సురేష్ కల్లూరు నుండి లక్కినేని రఘు సత్తుపల్లి నుండి మాధురి మధు కృషి టి నాగబాబు నాయుడు, యూఎస్ ప్రకాష్, పాశం రామారావు, చిన్నంశెట్టి సత్యనారాయణ కట్టా శ్రీనివాసరావు పసుపులేటి రామస్వామి, శెట్టిపల్లి రఘురాం తదితరులు పాల్గొన్నారు.



## పాటిబండ్ల జానకమ్మ చిత్రపటానికి ఘన నివాళి...

### నివాళులర్పించిన తెదేపా నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం..



బోనకల్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాటిబండ్ల సుబ్బారావు మాతృమూర్తి పాటిబండ్ల జానకమ్మ ఇటీవల మృతిచెందగా, ఆదివారం దశదిన కర్మ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జానకమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు వంగాల రామకోటి, గ్రామ నాయకులు వనమా అశోక్, మందడపు వెంకటి, సాదినేని సురేష్ వివిధ పార్టీల నాయకులు వాసిరెడ్డి పురుషోత్తమరావు,చెరుకూరి జగ్గయ్య, చెరుకూరి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో త్వరలో టెట్ నోటిఫికేషన్?



హైదరాబాదతెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాదికి తొలి విడత టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ టెట్ 2025నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇక మలి విడత నోటిఫికేషన్‌పై కసరత్తు ప్రారంభమైంది. టెట్ నిర్వహించేందుకు అనుమతి కోరుతూ తాజా గా పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్.ఈ మేరకు ఈ ఏడాదికి రెండో సారి టెట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది. 2025 సంవత్సరానికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ ఈ ఏడాది జూన్‌లో జారీ చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా జులై 22న ఫలితాలు కూడా వెల్లడించారు.ఇక జాబ్ క్యాలెండర్ ప్రకారం రెండో విడతకు నోటిఫికేషన్ నవంబర్‌లో ఇవ్వాల్సి ఉంది. మరోవైపు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాల ల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కూడా టెట్‌లో అర్హత సాధించాలని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా వారంతా తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే టెట్ పాస్ కావాల్సి ఉంది. దీంతో నవంబర్‌లో విడుదల చేసే టెట్‌కు ప్రభుత్వం ముందుగా జీవోలో సవరణ చేసి నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది.తాజాగా విద్యాశాఖ పంపిన ప్రతిపాదనలపై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఉపాధ్యాయుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పాస్ కాని ఉపాధ్యా యులు సుమారు 45 వేల మంది వరకు ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ గణాంకాలు తేల్చాయి. మరోవైపు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా డిసెంబరు 12 వరకు సెల వులో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.దీంతో ఇన్‌ఛార్జి కార్యదర్శి గా ఉన్న శ్రీదేవసేన దీనిపై ఏ విధమైన నిర్ణయం తీసుకుంటారనేది వేచి చూడాలి. ఇదిలా ఉంటే టెట్‌పై రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలు అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నాయి. టెట్ నుంచి తమకు మినహా యింపు ఇవ్వాలని కోరుతు న్నాయి. ఏం జరుగుతుందో వేచి చూడాలి మరి.

## ఒక సంవత్సర వయస్సులో గోల్డ్ మెడల్ సాధించిన సయ్యద్ జైన్ అష్రఫ్




హైదరాబాద్,హైదరాబాద్ నగరం గచ్చిబౌలి లోని ఏట్రియం మాల్ లో నేడు ఉత్సాహభరితంగా నిర్వహించిన "న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్"లో చిన్నారులు తమ ముద్దైన అల్లరి ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇందులో ముఖ్య ఆకర్షణగా నిలిచింది ఒక సంవత్సరం వయస్సు గల బేబీ సయ్యద్ జైన్ అష్రఫ్ ప్రదర్శన. ఒక సంవత్సరపు పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బేబీ క్రాలింగ్ రేసులో పాల్గొన్న ఈ చిన్నారి, ఇతర పిల్లలను వెనక్కి నెట్టి, అసాధారణ ఉత్సాహం మరియు వేగంతో ఫినిష్ లైన్ చేరి మొదటి స్థానం సాధించాడు. తన అమాయకమైన చిరునవ్వుతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న ఈ బేబీకి నిర్వాహకులు గోల్డ్ మెడల్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. బేబీ సయ్యద్ జైన్ అష్రఫ్ తల్లిదండ్రులు డాక్టర్ జావేద్ అష్రఫ్ మరియు డాక్టర్ షాహిరా తమ కుమారుడు సాధించిన ఈ విజయంపై అపారమైన ఆనందం వ్యక్తం చేశారు. ఈ బాబు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఖాజా మొహియుద్దీన్ మనవడు కావడం విశేషం. చిన్న వయస్సులోనే రెండు ప్రధాన విజయాలను సాధించడం ద్వారా జైన్ అష్రఫ్ తన ప్రతిభను నిరూపించాడు. గతంలో కేవలం మూడు నెలల వయస్సులో నిర్వహించిన "వెల్ బేబీ షో"లో కూడా ఈ బాబు ప్రథమ బహుమతిని గెలుచుకున్న విషయం గమనార్హం. పసిపాపలలో ఆరోగ్యకరమైన పోటీ భావనను పెంపొందించే ఉద్దేశ్యంతో న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్‌ను ప్రతి సంవత్సరం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్నారు. నగరంలోని ప్రముఖ వైద్యులు, శిశు అభివృద్ధి నిపుణులు, తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. నిర్వాహకులు మాట్లాడుతూ, పిల్లలలో సహజ ప్రతిభను గుర్తించి, ఆటల ద్వారా వారి మానసిక మరియు శారీరక వికాసానికి సహకరించడం తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంలో పాల్గొన్న తల్లిదండ్రులు పిల్లలకు ఇలాంటి పోటీలు ఆత్మవిశ్వాసం, ఉత్సాహం మరియు సామాజిక అనుభవాలను అందిస్తాయని అభిప్రాయపడ్డారు. జైన్ అష్రఫ్ గెలుపు కుటుంబ సభ్యులతో పాటు స్నేహితులు మరియు వైద్య సమాజానికి గర్వకారణమైంది. చిన్న వయస్సులోనే రెండు బహుమతులను వరుసగా గెలుచుకున్న జైన్ అష్రఫ్ భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధిస్తాడని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక తెలంగాణ

సోమవారం -10- నవంబర్-2025

## పంపనూరు లో కోటి దీపోత్సవం లో
# విస్తృత పోలీసు బందోబస్తు.



)పంపనూరు సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో కోటి దీపోత్సవంలో జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో బందోబస్తుతో పాటు డ్రోన్లతో నిఘా వేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా భద్రతే ప్రామాణికంగా పోలీసులు చర్యలు చేపట్టారు. శ్రీ సుబ్రమణ్య స్వామి దేవస్థానంలో వేలాది భక్తులు పాల్గొనడంతో రద్దీకి అనుగుణంగా ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణ, ట్రాఫిక్ సూచనలతో ప్రశాంతంగా ముగిసేలా పోలీసుల కృషి చేసారు. పంపనూరు సమీపంలో అటవీ ప్రాంతం ఉండటంతో డ్రోన్లు ఎగురవేసి పరిస్థితులు సమీక్షిస్తూ భక్తుల, సందర్శకుల భద్రతపై కొనసాగిన పోలీసుల నిఘా వేశారు.

## పరమశివుడిని దర్శించుకోవడానికి వెళ్లే భక్తులకు
## ప్రశాంతంగా పట్టిసీమ లాంచీ ప్రయాణం.
## భక్తులకు సహాయ సహకారాలు అందిస్తున్న పెర్రి కాంట్రాక్టర్ ,సిబ్బంది.



కార్తీక మాసంలో పోలవరం మండలం పట్టిసీమ గోదావరి నది మధ్యలో కొలువైయున్న శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తులకు ప్రశాంతంగా సురక్షితంగా లాంచీ ప్రయాణం రాకపోకలు సాగేందుకు అధికారులు సూచనలలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పెర్రి కాంట్రాక్టర్ కాకిమళ్ల మణికంఠ సతీష్ తెలిపారు. సెలవు రోజు కావడంతో ఆదివారం ఆలయానికి వెళ్లే భక్తులు తాకిడి పెరిగింది. ఆలయానికి వెళ్లి భక్తులు లాంచీ ఎక్కేటప్పుడు దిగేటప్పుడు వృద్ధులకు చిన్న పిల్లలకు పెర్రి కాంట్రాక్టర్ ,పోలీస్ తమ చేతులను అందిస్తూ సురక్షితంగా లాంచీ పైకి ఎక్కిస్తున్నారు. ప్రతి ఒక్కరూ లైఫ్ జాకెట్లు ధరించాలని, క్యూలైన్లు పాటించాలని ఎప్పటికప్పుడు చూసిస్తున్నారు. భక్తులు ఎండ తాకిడికి ఇబ్బంది పడకుండా వేచి ఉండేందుకుటెంట్లు ఏర్పాటు చేశారు. మైక్ ఎనౌన్స్ చేస్తూ భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. విడతల వారీగా భక్తులను పంపిస్తూ తొక్కిసలాట జరక్కుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పోలవరం ఎస్సై పవన్ కుమార్ నిరంతర పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో లాంచి పై భక్తుల ప్రయాణం సజావుగా సాగుతుంది . కార్తీక్ సోమవారం లో వచ్చే మూడవ సోమవారం ఆలయానికి వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తులు రాకపోకలు సాగించేందుకు రెండు లాంచీలు ఏర్పాటు చేస్తున్నట్లు పెర్రి కాంట్రాక్టర్ మణికంఠ తెలిపారు.

# ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల జారీ - పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో హర్షం.



ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు బదిలీ సమస్యకు పరిష్కారం... కొత్త చిరునామాలతో జాబ్ కార్డులు జారీతో పోలవరం నిర్వాసితుల కుటుంబాల్లో సంతోషం... "ఉపాధి" కల్పించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు నిర్వాసితుల ధన్యవాదాలు.పోలవరం ప్రాజెక్ట్ కారణంగా ముంపు మండలాల నుంచి పునరావాసం కోసం నిర్మించిన ఆర్ అండ్ ఆర్ కాలనీలు, ఇతర ప్రాంతాలకు తరలివెళ్లిన నిర్వాసిత గ్రామాల ప్రజలకు ఉపశమనం లభించింది. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషి ఫలితంగా పునరావాస కాలనీలకు మారిన కుటుంబాలకు కొత్త చిరునామాలతో జాబ్ కార్డులు అందించారు. .. పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల పర్యటనలో భాగంగా ఇటీవల జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి ప్రాంతాల్లో పర్యటించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వద్ద పలువురు నిర్వాసితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పాత గ్రామాల్లో తమకు ఉపాధి హామీ జాబ్ కార్డులు ఉన్నప్పటికీ, కొత్తగా ఏర్పాటు చేసిన కాలనీలకు అవి బదిలీ జరగకపోవడంతో పనులు దొరకక తాము పడుతున్న ఇబ్బందులు వివరించారు.?.. తక్షణం స్పందించిన ఎంపీ మహేష్ కుమార్ జిల్లా పరిషత్ సీఈవోతో పాటు సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. నిర్వాసితులు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకే జాబ్ కార్డులు మంజూరు అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆధికారులకు చెప్పటమే కాకుండా, సమస్య పరిష్కారం అయ్యేవరకూ నిరంతరం పట్టువదలని విక్రమార్కుడులా కృషి చేయడంతో జాబ్ కార్డుల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పునరావాస కాలనీల్లో ఉంటున్న ఉపాధి హామీ కార్మికులకు తాజాగా కొత్త చిరునామాలతో అధికారులు జాబ్ కార్డులు అందించారు. ఉపాధి హామీ పథకం జాబ్ కార్డుల విషయంలోగానీ, పరిహారం విషయంలోగానీ, పునరావాస సౌకర్యాల విషయంలోగానీ, తమ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, తమకు న్యాయం చేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు ఈ సందర్భంగా నిర్వాసిత కాలనీల్లో ఉంటున్న కుటుంబాలవారు కృతజ్ఞతలు తెలిపారు. పోలవరం ప్రాజెక్టుకోసం సొంత ఊళ్ళు వదిలి, కొత్తగా నిర్మించిన కాలనీలకు వచ్చిన తాము, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డులు కొత్త చిరునామాకు మారకపోవడంతో పనులు చేసుకోలేక, ఉపాధి దొరక్క తీవ్ర ఇబ్బందులు పడ్డామని, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృషితో ఇప్పుడు కొత్త జాబ్ కార్డులు వచ్చాయని, ఎంపీ మేలు మర్చిపోలేమని, ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటామని చెప్పారు.



## నేడు కలెక్టరేట్ లో
## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం.

జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్



అనంతపురం నేడు కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# పార్కింగ్ కు అడ్డాగా ఆర్ఐఓ కార్యాలయం
# పర్యవేక్షణ లేకుండా.. పర్యవేక్షణాధికారి కార్యాలయం ఎలా.?




ఇంటర్మీడియట్ విద్యా మండలి పర్యవేక్షణ అధికారి ( ఆర్ఐఓ ) కార్యాలయంలో ఈ దినం ప్రతి దినం పార్కింగ్ కు అడ్డాగా మారింది. కార్యాలయంలోనూ నిబంధనలకు తూట్లు.. ఆర్ఐఓ ఉద్యోగ పర్యవేక్షణలో డొల్లతనం ప్రతి అంశం లోను దైవదర్శనంగా మారుతున్నా ఉన్నతాధికారులు సినిమా పక్కిలో ఉద్యోగులు, పలుగుబడికి కొమ్ముకాసే వైఖరిని చూపుతున్నారన్న వాటిలో అతిశయోక్తి లేదు. కార్యాలయ పని గంటలు మోగినా కనీసం ఉండాల్సిన సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో ఉండడం లేదు.



ఇంటర్మీడియట్ విద్యా మండలి పర్యవేక్షణ కు జిల్లా కార్యాలయం అయినా మధ్యాహ్న భోజన సమయంలో 1 గం" తాళాలు వేస్తే వారికి ఇష్టం వచ్చినప్పుడు కార్యాలయానికి వస్తున్నారు. ముఖ్యంగా జిల్లా లో గల ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పోటీపడి ఏ కళాశాల నిబంధనల ప్రకారం నడుస్తున్నాయో చూపించమని, ఆర్ఐఓ, ఏ కళాశాల పై చర్యలు తీసుకుంటున్నారని హాస్యాస్పదంగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కళాశాలలు ఎక్కువ శాతం నిబంధనలకు విరుద్ధంగా, నిబంధనలను అతిక్రమిస్తూ ఉన్నా, వేటి పైనా పర్యవేక్షణ చేసి చూపుతున్న పాపాన ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు జిల్లా యంత్రాంగం నోచుకోవడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## పోతునూరు లో వన సమారాధన కార్యక్రమం ఘనంగా జరిగింది.



దెందులూరు యాదవులు విద్యా, వైద్య రాజకీయ అన్ని రంగాల్లో ముందుండాలని యాదవ సంఘం జిల్లా నాయకులు పోతునూరు గ్రామానికి చెందిన నున్న లక్ష్మణ్, తలారి రామకృష్ణ అన్నారు. పోతునూరు గ్రామంలో యశోద కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా సంప్రదాయపద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉసిరి చెట్టు వద్ద సామూహిక వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యశోద కృష్ణ యాదవ సంఘం సభ్యులు డొక్కు వెంకటేశ్వరరావు, నాగనబోయిన ఉయ్యూరు, అలియాస్ రాంబాబు, కొప్పుల చినబాబు, రావు, బట్రాజు వెంకటరెడ్డి, చేబోయిన రాంబాబు, బోయిన నాగన్న, బుర్ల శ్రీనివాసరావు, నున్న రమేష్, బోయిన నాగభూషణం యాదవ సంఘం నాయకులు పెద్ద ఎత్తున కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు.

## ఈ కేవైసీ తప్పనిసరి.. ఏపీవో హేమచంద్ర....

ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఫీల్డ్ అసిస్టెంట్ ల దగ్గరకు వెళ్లి



ఈ కేవైసీ చేయించుకోవాలని ఉపాధి హామీ పథకం అడిషనల్ ప్రోగ్రాం అధికారి హేమచంద్ర పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ .. జాబ్ కార్డులు కలిగి ఉన్నవారు ఉపాధి హామీ పథకం కార్యానికి వచ్చి జాబ్ కార్డులు యాక్టివ్ గా ఉన్నాయా లేదా చెక్ చేసుకోవాలి అన్నారు. అలాగే జాబ్ కార్డు కలిగిన వారు తప్పకుండా ఈ కేవైసీ నమోదు చేయించుకోవాలన్నారు. అలా ఈ కేవైసీ చేయించుకొని పక్షంలో భవిష్యత్తులో ఉపాధి హామీ పని చేయడానికి అనర్హులుగా పేర్కొనబడతారన్నారు. నవంబర్ ఆఖరి వరకు పనులను గుర్తించే కార్యక్రమాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లకు మేటీలకు ఇదివరకే చెప్పడం జరిగింది అన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసిన వెంటనే ఉపాధి హామీ పనులను చేపట్టి ఆరులైన వారందరికీ పనులు కల్పిస్తామన్నారు. కావున ఎవ్వరు వలస వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం... రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న..

. సీఐ పులిశేఖర్..



రౌడీషీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలని పత్తికొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులిశేఖర్ అన్నారు. ఆదివారం తుగ్గలి పోలీస్ స్టేషన్ ఆవరణములో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పులి శేఖర్ మాట్లాడుతూ గ్రామాలలో రౌడీషీటర్లు గొడవలు ఘర్షణలు సృష్టిస్తే వారిపై కేసుల మీద కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.అందుకు రౌడీషీటర్లు మంచి ప్రవర్తనతో మెలగాల న్నారు. మంచి ప్రవర్తన కలిగి ఉంటే రౌడీ షీటర్లను తొలగించడానికి ఆస్కారం ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్క రౌడీ షీటర్లు మంచి ప్రవర్తనతో ఉండాలని వారిని హెచ్చరించారు. ఇలాగే కొనసాగితే జీవితాంతం రౌడీషీటర్లుగానే ఉండాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాల నరసింహులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## దశ దినకర్మలో మాదాసు మాదమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జగ్గారి భగవంత రెడ్డి,



చిన్నంబావి, :చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన మాదాసు వెంకన్న గౌడ్,(రిటైర్డ్ టీచర్) (అమ్మ) మాదమ్మ ఇటీవల మరణించడం జరిగింది. ఆదివారం నాడు జగ్గారి భగవంతు రెడ్డి, ఎస్ శ్రీనివాసులు, శివరాముడు, తో కలిసి పెద్దమారూర్ గ్రామంలో జరిగిన దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని మాదాసు మాదమ్మ చిత్ర పటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు అదే విధంగా రిటైర్డ్ టీచర్ వెంకన్న గౌడ్కు ధైర్యం కలిపిస్తూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గారి భగవంతు రెడ్డి, ఆర్.ఎం.పి డాక్టర్ సింగరాజుల సురేష్, శ్రీనివాసులు, అనుకలి శివరాముడు, ఉషన్ రెడ్డి, బి శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాయల్ పెయింటర్స్ ఆర్థిక సహాయం



రాజాపేట మండల కమిటీ రాయల్ పెయింటర్స్ యూనియన్ ఇటీవల మరణించినటువంటి కుర్రారం గ్రామానికి చెందినటువంటి మాచర్ల వెంకటేష్ దశదినకర్మకు 13000 వేల రూపాయలు ఆర్థిక సాయం రాయల్ పెయింటర్స్ కుటుంబ సభ్యులు అందించడం జరిగింది.

## సమాజంలో చైతన్యం కలిగించేవే రచనలు



డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ అపురూప అమెరికా పుస్తకావిష్కరణ రచయిత లక్ష్మీనారాయణ పలువురు అభినందన యాదగిరిగుట్టజిసమాజంలో రచనలు చైతన్య కలిగించే విధంగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ రచించిన అపురూప అమరిక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్ ఎస్ కే ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభకు హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలోని మంచి చెడులను ఎప్పటికప్పుడు రచనలను రచనలు ఎత్తిచూపాలని అన్నారు రచయితలపై ఎంత గురుతరమైన బాధ్యత ఉందని సమాజాన్ని మంచి వైపుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ గేయ రచయితగా వ్యాస రచయితగా అనేక అద్భుతమైన రచనలు చేస్తున్నారని అన్నారు అపురూప అమెరికానే పుస్తకం ద్వారా అమెరికాలోని అనేక అంశాలను ఆయన వివరించారని అన్నారు మానవ సంబంధాలతో పాటు అమెరికాలో ఉండేటటువంటి అనేక కోణాలను ఆయన స్పృశించారని అన్నారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కస్తూరి లక్ష్మీనారాయణ రచన వ్యాసాన్ని అభినందించారు . లక్ష్మీనారాయణ కుమారులు కూతురు కూడా ఆయన అడుగుజాడల్లో ముందుకు నడుస్తూ వస్తున్నారని అన్నారు. వీరి కుటుంబంలో ఎక్కువ మంది డాక్టర్లు ఉన్నారని ఇటు వైద్యులుగా సమాజసేవకులుగా ఎంతో అద్భుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు తండ్రి మాటను అనుసరిస్తూ వారి పిల్లలు కూడా ఇదే రకంగా అనేక రకాల సేవా కార్యక్రమాల్లో ముందుకు కొనసాగడం తండ్రికి తగ్గ పిల్లలు అనిపించుకోవడం చాలా మంచి విషయమని అన్నారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఇటు వైద్యరంగంలో సేవలందించడంతోపాటు సాయితేరంగంలో కూడా ముందుకు కొనసాగుతున్నారని అన్నారు అందరి అభిమానంతో ఆదరణతో తాను రచయితగా మున్ముందు మరిన్ని రచనలు చేసేందుకు కృషి చేస్తున్నాడని తెలిపారు. ఈ సందర్భంగా రచయిత లక్ష్మీనారాయణ తన పుస్తకాన్ని దేవసాని సుదర్శనం వజ్రమ్మ దంపతులకు అంకితం ఇచ్చారు ఈ సందర్భంగా రచయితను పలువురు సాహితీవేత్తలు స్థానికులు వివిధ రంగాల ప్రముఖులు శాలువాలతో సత్కరించి అభినందించారు. డాక్టర్ డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ ను ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాలతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్,డాక్టర్ సుచేత మైథిలి ,నరసింహారావు, ఆచార్య మసన చెన్నప్ప, డాక్టర్ పాండాల మహేశ్వర్ డాక్టర్ అంబటి చెన్న కృష్ణయ్య కె రామచంద్రారెడ్డి వాకిటి రాంరెడ్డి గజేంద్ర సుదర్శన్ నక్క శ్రీనివాస్ సోమ సీతారాములు రాచర్ల సత్యనారాయణ సోకం వేమన కృష్ణ,పలువురు సాహితి ప్రియులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
తెలంగాణ
సోమవారం - 10 - నవంబర్ - 2025

# సి.ఎస్. విట్టల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో రిపోర్టర్లకు అవమానం

**ఆహ్వానించి, వెళ్లగొట్టిన నిర్వాహకులు**

**మీకు పని లేదా?”  ఈవెంట్ ఇంచార్జ్  దురుసు మాటలు**

**అనుమతులు లేకుండానే జాతీయ స్థాయి టోర్నమెంట్ భద్రతపై ప్రశ్నలు**






చేవెళ్ల నియోజకవర్గం )శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మండలంలోని ప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న సి.ఎస్. విట్టల్ ఫామ్ హౌస్‌లో సి.ఎస్. విట్టల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌లో స్థానిక మీడియా ప్రతినిధులు ఘోర అవమానానికి గురయ్యారు. క్రీడా కార్యక్రమానికి వార్తావిషయ కవరేజ్ ఇవ్వాలని స్వయంగా ఆహ్వానించిన నిర్వాహకులు, ఆహ్వానాన్ని మన్నించి అక్కడికి చేరుకున్న పాత్రికేయులను అవమానకరంగా ప్రవర్తించి బయటకు పంపించినట్లు సమాచారం. ఈవెంట్ ఇన్‌ఛార్జ్ పాత్రికేయులతో “మీకు పని లేదా..? భోజనం చేయడానికి వస్తారా..?” అంటూ మాటల దురుసుగా మాట్లాడినట్టు అక్కడ ఉన్న సాక్షులు తెలిపారు. ఈ ఘటనపై రిపోర్టర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు సమాచారం అందించే పాత్రికేయులను ఇలాగే అవమానించడం పట్ల స్థానిక ప్రజలు, క్రీడాభిమానులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద స్థాయిలో జరుగుతున్న ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు అవసరమైన అధికారిక అనుమతులూ లేవన్న వార్తలు వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా, పోలీస్ పర్మిషన్ లేకుండానే వందలాది జట్లతో కార్యక్రమం నిర్వహించడం, ఒక చిన్న ఫామ్ హౌస్‌లో వేలాది మంది చేరడం భద్రత పరంగా తీవ్రమైన లోపమని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ ఘటన నేపథ్యంలో పాత్రికేయుల సంఘాలు స్పందించే అవకాశం ఉందని, రిపోర్టర్లను అవమానించిన నిర్వాహకులపై దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసే అవకాశముంది. ప్రజాస్వామ్యంలో మీడియా గౌరవాన్ని కాపాడాల్సిన సమయమిదని అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ పడిపూజలో  ఇంజ మహేష్ మాదిగ



) తెలంగాణ రాష్ట్ర, ఆర్టిఐ కమిషనర్ శ్రీ బోర్ రెడ్డి అయోధ్య రెడ్డి నివాసం యాదాద్రి భువనగిరి జిల్లా , తుర్కపల్లి మండలం కేంద్రంలో, మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజ మహేష్ మాదిగ, పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో,జోగులాంబ పీఠాధిపతి.. శ్రీ భవానంద్ స్వామీజీ, శ్రీను గురుస్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# రేణికుంట  గ్రామంలో బర్ల పెంటయ్య  పురుగుల మందు తాగి ఆత్మహత్య

)రాజాపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన బర్ల కవిత తన భర్త బర్ల పెంటయ్య తండ్రి: ఎల్లయ్య, వయసు 42 సంవత్సరాలు,కులం ఎస్సీ ,వృతి:కూలి. ఇద్దరు తమ గ్రామస్థుడు అయిన బోల్లా రాఘవ రెడ్డి పౌల్ట్రీ ఫామ్‌లో పనిచేస్తున్నారు.. తేది:06.11.2023న, రాత్రి 10:00 గంటల సమయం లో బర్ల కవిత భర్త పెంటయ్య మద్యం సేవించి,తగిన మైకం లో తన తల్లి ఇంటికి వెళ్తుండగా కవిత తాగిన స్థితిలో ఉండటంతో అతడిని వెళ్ళకుండ ఆపింది దానితో పెంటయ్య కవిత తో గొడవపడి కోళ్ల ఫామ్ వెనుక వైపుకు వెళ్లి, తెలియని పురుగుమందును త్రాగి ఇంటికి వచ్చి అతని బార్య కవిత కు నేను పురుగుమందును త్రాగిన అని చెప్పగా అతని పెద్ద కుమారుడు పరుశరాములు తన తండ్రిని పురుగుమందు ఎక్కడ తెచ్చాడో, ఎందుకు తాగాడో అడిగాడు. దానికి సమాధానంగా,పెంటయ్య కుటుంబ ఒత్తిళ్లను తట్టుకోలేకపోతున్నానని, జీవితంపై విరక్తి చెంది పురుగుమందును త్రాగాను అని చెప్పాడు. వెంటనే అతన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు మరియు వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతు 08.11.2023న 15:50 గంటలకు, భర్త బర్ల పెంటయ్య మరణించినట్లు డాక్టర్ ప్రకటించారు.మృతుని బార్య కవిత పిర్యాదు మేరకు రాజాపేట ఎస్ ఐ ఎస్.అనిల్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టినారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఏర్పాటు చేసి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తా లో హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైడయ్య, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం ఆదేశాల మేరకు ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రజల హక్కుల పరిరక్షణ, పారదర్శక పాలన కోసం కమిటీ నిరంతరం కృషి చేసిందన్నారు. అవినీతి,




లంచగొండితనం నిర్మూలించేందుకు పోరాడుతున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామని అన్నారు.ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారం చూపే సదుద్దేశంతో పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమా శంకర్,హుజరాబాద్ మండల అధ్యక్షుడు పల్లె సతీష్, కార్యదర్శి రేగళ్ల వినయ్ చందర్, జమ్మికుంట అధ్యక్షుడు నేదురు కుమారస్వామి,ఉపాధ్యక్షులు గోవింద సతీష్, ప్రధాన కార్యదర్శి అక్క పెల్లి నవీన్ కుమార్, దాట్ల దుర్గాప్రసాద్,ఎండి ముస్తఫా, ఇల్లందకుంట అధ్యక్షుడు ఏరుకొండ శ్రీనివాస్, వీణవంక అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య, పర్లపల్లి సురేష్, ఆవుల రమేష్, కరుణాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

## పేద విద్యార్థులకు డాక్టర్ విద్యను దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం...

కోటి సంతకాలతో ప్రైవేటీకరణకు, స్వస్తి పలుకుదాం.

కర్నూలు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్...



డాక్టర్ కావాలన్న పేదవాడి కలను సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఛిద్రం చేస్తోందని వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు , జిట్టా నగేష్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ వ్యవస్థలకు అప్పగించకూడదు అంటూ రచ్చబండ,కోటి సంతకాల లో అద్భుత స్పందన. వచ్చిందన్నారు. యువత, విద్యార్థులు, మేధావులు అందరూ కలిసికట్టుగా ప్ర భుత్వ మెడికల్ కళాశాలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ రోజు రాష్ట్రంలో 18 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు ఉంటే అందులో 12 ప్రైవేట్ మెడికల్ కళాశాలలు చంద్రబాబు పాలనలోనే అనుమతులు వచ్చాయని గుర్తు చేశారు. గతంలో ప్రైవేట్ మెడికల్ కళాశాలలను ప్రోత్స హించిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రభుత్వ మెడికల్ కళాశా లలను ప్రైవేటు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలన్న లక్ష్యంతో పాటు ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందించాలని భావించి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో 17 కొత్త ప్రభుత్వ మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. గత ఎన్నికలకు ముందు ఎక్కడకు వెళ్లినా తనకు 40 ఏళ్ల అనుభవం ఉందని, దేశంలోనే సీనియర్‌నేతను.. సంపద సృష్టి ఎలా చేయాలో తెలిసని చంద్రబాబు ప్రచారం చేశారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక సంపద సృష్టి ఏమో గానీ 16 నెలల్లోనే రూ.2 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారన్నారు. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయో కూడా తెలియని పరిస్థితి ఉందన్నారు. సమావేశంలో, వైసిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులకార్తీక వన సమారాధన కార్యక్రమంలో లక్కీ డిప్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం..



పోలవరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కచేరి దగ్గర ఉన్న వినోద్ మామిడి తోటలో ఆదివారం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆటలు పాటలు పలు సంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. అనంతరం లక్కీ డిప్ విజేతలకు బహుమతులు వర్తక సంఘం ప్రెసిడెంట్ నాలం గాంధీ , పోలవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాబు , రామ్ జగన్మోహన్ రావు గారు సింహాద్రి ప్రసాద్ , సెక్రెటరీ మద్దు నగేష్, చెక్క వీర వెంకటేశ్వరరావు చేతుల మీదగా లక్కీ డిప్ విజేతలకు బహుమతులు అందజేశారు. లేడీస్ గేమ్స్ విజేతలకు శ్రీవల్లి సుధా బహుమతులు అందజేశారు. పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు వైవి రాజా, మద్ది సుబ్రమణ్యం , గోవింద రాజన్, మండవల్లి బాబ్జి , ఎక్కి శెట్టి జయప్రకాష్, నారాయణ తదితరు లు పాల్గొని ఈ వన సమారాధన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మదీనా మసీదు ప్రారంభోత్సవం లో పాల్గొన్న : ఆలూరు సాంబశివారెడ్డి




శింగనమల మండలం ఈస్ట్ నరసాపురంలో నూతనంగా నిర్మించిన మదీన మసీదు ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొన్నారు.మత పెద్దలతో పాటు స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరామి రెడ్డి, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గౌరీ (గవర) సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన సమారాధన మహోత్సవం




మండలంలోని అరట్లకోట గ్రామంలోని శ్రీ ఓరుగుంటాలమ్మ గుడి సమీపంలో గల మలిపెద్ది సూర్యారావు తోటలో ఆదివారం శ్రీ గౌరీ (గవర) సేవా సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సంధర్భంగా గణపతి పూజ, గౌరి దేవి పూజ నిర్వహించారు. ఆటలు, పాటల పోటీలు, విందు జరిగింది. వినోద కార్యక్రమాలు, జల్దీపై, కుర్చీ ఆటలు నిర్వహించి ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైన గవర విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహకాలు, మెమెంటోలు బహూకరించారు. పెద్దలు, నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్తీక వన సమారాధన మహోత్సవం ఆద్యంతం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వన భోజన కమిటీ ఛైర్మన్ వెలగా సూరి అప్పారావు, వైస్ ఛైర్మన్ దాడి పెదబాబు, సలహాదారులు దాడి తాతారావు, యల్లపు నూకరాజు, అడారి నూకరాజు, వేగి గోవిందరాజులు (గోపి), బుద్దా సత్యనారాయణ, చిలపరిశెట్టి సత్యనారాయణ, వేగి కొండయ్య నాయుడు, చదరం శ్రీను, బొడ్డేటి సూరిబాబు, దాడి సతీష్ , టెక్కలి రామకృష్ణ , రాపేటి గోవిందరావు, యల్లపు సూరిబాబు, యల్లపు భద్రం, అతికంశెట్టి నరసింహమూర్తి, యల్లపు తాతాజీ, యల్లపు తాతారావు, వేగి మహేష్ , యల్లపు నాగేశ్వరరావు, యల్లపు అప్పన్న, యల్లపు శ్రీనివాసరావు, భీమిశెట్టి సాయిబాబా, టెక్కలి శ్రీహరి, యల్లపు గణేష్ , సూరిశెట్టి అచ్చారావు, సూరిశెట్టి సత్య మణి కంఠ, ప్రెసిడెంట్ యల్లపు వెంకట సతీష్ ,సెక్రటరీ వెలగా వెంకటరమణ, ట్రెజరర్ కర్రి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ కమ్మ కార్తీక మాసం వనభోజనాల.కార్యక్రమంలో పాల్గొన్న.

తుగ్గలి తెదేపా ఉప అధ్యక్షుడు వెంకట్ రామ్ చౌదరి...



పత్తికొండలో ఏర్పాటుచేసిన కాకతీయ కమ్మ కార్తీక మాసం వన భోజనాల కార్యక్రమంలో తుగ్గలి తెదేపా ఉపాధ్యక్షుడు వెంకట్రామ్ చౌదరి. పాల్గొన్నామని తెలిపారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చిన కాకతీయ కమ్మ సామాజిక వర్గం మిత్రులతో,బంధువులతో కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బెజవాడ వెంకటరావు, వైకుంఠం మల్లికార్జున చౌదరి,కలవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన కాకతీయ కమ్మ సామాజిక వర్గం బంధుమిత్రులు పాల్గొన్నారు.?

# చంద్రబాబు విజన్.. సమర్థతవల్లే ఏపీలో పారిశ్రామిక విప్లవం, ప్రజలకు అభివృద్ధి ఫలాలు : మాజీమంత్రి ప్రత్తిపాటి



ప్రభుత్వ రాయితీలు.. ప్రోత్సాహకాలతో పాటు, గతంలో పరిశ్రమల్ని తరిమేసిన రాజకీయ భూతం మరలా రాదన్న ముఖ్యమంత్రి భరోసా పారిశ్రామికవేత్తల్ని ధైర్యంగా రాష్టం వైపు ముందడుగు వేయిస్తోంది : ప్రత్తిపాటి 410 ఒప్పందాలు.. రూ.9.8 లక్షల పెట్టుబడులతో విశాఖ భాగస్వామ్య సదస్సు సాక్షిగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించనుంది. : ప్రత్తిపాటి“ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా పెట్టుబడుల ఆకర్షణే ధ్యేయంగా ప్రపంచాన్ని చుట్టేస్తున్నారు. ఆయా దేశాల్లోని అవకాశాలు. వనరుల సద్వినియోగంతో ఏపీని ప్రపంచంలో మేటిగా నిలపడానికి విశేష కృషి చేస్తున్నారు. పాలకులు సమర్థులైతే ప్రజల ముంగిటకే అభివృద్ధి ఫలాలు చేరతాయనడానికి ప్రత్యక్ష నిదర్శనం ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు ఆయన విజన్..సమర్థత.. నాయకత్వ పటిమకు ఐటీ, విద్యాశాఖలమంత్రి నారా లోకేశ్ పట్టుదల, పనితీరు తోడై రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవానికి బీజం వేశాయనే చెప్పాలి. పెట్టుబడుల సాధనే ధ్యేయంగా ప్రపంచాన్ని చుట్టేస్తున్న వారి ధృడ సంకల్పం.. ఏపీని దేశానికే తలమానికంగా అన్నిరంగాల్లో మేటిగా నిలుపుతోంది. సుదీర్ఘ సముద్రతీరం.. మానవనైపుణ్యాలు.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ పాలసీ.. కూటమిప్రభుత్వ సత్వర స్పందన పారిశ్రామికవేత్తల ఆకర్షణకు విశేష కృషి చేస్తున్నాయి.తెలంగాణ సంస్థ ప్రీమియర్ ఎనర్జీ రూ.6వేల కోట్లు... కుప్పం కేంద్రంగా రూ.2,203 కోట్ల పెట్టుబడులు ఆకర్షణ...రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో కీలక అధ్యాయంగా మారనుంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు.. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ప్రారంభంతో ఏపీ వినూత్న ఆవిష్కరణల కేంద్రంగా నిలవనుందిముఖ్యమంత్రి భరోసా.. ప్రభుత్వ రాయితీలు, ప్రోత్సాహకాలే పారిశ్రామికవేత్తల్ని విశేషంగా ఆకర్షిస్తున్నాయిసుస్థిర ఆర్థికాభివృద్ధి, మేలైన ఉపాధికల్పనకు ఊతమిచ్చేలా కూటమి ప్రభుత్వం పారిశ్రామిక, అనుబంధ రంగాలను బలోపేతం చేస్తోంది. 14, 15 తేదీల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న విశాఖ భాగస్వామ్య సదస్సు ప్రపంచ పారిశ్రామిక రంగాన్ని ఏపీవైపు చూసేలా చేయనుంది. 410 ఒప్పందాలు.. రూ.9.8 లక్షల పెట్టుబడులతో సదస్సు సాక్షిగా నవ్యాంధ్రప్రదేశ్ పేరు ప్రపంచవ్యాప్తంగా ప్రతిధ్వనించనుంది. ప్రభుత్వంతో ఇప్పటికే జరిగిన పలు ఒప్పందాలకు తోడు..సదస్సులో మరిన్ని కార్యరూపం దాల్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలనుకునేవారికి ముఖ్యమంత్రి ప్రకటించిన బంపర్ ఆఫర్లు ఇందుకు ఎంతో మేలు చేస్తున్నాయి. పారిశ్రామిక రాయితీలతో పాటు, వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులకు అధిక ప్రోత్సాహకాలు గతంలో రాష్ట్రాన్ని పట్టి పీడించి, పరిశ్రమల్ని తరిమేసిన రాజకీయ భూతం మరలా రాదన్న సీఎం భరోసా ప్రపంచ టెక్ దిగ్గజాలు, పారిశ్రామకవేత్తల్ని ఏపీవైపు అడుగులు వేయిస్తున్నాయి. అసమర్థులు గనుకే చేపలు, మాంసం, కూరగాయల దుకాణాల్నే పరిశ్రమలుగా ప్రచారం చేసుకున్నారుపెట్టుబడులు సాధించలేని అసమర్థులు గనుకే గత పాలకులు చేపలు, మాంసం, కూరగాయల దుకాణాల్నే గొప్ప పరిశ్రమలుగా ప్రచారం చేసుకున్నారు. ప్రతిష్టాత్మక దావోస్ సదస్సులో ఫేక్ ఒప్పందాలు, కోడి..గుడ్డు కథలతో రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేశారు. గంజాయి తదితర మాదకద్రవ్యాలకు రాష్ట్రాన్ని కేరాఫ్ గా మార్చి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు ప్రతిష్టల్ని బజారుకీడ్చారు. ప్రజలకు తలవంపులు మిగిల్చి... మేథాసంపత్తికి మారుపేరైన రాష్ట్ర యువత బంగారు భవిష్యత్ ను నిర్వీర్యం చేశారు.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

లోకల్ గైడ్ తెలంగాణ
సోమవారం -10- నవంబర్,- 2025

## 10, 11 తేదీలలో వేతనంతో కూడిన సెలవులు : జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ మల్కాజిగిరి, జిల్లా (ప్రతినిధి) నవంబర్ 9 లోకల్ గైడ్:-జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బై ఎలక్షన్ నిర్వహణ నేపథ్యంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లాలోని బాలానగర్ మండలంలో పోలింగ్ నిర్వహిస్తున్న బూత్‌ల కేంద్రాల ఆఫీసులకు, సంస్థలకు ఈ నెల 10, 11 తేదీలలో వేతనంతో కూడిన సెలవు ఇచ్చిన ట్లు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

## పద్మశాలి సంఘం కార్తిక మాస వనభోజనాలు పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో ఎర్రగట్టు గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో నిర్వహించిన కార్తిక మాస వనభోజనాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందకట్ల స్వామి హాజరు కాగా వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు,తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్,తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి వేముల సదానందం నేత,వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు ఆడెపు రవిందర్,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు,వరంగల్ వాయిస్ డిజిటల్ ఈవెనింగ్ ఎడిషన్ ఎడిటర్ గడ్డం కేశవమూర్తి,మీడియా కన్వీనర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ 'ముస్లిం' వ్యాఖ్యలపై మండిపడ్డ రాజ్నాథ్ సింగ్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దేశ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల రేవంత్ మాట్లాడుతూ "కాంగ్రెస్ అంటే ముస్లింలు, ముస్లింలంటే కాంగ్రెస్" అని చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయ వ్యవస్థకు మచ్చపెట్టే విధంగా ఉన్నాయని రాజ్‌నాథ్ మండిపడ్డారు."ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత తక్కువ స్థాయికి దిగజారడం విచారకరం. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు మతరాజకీయాలను ప్రోత్సహిస్తూ, సమాజంలో విభేదాలు రేకెత్తిస్తోంది" అని ఆయన విమర్శించారు.: జూబ్లీహిల్స్ ఫలితం ఏంటో తెలిసే %ఖజ=% ప్రచారం చేయలేదు - సీఎం రేవంత్‌రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, రాజకీయ లాభాల కోసం మతాన్ని ఉపయోగించడం దేశ సమైక్యతకు ప్రమాదకరమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులను రెచ్చగొట్టి ఓట్లు సాధించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. "దేశ ప్రజలు ఇప్పుడు బాగా ఆలోచించాలి. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో కలహాలు రేపే అవకాశం ఉంది. దేశ ఐక్యతను దెబ్బతీసే రాజకీయాల కంటే అభివృద్ధి రాజకీయాలు అవసరం" అని ఆయన హితవు పలికారు.అలాగే, దేశంలో స్థిరత్వం, అభివృద్ధి, భద్రతను కాపాడగలిగేది %చీణాూ% ప్రభుత్వమని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. "మేము ప్రతి మతాన్ని గౌరవిస్తాం. కానీ ఎవరి మతాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించం. దేశం మొత్తాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి మన దగ్గరే ఉంది" అని అన్నారు. రేవంత్ వ్యాఖ్యలపై ప్రజలు సరిగా స్పందించి, నిజమైన అభివృద్ధిని కోరుకునే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

## త్వరలోనే వృద్ధులకు రూ. 4వేలు, మహిళలకు రూ. 2500శుభవార్త!

తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో పడింది. అయితే ఇప్పటికే అనేక పథకాలను అమలులో తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న తెలంగాణ ప్రభుత్వం, మరో రెండు హామీలను నెరవేర్చడానికి సమాయత్తమవుతున్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు.

వృద్ధులకు, మహిళలకు శుభవార్త చెప్పిన జగ్గారెడ్డి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులకు నాలుగు వేల రూపాయల పింఛన్, మహిళలకు 2,500 రూపాయల ఆర్థిక సహాయం పథకాలు అమలు చేసేందుకు త్వరలోనే ముహూర్తం ఖరారు అవుతుందని ఆయన సంతోషకరమైన విషయాన్ని తెలిపారు. ఈ హామీలను అమలు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి గట్టిగానే కసరత్తు చేస్తున్నారని, త్వరలోనే ఈ పథకాలు అమలులోకి వస్తాయని ఆయన అన్నారు.

రేవంత్ రెడ్డి ఆ పనిలో ఉన్నాడు

జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో ఈ హామీల అమలు గురించి ప్రజలు అడుగుతున్నారని పేర్కొన్న జగ్గారెడ్డి, కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి బడ్జెట్ ను సమకూర్చుకునే పనిలో ఉన్నాడని పేర్కొన్నారు. ఇప్పటికే ఒక్కొక్క హామీని అమలు చేస్తూ వస్తున్నామని, ప్రజలు మరికొంత ఓపికతో నిరీక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ళ సమయం ఉంది

రాష్ట్ర బడ్జెట్ పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రజలందరికీ తెలుసని, కనుక కాస్త సంయమనంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉందని, మిగిలిన హామీలను కూడా అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపైన మాట్లాడిన ఆయన జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు.

నవీన్ యాదవ్ గెలిస్తే జరిగేదిదే

అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ ను గెలిపిస్తే ముఖ్యమంత్రి ద్వారా భారీగా నిధులు తెచ్చి అవసరమైన పనులు చేయడానికి ఉంటుందని పేర్కొన్నారు ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, ప్రతిపక్ష నేత గెలిస్తే అభివృద్ధికి అవకాశాలు తక్కువగా ఉంటాయని పేర్కొన్నారు. నవీన్ యాదవ్ ని గెలిపిస్తే జూబ్లీహిల్స్ అభివృద్ధి బాధ్యత తన తీసుకుంటానన్నారు.

కేసీఆర్ పిలిస్తే వెళ్తా.. వాళ్లకు కవిత షాక్!

మాట నిలబెట్టుకుంటాం

రాబోయే ఐదేళ్లు కూడా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే అవకాశం ఇస్తారన్న విశ్వాసం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను తప్పక నిలబెట్టుకుంటా మని, ప్రభుత్వానికి ఇంకా మూడేళ్ల సమయం ఉందని, మిగిలిన హామీలను కూడా కచ్చితంగా నెరవేరుస్తామని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# : బీసీలకు రాజాధికారం రాకుండా అగ్రకులాలు కుట్రలు పనుతున్నారు

బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కే .హనుమంతు ముదిరాజ్.

42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పరిగిలో లక్ష మందితో బీసీల సమావేశం నిర్వహిస్తాం..

పరిగిలో బిసి బీసీ సంఘాల నాయకులకులతో రౌండ్ టేబుల్ సమావేశం.

రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల ముఖ్యనాయకులు.

ఈనెల 16 న మరోసారి బీసీ సంఘాల ముఖ్య నేతలతో సమావేశం.

42% బీసీ రిజర్వేషన్ల సాధనకు త్వరలో కార్యాచరణ కొరకు నిర్ణయం ప్రకటిస్తాం.



లోకల్ గైడ్, పరిగి.: బీసీలకు పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధంగా 42% శాతం రిజర్వేషన్ లను కల్పించాలని బిసి సంఘాల ముఖ్య నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఆదివారం పరిగి పట్టణ పరిధిలోని డాక్టర్ జగన్మోహన్ స్కూల్ ఆవరణలో నియోజకవర్గంలోని బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమం సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్ ,బీసీ నాయకులు డాక్టర్ జగన్మోహన్ ముదిరాజ్, బీసీ ఐక్య వేదిక జేఏసీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్,అడ్వకేట్ ఆనంద్ గౌడ్ ,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ లాల్ కృష్ణ ప్రసాద్, తదితర బీసీ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ లందరూ కూడా ఐక్యం కావాల్సిన అవసరం వచ్చిందని బీసీలందరూ 42 శాతం బీసీ రిజర్వేషన్ తో పాటు చట్టసభల్లో బీసీల రిజర్వేషన్ సాధించుకొనుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. 42% బీసీ రిజర్వేషన్ల సాధన కోసం త్వరలో పరిగిలో లక్ష మందితో సమావేశం ఏర్పాటు చేయనున్నామని రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలియజేశారు.రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటివరకు బీసీలకు చట్టసభలలో రిజర్వేషన్ లేకపోవడం చాలా దారుణమ న్నారు.స్థానిక సంస్థలలో మనమెంతో మనకు అంత రిజర్వేషన్ లేకపోవడంతో బీసీలు విద్యాపరంగా, ఉద్యోగ పరంగా, ఆర్థికపరంగా,రాజకీయ పరంగా వెనుకబడి పోతున్నారని, దానికి అగ్రకులాలు కుట్రలతో అన్ని అధికారాలను వారు పొందుతూ బీసీలను తో ఓట్లు వేయించుకొని బీసీలను నట్టేట ముంచుతున్నారని, ఇకనైనా బీసీలందరూ ఐక్యంగా ఏర్పడాలని బీసీలకు విజ్ఞప్తి చేశారు, బీసీలకు ఎస్సీ,ఎస్టీలు, మైనార్టీలు తోడు అవడం చాలా సంతోషకరమని మన ఉద్యమానికి మన ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అందరు కూడా మద్దతు పలకడంతో ప్రతి ఒకరు ముందుకు సాగాలని కోరారు. పరిగి నియోజకవర్గంలో 16 వ తేది జేఏసీ కమిటీ వేసి బీసీల అభివృద్ధికి కార్యాచరణ ప్రకటించడం జరుగుతుందని అన్నారు 1950 సంవత్సరం నుండి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగం రచించినప్పటికీ చట్టసభలలో ఎస్సీలకు,ఎస్టీలకు, బీసీలకు వెనుకబడిన వారందరికీ రిజర్వేషన్ కల్పించాలని ఉన్నప్పటికీ ఎస్సీలకు ఎస్టీలకు ఇస్తూ అత్యధికంగా 56% ఉన్న బీసీలకు రిజర్వేషన్ లేకపోవడం చాల దారుణమన్నారు.అంటే కావాలని ఒక కుట్రపూరితంగా బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా అభివృద్ధికి నోచుకోకుండా అగ్రకులాల వారు మోసం చేయడం చాలా దుర్మార్గమని తెలిపారు. దీన్ని ప్రతి ఒక్క బిసి ఎండగట్టి తగిన పద్ధతిలో ముందుకు పోవాలని అన్నారు. అందుకుగాను ప్రతి బిసి గడప గడప నుండి కలిసి వచ్చే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉద్యమంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంకల్ వెంకటేశం, రామస్వామి, అడ్వకేట్ యాదయ్య, ఉపాధ్యాయులు రామాంజనేయులు, రామకృష్ణ ధనేశ్వర్, శ్రీశైలం,వెంకటయ్య, బండవెల్లికిచర్ల శ్రీశైలం, బుచ్చన్న, గోవర్ధన్ బీసీ కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నోటీసులతో అక్రమ నిర్మాణదారులు సెటిల్మెంట్ కమిషనర్ మాట కూడా లెక్కచేయని టౌన్ ప్లానింగ్ ప్రభుత్వ ఆదాయానికి పంగనామాలు..

మల్కాజిగిరి నవంబర్ 9 లోకల్ గైడ్:-మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్ మెట్, మౌలాలి, వినాయక్ నగర్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నా పట్టించుకునే నాథుడే లేదు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతు లకు మించి అదనపు ఫ్లోర్లతో నిర్మాణాలు చేపడుతున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్





ప్లానింగ్ నోటీసులు తీసేసి యధావిధిగా పనులు కొనసాగుతున్న అధికారులు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదు. దీంతో పాటు నిర్మాణదారు లు ఆడింది ఆట, పాడింది పాటగా మారింది. ఇదే అదనుగా అధికారులు, అక్రమ నిర్మాణదారుల నుంచి అందిన కాడికి దండుకుంటూ రెండు చేతులా సంపాదిస్తూ తమ జేబులు నింపుకుంటున్నా రని బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో జిహెచ్ఎంసి ఆదాయానికి పంగనామాలు అధికారులు, న్యాక్ ఇంజనీర్ సెక్షన్ గండి కొడుతున్నా ఉన్నతా ధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి.నిర్మాణదారులు ఎలాంటి సెట్ బ్యాక్ లు, డివియేషన్స్ లేకుండా యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపట్టి బిల్డర్ సొమ్ము చేసుకుంటున్నా మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం,ఎటువంటి అక్రమ చర్యలు తీసుకోవడానికి మీనమేషాలు లెక్కిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఎప్పుడైనా ఏదైనా పత్రికలలో లేదా మీడియాలో అక్రమ నిర్మాణాలపై కథనాలు వెలువడితేనే మల్కాజిగిరి సర్కిల్ టౌన్ ప్లానింగ్అధికారులు, తూ తూ మంత్రంగా నోటీసులు జారీ చేస్తూ సెటిల్మెంట్ నిర్మాణదారుల నుంచి లక్షల్లో అమ్యామ్యాలువసూలు చేసుకొని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తుం టారని వీరిపై ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మల్కాజిగిరి సర్కిల్ పై దృష్టి సారించి అక్రమ నిర్మాణాల ను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.ఎక్కడా చూసినా అక్రమ నిర్మాణాలు దీనికి వత్తాసు పలుకుతున్నది న్యాక్ ఇంజనీర్ అని తెలుస్తోంది. ఎవరైనా కంప్లైంట్ ఇస్తే, నాకు పై అధికారులు పని చెప్పారంటూ చెప్పుకుంటూ, ప్రైవేట్ వ్యక్తితో బిల్డింగ్ దగ్గర వసూళ్ళ రాజగా మారారని పై ఆరోపణలు ఉన్నాయి.అధికారులకు చెప్పకుండా తన ఇష్టానుసారంగా బ్రోకర్లు చెప్పిన మాటలు వింటూ, ఎక్కడ అక్రమ నిర్మాణాలు జరిగిన అక్కడ వెంటనే వాలిపోతరు . అయినా వారి తీరు మారలేదని కాలనీ వాసులు గగ్గోలు పెడుతున్నారు. అక్రమ నిర్మాణాలలో సవతి తల్లి ప్రేమ చూపుతారన , అమ్యామ్యాలు రాకుంటే నోటీసులు జారీ చేయిస్తారని దండిగావసూలైన తర్వాత అధికారులు ఎవరూ అక్రమ నిర్మాణాలు వంక కన్నెత్తికూడా చూడకుండా న్యాక్యాక్ ఇంజనీర్ జాగ్రత్తలు తీసుకుంటాం రాని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు.టౌన్ ప్లానింగ్ ఇది అంతా వాళ్ళ చేతుల మీదులుగా నడుస్తున్నదని ఆరోపణలు గుప్పు మంటున్నాయి. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ వివరణఅక్రమ నిర్మాణాలపై తమకు ఫిర్యాదు అందితే పరిశీలించి, చర్యలు తీసుకుంటాం.

## పచ్చని మేడారంను ఎడారిలా తలపించేలా చేశారు
## కమీషన్ల కోసమే మేడారం జాతర పనులు కాలయాపన
## దుకాణాలు పెట్టుకుని బతుకుతున్న వారి జీవనోపాధి దెబ్బ కొట్టారు

బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



ములుగు జిల్లా, తాడ్వాయి : లోకల్ గైడ్ :కమిషన్ల కోసమే మేడారం జాతర పనులు కాలయాపన చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ లను బడే నాగజ్యోతి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి కోట్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు 117 కోట్లు కేటాయించడం, ఆ పనులు ఇప్పటివరకు ప్రారంభించక, ప్రారంభించిన పనులు నత్త నడకన సాగడం, జాతర సమయానికి పనులు పూర్తి అవుతాయా లేవో అనే సందేహం ఏర్పడిందని జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. జాతర పనులు నత్తనడక నడుస్తున్నా కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తేలాగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆమె అన్నారు. మేడారం జాతర 70 రోజుల గడువు మాత్రం ఉందని ఇంకా పనులు ప్రారంభం కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆమె అన్నారు.జాతర అభివృధి లో భాగంగా మేడారం గ్రామంలోని రోడ్డు విస్తరణ మరియు సైడ్ కలువల కై గ్రామస్థులు తమ ఇంటి ముందు ఉన్నటువంటి సేద తీర్చే నీడ పందిర్లి , చిరు వ్యపరాలకై నిర్మించుకున్న షెడ్లు తొలగించి పది రోజులు దాటినప్పడికి ఇంకా రోడ్డు - కలువ పనులు యే మాత్రం మొదలు పెట్టకుండా ఆలస్యం చేస్తూ తమ జీవనోపాధి పై దెబ్బ తీస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ఇల్లు రోడ్డున పడ్డట్లుగా తలపిస్తుంది, పది రోజులుగా రోడ్డు పై వచ్చి పోయే వాహనాల దుమ్ము ధూళి సరాసరి ఇంట్లోకే వచ్చి పడ్తుండడం వల్ల దారిన పోయే ప్రతివారు తమ ఇంట్లోకే తొంగి చూసే విధంగా ఉండడం వలన తీవ్ర మనస్థాపానికి గురవుతున్నారు. ఇక్కడి అధివాసులు పట్ల వారి జీవన మనుగడ పట్ల అధికారులు చాలా చిన్న చూపుతో ఉన్నారని, వారి పట్ల చూపుతున్న నిర్లక్ష్యం తోరాణీ గ్రామ ప్రజల్లో ఆగ్రహాన్ని కలిగిస్తుంది.వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు నిలువ నీడ లేకుండా జంపన్న వాగు నుంచి గ్రామ చివరన ఉండే బస్ స్టాండ్ వరకు సుమారు 3 వందల పైగా చెట్లను తుడిచి పెట్టేసారని, తమతో ఎలాంటి గ్రామ సభ ఏర్పాటు చేయకుండా చెట్టు పుట్ట కొట్టే అధికారం ఎవరు ఇచ్చారు అని మండిపడ్తున్నరు.తమ పై చులకన భావనను తమ ఆరాధ్య దైవం ఒక కాంట కనిపెడుతూనే ఉంటుందని , ఇలాంటి అధికారుల నిర్లక్ష్యపు తోరణీ కి మూల్యం భారీగా చెల్లించుకోవాల్సి వస్తుంది అని వాపోయారు. ప్రస్తుతం ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్స్ ను ఐటీడీయే షాపింగ్ కాంప్లెక్స్ లను వాడకం లోకి తీసుకుని రాకపొగ మరల మాస్టర్ ప్లాన్ లో భాగంగా గుడి వెనకాల గల ఇరువై ఒక్క ఏకరల పంట పొలాల పై ప్రభుత్వ కన్ను పడటం పై ఆదివాసీ రైతులు ఆందోళన పరుస్తోందని, మేడారం గ్రామ పరిసర ప్రాంతాల్లో జాతర ద్వారా జరిగే రైతుల రెండవ పంట నష్ట పరిహార సంగతి దేవుడెరుగు. జాతర సమయాల్లో వీఐపీ ల పార్కింగ్ కై టెంపరరీ పబ్లిక్ టాయిలెట్స్ కై భూమి గల వారితో ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఇష్టానుసారంగా నిర్మించి , జాతర అనంతర వాటిని పుడ్చుకోడానికి అవస్తులు పడ్తున్న రైతులకు నష్టపరిహారం కూడా కలిపించే దాకలు లేవు అంటూ అధికారుల తీరు పై రుసరుసలు ఆడారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, రామ సహాయం శ్రీనివాసరెడ్డి , పోగు నాగేష్, చిడం బాబురావు, శ్రీధర్ గౌంది, శివరాజ్, సమ్మిరెడ్డి, కొర్నిబెల్లి శేషగిరి, సురేష్ , ఇంద్రారెడ్డి, జీడిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎవరెన్ని జిమ్మిక్కులు చేసిన భాజపా గెలుపును ఆపలేరు

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రాంచందర్ రావు

బిజెపి కి బ్రహ్మరథం పడుతున్న జూబ్లీహిల్స్ ఓటర్లు

బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఎవరెన్ని కుట్రలు చేసిన జూబ్లీహిల్స్ లో బిజెపి గెలుపును ఎవరు ఆపలేరు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు ఆయనతో పాటు షాద్ నగర్ నుండి బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి వెంగల్ రావు నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి బిజెపి కి ఓటు వేసి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది.రాంచందర్ రావు మాట్లాడుతూపది సంవత్సరాలు అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ జూబ్లీహిల్స్ కి చెసేంది ఏమిలేదని అన్నారు.బిజెపి పై ప్రజల్లో ఉన్న ఆదరణ చూస్తుంటే బిజెపి గెలుపు కాయం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక ఏ మొఖం పెట్టుకొని జూబ్లీహిల్స్ లో ఓట్లు అడుగుతారని అన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు పక్కన పెట్టి జూబ్లీహిల్స్ ప్రజలను మళ్లి ఓట్లు అడగడం అంటే మళ్లి మోసం చేస్తున్నారని అన్నారు.ఓట్ల కోసం వచ్చిన కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలపై నిలదీయాలని అన్నారు.ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉండే బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారికి ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## విశ్వకర్మ ముద్దుబిడ్డ మదన్మోహన్ చారికి

## -జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కంజర్ల కృష్ణమూర్తి చారి





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ మాతృ సంఘం అధ్యక్షులు, విశ్వకర్మ ముద్దుబిడ్డ వేములవాడ మదన్మోహన్ చారి 63వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పఠాన్ చేరు నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొని మదన్మోహన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ..విశ్వకర్మ సమాజ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించిన మదన్మోహన్ చారి ఆరోగ్యంగా,ఆనందంగా ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, విశ్వకర్మ సమాజ ప్రముఖులు, యువత, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ లో ఉచిత దంత వైద్య శిబిరం

## ఇంటీగ్రేల్ పౌండేషన్ స్కూల్ ఛైర్మెన్ మన్ సూర్ కలీమ్....వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):హన్మకొండ కొత్తూర్ జెండా ఇంటీగ్రేల్ పౌండేషన్ స్కూల్లో ఛైర్మెన్ మన్ సూర్ కలీమ్ ఆదేశానుసారం ప్రిన్సిపాల్ సుమయ నాజ్రీయిన్ ఆధ్వర్యంలో ఉచిత దంత చెకప్ క్యాంప్ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బి. అఖిల్ గౌడ్ దంత వైద్యశాల హన్మకొండ లష్కర్ బజార్ వారి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ దంత వైద్య పరీక్షల అనంతరం డాక్టర్ అఖిల్ గౌడ్, ప్రిన్సిపాల్ సుమయ నాజ్రీయిన్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కారక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ప్రధాన సమస్యలపై

ఈనెల 28 న సూర్యాపేటలో తలపెట్టిన

భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి: పచ్చిమట్ల రవీందర్ గౌడ్



హుస్నాబాద్, నవంబర్ 9 లోకల్ గైడ్ :గీత కార్మికుల ప్రధాన సమస్యలపై ఈనెల 28వ తేదీన సూర్యాపేటలో తలపెట్టిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ కల్లుగీతా కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మండలం పందిళ్ళ గ్రామంలో కల్లు గీత కార్మికుల సమస్యల విషయమై ఆదివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కల్లు గీత కార్మికులకు సంబంధించి తాటి చెట్టు మీద నుండి కింద పడి చనిపోయిన గీతా కార్మికులకు, వికలాంగులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ఏటువంటి నష్ట పరిహారం ఇవ్వలేదన్నా రు. గీతా కార్మికులలో అర్హులైన వారికి కొత్తగా పెన్షన్ ఇవ్వ లేదని తెలిపారు. పాత పెన్షన్ల పెంపు లేదు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం బెల్ట్ షాపులు తొలగిస్తామని హామీ ఇచ్చింది. ఆ మాట కూడా తప్పడం జరిగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ కల్లుగీత కార్మిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకూ నెరవేరలేదన్నారు. గీతా కార్మికుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహించడం చాలా బాధాక రమని ఇకనైనా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పందించాలని కోరారు.గీత కార్మికులు ఎదుర్కొం టున్న ఆయా ప్రధాన సమస్యలపై ఈనెల 28వ తేదీ సూర్యాపేటలో తలపెట్టిన భారీ బహిరంగ సభకు గీతా కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని పచ్చిమట్ల రవీందర్ గౌడ్ కోరారు. ఈ సమావేశంలో గీత కార్మికులు పూదరి రఘుపతి, బొమ్మ గాని శ్రీనివాస్, బొమ్మగాని కుమార స్వామి, గాధగోని కనకయ్య, చెర్లవరపు సంపత్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఎన్నికలలో

# బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని

-జాజుల శ్రీనివాస్ గౌడ్ జూబ్లీహిల్స్ ప్రజలకు విజ్ఞప్తి




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలు జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికలలో రాజకీయాలకు అతీతంగా బీసీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఓటర్లకు బహిరంగ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియాకు లేఖను విడుదల చేస్తూ, జూబ్లీహిల్స్ ఫలితాలు తెలుగు రాష్ట్రాలలో బీసీల రాజకీయ భవిష్యత్తును నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఆయన చెప్పిన ప్రకారం, బీసీల అసెంబ్లీ ప్రతినిధులు ప్రస్తుతం తక్కువగా ఉన్నందున, నవీన్ గెలుపుతో రాజకీయ ప్రాతినిధ్యం, మంత్రివర్గాలలో స్థానాలు పెరుగుతాయని చెప్పారు. సీటు మనదే ఓటు మనదే అనే నిరాదంతో బీసీలు అన్ని రాజకీయాలపై పైకి వచ్చిన ఐక్యతను ఓటు రూపంలో ప్రదర్శించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాల నాయకులు, జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, ఇటిక రాజు మాదిగ, జి చెన్నయ్య, గంధం రాములు, తిరుమల కేశవ నాయుడు, కేపీ మురళి, కోల్ శ్రీనివాస్ పూసల, సాధాని భూమన్న యాదవ్, షేక్ మస్తాన్వలి, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలి

# రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.... వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):మొంథా తుఫాన్ నష్టం అంచనాల వ్యవసాయ అధికారులు, క్షేత్ర స్థాయిలో రైతుల పొలాలను సందర్శించి పక్కాగా నివేదిక తయారు చేయాలని, ప్రకటనలో తెలిపారు ఏ ఒక్క రైతు నష్టపోయిన రైతు మిగలకుండా ప్రతి ఒక్కరిని కవర్ చేయాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.నిర్నిత నమూనా లో తుఫాన్ నష్టం అంచనా నివేదిక లు సమర్పించాలని అధికారులను ఆదేశించారు . పంచాయతీ రాజ్, ఆర్అండ్బి రోడ్లు ఎంత మేరకు మరమ్మత్తులకు గురైందనే అంశాలను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి పూర్తి ఆధారాలతో నివేదిక సిద్దం చేయాలని, తాత్కాలిక మరమ్మత్తులు, శాశ్వత మరమ్మత్తులకు ఎంత వ్యయం అవుతుందో అంచనాలతో సహా వివరాలు సమర్పించాలని తెలిపారు.విద్యుత్ శాఖ సంబంధించి దెబ్బతిన్న పోల్స్, ట్రాన్స్ ఫార్మర్ వివరాలు అందించాలని అన్నారు. నీటి పారుదల శాఖ పరిధిలో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, నీటివనరుల వివరాలు సమర్పించాలన్నారు. ఇతర నిర్మాణాలు, దెబ్బతిన్న ఇండ్ల సంఖ్య, చనిపోయిన పశువులు, గొర్రెలు, పౌల్ట్రీ తదితర వివరాలను పక్కాగా తయారుచేసి నష్టపోయిన ప్రజలకు సహాయం చేరేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకలలో మాగంటి సునీతను గెలిపించాలని

-బీఆర్ఎస్ నాయకులు గడపగడప ప్రచారం





షాద్ నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్, సీనియర్ నాయకుడు రవీందర్ యాదవ్ జూబ్లీహిల్స్ లో ఇంటింటికీ బీఆర్ఎస్ సంక్షేమ ఫలాలను వివరిస్తూ మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. షాద్నగర్ నుంచి భారీగా తరలించిన గులాబీ దండు, నాయకులు, కార్యకర్తల, ఇంటింటి ప్రచారం బీఆర్ఎస్ గెలుపుని లక్ష్యంగా నిర్వహించారు. పేదలపై హైడ్రా విధించిన కష్టాలకు బదులుగా కాంగ్రెస్కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని ప్రజలను పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై చర్చ జరుగుతూ బీఆర్ఎస్ విజయంపై ఓటర్లు ఆశాభావంతో ఉన్నారు. ఈ ఎన్నికలలో మాగంటి సునీతను అఖండ మెజార్టీతో గెలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీఆర్ఎస్ విజయానికి వేగవంతమైన ప్రచారం, ప్రజా సమర్థన, పార్టీ శ్రద్ధ, కారు గుర్తుపై ఓటు వేసి బి ఆర్ ఎస్ అభ్యర్థి సునితని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను మతమార్పిడికి ప్రేరేపిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు...?

- ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనం
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి



వరంగల్ ( లోకల్ గైడ్ ) : విద్యార్థులను మతమార్పిడికి ప్రేరేపిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కుందూరు మహేందర్రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని పుష్కోస్ పాఠశాల విద్యార్థులకు క్రిస్టియన్ మత బోధకుల చేత మత బోధనలు చేస్తూ దొరికిపోయిన తర్వాత మండల విద్యాశాఖ అధికారులు విచారణ చేసి అది నిజమని తేల్చి, అట్టి రిపోర్టును జిల్లా విద్యాధికారికి పంపించి 30 రోజులు గడుస్తున్న ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారులు, పోలీసు శాఖ అధికారులు పుష్కోస్ పాఠశాల యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దేనికి నిదర్శనం అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులు అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు చేసినప్పటికీ కూడా విద్యాశాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు ఇప్పటివరకు స్పందించకుండా ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారిపై కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు, ప్రాంతీయ విద్యాశాఖ అధికారికి వివరాలు తెలిపిన తర్వాత కూడా ఇప్పటివరకు వారు ఆ పాఠశాలను సందర్శించి ఆ పాఠశాలపై చర్యలు తీసుకునే విధంగా ఏ ఒక్క పని చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడం ప్రైవేట్ విద్యాసంస్థలకు విద్యాశాఖ అధికారులు కొమ్ము కాస్తున్నారు అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.ఇప్పటికైనా అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోని సరియైన చర్యలు ఆ విద్యా సంస్థపై తీసుకోకుంటే మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయని తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జడ సతీష్ మాట్లాడుతూ మత బోధనలు చేస్తున్న పాఠశాలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే హిందూ సంస్థలు, భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు పంజా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల పై సత్వరమే చర్య తీసుకోవాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఈ విషయాన్ని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టదని అధికారులను హెచ్చరించారు.

## వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

## హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్): వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ వారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి వారి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలను కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికల్లా అన్ని పాఠశాలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు.ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1200 మంది నిరుద్యోగ యువత ఉద్యోగం కొరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసించిన యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం కొరకు 24 ప్రైవేట్ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా యువత తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధిని పొందవచ్చునని, అదేవిధంగా ప్రభుత్వం కూడా వృత్తి విద్యలను ప్రభుత్వ పాఠశాలలో ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ ఏం ఓ డాక్టర్ బి మన్మోహన్ , హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి.నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,ఎన్సిసి క్యాడెట్లు అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఉద్యోగాల పర్వదినంగా కోలాహాలంగా కనిపించింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారందరు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ని వృత్తి విద్య ను అభ్యసించడమే ఈనాటి మా విజయానికి కారణమని పేర్కొన్నారు.వచ్చిన కంపెనీల సంఖ్య 24.రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళా లో పాల్గొన్న వారి సంఖ్య 682,ఉద్యోగాలకు ఎంపికైన వారి సంఖ్య 214, అని వారు తెలియజేశారు.




## : తెలంగాణలో పద్మశాలీలు సంఘటితం కావాలి

అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు,

కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం.... వెల్లడి




హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9(లోకల్ గైడ్ న్యూస్):పద్మశాలీలు తమ హక్కుల సాధాన కోసం సంఘటితం కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.ఆదివారం హాసన్ పర్తి మండలం ఎర్రగట్టు గుట్ట ప్రాంగణంలో పద్మశాలి కులస్థుల కార్తీక మాస వన భోజన మహోత్సవం వైభవం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు మరియు కేంద్ర ఖాదీ, చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా మార్కండేయునికి, శివ లింగానికి ఈగ మల్లేశం ప్రత్యేక పూజలు చేసి,జ్యోతి ప్రజ్వలన చేశారు.అనంతరం ఈగ మల్లేశం మాట్లాడుతూ పద్మశాలీలు సంఘటితముగా ఏర్పడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన సంక్షేమ నిధులు, రుణమాఫీ మరియు జి.ఎస్.టి,పరపతి సంఘాలలో పేరుకపోయిన బకాయిలు వెంటనే మాఫీ చేయాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అదేవిధంగా పలుమార్లు ప్రధాన మంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా మన భారతదేశంలో టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ కేవలం ఒకే ఒక్క గుజరాత్ రాష్ట్రంలోనే నెలకొల్పబడినది. మన దక్షిణ భారత దేశంలో ఎక్కడా కూడా ఒక్క టెక్స్టైల్ అండ్ డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ లేనందున, మన తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా లో నెలకొల్పబడిన టెక్స్టైల్ పార్క్ లో కూడా పద్మశాలి చేనేత, జౌళి కార్మికుల పిల్లల చ ద ు వ ు ల క ు ప్రత్యామ్నాయంగా టెక్స్టైల్ మరియు డిజైన్ ఇంజనీరింగ్ కాలేజీ ను నెలకొల్పాలని, యారన్ మరియు ముడి సరుకులు మీద కేంద్ర రాష్ట్రాలూ జి.ఎస్.టి ని పూర్తిగా ఎత్తి వేసి పద్మశాలి కార్మికులకు తోడ్పాటు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించిన హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, గడ్డం భాస్కర్, వైద్యం రాజగోపాల్, జిల్లా యూత్ అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు తదితర కార్యవర్గ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో పద్మశాలి కులస్థులకు ఎంతో మనో ధైర్యం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు ఈగ మల్లేశం కు శాలువ మరియు మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వడ్నాల నరేందర్, కుసుమ సతీష్, గోరంట్ల రాజు, డి. రామ్మూర్తి, బేతి అశోక్, కుసుమ శ్యామ్, చిలగాని మోహన్, దేవులపల్లి సదానందం, గుండు సదానందం, వెంకన్న, రవీందర్ మరియు మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



## ముధిరాజ్ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలి : వికే. మహేష్



మల్కాజిగిరి, నవంబర్ 9 లోకల్ గైడ్:-ముధిరాజ్ కులస్థులు అన్ని రంగాలలో రాణించాలని మల్కాజిగిరి ముధిరాజ్ సంఘం ముఖ్య సలహాదారు లు వికే. మహేష్ అన్నారు. ఆదివారం యాదవ నగర్ లోని ముధిరాజ్ సంఘం భవనంలో మల్కాజిగిరి ధిరాజ్ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం ముఖ్య సలహాదా రులుగా వికే. మహేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షు లుగా అర్.అశోక్,అధ్య క్షులుగా ఎం.యాదగిరి, ప్రధాన కార్యదర్శులుగా జే. నర్సింగ్ రావు, కే.వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.గణేష్, ఏ.వెంకటేష్, శ్రీనివాస్,కోశాధికారులుగా వాసు, నాగరాజుతో పాటు మల్కాజిగిరి ముదిరాజ్ సంఘం మహిళా అధ్యక్షురా లిగా లక్ష్మీ, ఉపాధ్యక్షురాలిగా రామాదేవి, ఆరతిలు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com
eb:www.localguidenews.com,contact:8977761499\